
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

2-11-84

రు. 3/-



29734



అత్యాధునిక
వంటపరికరముల తారాలోకం
అంజలి
భారతదేశపు అత్యధికముగా
అమ్ముడుపోయే వంటపరికరములు
ప్రతి వంటపని సదుపాయానికి ధీర్ఘకాలము మన్నేవి
100 కి పైగా వాడకములో సులువైన సామగ్రి
KITCHEN HELPER (With 4 Cassette Blades)
3 WAY EGG SLICER
KITCHEN PRESS (SEV MACHINE)
VACUUM BASE COCONUT SCRAPER
TOMATO SLICER
VACUUM BASE VEGETABLE CUTTER
VACUUM BASE JUICER
ONION CHOPPER
MEDUWADA MAKER
THREE IN ONE Chipsing, Peeling & Scraping
VACUUM BASE NUT CUTTER
VEG. CUTTING TRAY
SANDWICH TOASTER
LEMON SQUASHER
REVOLVING GLASS CARRIER
APPLE CUTTER
అంజలి® కిచ్చెన్ వేర్
100 రకాలకు పైగా విశాలమైన శ్రేణి
ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు
మహావీర్ ఎంటర్‌ప్రైజెస్, తిలక్‌రోడ్, హైదరాబాద్ 1
PH : 221198, 34819

దీపావళి శుభాకాంక్షలతో!

గ్రామ్స్: ఫైనాన్స్ ఫోన్: 345

శ్రీరామా ఫైనాన్స్ కార్పొరేషన్

మోటార్ & జనరల్ ఫైనాన్సియర్స్

పి.బి. నెం: **6** **బొబ్బిలి**-532 558

విజయనగరం జిల్లా

పి.బి.నెం: 2020
30-15-35, డాబాగార్డెన్స్
విశాఖపట్నం-530020
ఫోన్-64466, 65656
గ్రామ్స్: ఫైనాన్స్ టెలెక్స్. 0495-330

39-C సెకండ్ ఫ్లోర్
సౌత్ బోగ్ రోడ్
టి. నగర్
మద్రాస్-600017
ఫోన్: 446746, 445726
గ్రామ్స్. రామ్‌ఫిన్

మేజర్: పికెదాస్ బిల్డింగ్స
నయాచౌక్,
కటక్-753010 (ఒరిస్సా)
ఫోన్: 20752
గ్రామ్స్ · ఫైనాన్స్

సులభమైన షరతులపై కమ్మర్షియల్
వాహనములకు ఋణములు యివ్వబడును.

ఆకర్షణీయమైన వడ్డీరేట్లపై ఫిక్సెడ్ డిపాజిట్లు
అంగీకరించబడును.

సి.వి. సీతారామస్వామి

మేనేజింగ్ పార్టనర్

మనలో మాట

మా పాఠకులు, రచయిత(త్రు)లు, ఏజంట్లు, ప్రకటనకర్తలందరికీ దీపావళి శుభాకాంక్షలు.

ఈ ఏడాది ఆంధ్రసచిత్రవారపత్రిక నిర్వహించిన దీపావళి కథల పోటీలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని దానిని జయప్రదం చేసిన రచయిత(త్రు)లు అందరికీ మా కృతజ్ఞతలు.

ఈ సంవత్సరం సంపాదకుని ఎన్నికలో ఉత్తమంగా వచ్చి ఒక్కొక్కటీ రు. 650/-లు చొప్పున బహుమతి పొందిన ఆరు కథల పేర్లని అక్షరక్రమంలో ఈ దిగువ ఇస్తున్నాము.

* ★ ఒంటెద్దు
* ★ గురుస్సాక్షాత్
* ★ తెల్ల కాకి
* ★ నాకూ ఓ ముహూర్తం పెట్టవ్ నాన్నా?
* ★ నేనేం చెయ్యనే, చెప్పవే అమ్మా!
* ★ మ్రోగని మువ్వ

ఈ ఆరు కథలలో అదే వరుసలో మూడింటిని ఈ సంచికలో వేశాము. మిగతా మూడు కథలని పై వారం ప్రచురిస్తాము. పాఠకుల బాలట్ ఫలితాలతోపాటు ఈ ఆరు కథల రచయిత(త్రు)ల పేర్లని, వారి ఫొటోలు, జీవిత వివరాలని ప్రచురిస్తాము

బహుమతి పొందిన ఈ ఆరుగురు కథా రచయిత(త్రు)లకి మా ప్రత్యేక అభినందనలు

ఈ ఆరు కథలలో పాఠకులు బాలట్‌లో అత్యుత్తమంగా ఎన్నుకున్న కథకి అదనపు బహుమతిగా మరో రు. 700/-లు లభిస్తుంది.

బాలట్‌లో రెండవ, మూడవ స్థానాలలో వచ్చిన కథలకి వరుసగా రు. 600/-లు, రు. 500/-లు అదనపు బహుమతులుగాఅందజేస్తాము. మిగిలిన మూడు కథలకీ ఒక్కొక్కదానికీ రు. 300/-లు వంతున కన్సొలేషన్ బహుమతి లభిస్తుంది.

బాలట్ పత్రం, తదితర వివరాలని పై వారం సంచికలో వేస్తాము

దీపావళి కథల పోటీకి వచ్చిన కథలలో కొన్నిటిని సాధారణ ప్రచురణకి స్వీకరించాము ఆ విషయాన్ని తెలియచేస్తూ ఆయా రచయిత(త్రు)లకి ఉత్తరాలు రాశాము మిగతా కథలని ప్రచురణకి స్వీకరింపలేదని గమనించగోరుతున్నాము

పోటీ నిబంధనలననుసరించి ప్రచురణకి స్వీకరించని కథలని తిప్పి పంపడంగానీ, ఆ విషయాన్ని రచయిత(త్రు)లకి తెలియచేయడంగానీ సాధ్యం కాదు కాబట్టి వాటి విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకీ అవకాశం లేదని మరోసారి మనవి చేస్తున్నాము.

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభు ప్రసాద్

సంపాదకుడు

(1938-1972)

శుక్రవారం 2-11-'84

శ్రీ రక్తాక్షినామ సం కార్తీకశు నవమి

సంపుటము 77 : సంచిక 9

సంపాదకుడు


శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల రు 3-00

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక


టిప్ అడగటం కాదు సార్! ఎదురుగుండా షాపులో నాలుగు మతాబాలు కొనివ్వండి!
బాబు!!
అర్జంటుగా కొన్ని కాగితాలు తగలేయాలి ఆఫీసుకెళ్ళక తప్పదు- పండగైనా సరే-
బాంబులు
వీలయినంత పొదుపుగా మానవుడ్ని అంతరిక్షంలోకి పంపటానికి ప్రయోగాలు చేస్తున్నాం!
పరిశోధనా
బాపు



న్యూఢిల్లీ లేఖ

28-9-84 పత్రికలో జయదుబాషిగారి న్యూఢిల్లీ లేఖ "తర్వాత అక్కడ అన్న శీర్షిక సరిగా అర్థం కావటంలేదు యశ్వంతరావు చవాన్ 162 సంతకాలతో ఏ రాష్ట్రపతిని ఎప్పుడు కలుసు కొన్నారు? ప్రధాని ఎప్పుడు మాస్కో వెళ్లారు? అప్పటి రాష్ట్రపతి ఎవరు? ఏ సంవత్సరంలో జరిగినది? ఏ సంవత్సరంలో ఇది జరిగినది? 1975 కంటే ముందు జరిగి వుండవచ్చు అనుకొంటాను ఇటువంటి శీర్షికలు విపులంగా వ్రాస్తే ఇంకా బాగుంటుంది 1975 నుండి రాజకీయాలు నాకు తెలుసు

డి వెంకట సుబ్బారావు, యానాం

నైతిక విలువల స్థితి

14-9-84 సంచికలో పి ఆర్ మూర్తి, కడప వారి లేఖలో – కోట్లరూపాయల విలువైన వృత్తిని వదులుకొని దేశ సేవకై వచ్చిన ఎన్టీ ఆర్ వ్యక్తిత్వం చాలా గొప్పది అనే అభిప్రాయం కనబడుతోంది ఏ వృత్తిలోనైనా కోట్ల రూపాయలు సంపాదించాలంటే నైతిక విలువలకి తిలోదకాలు యిస్తేనే అది సాధ్యం అవుతుంది మూర్తిగారు ఎంతో విలువైనది అన్న సినిమా వృత్తి నల్ల డబ్బుతో పోషించబడే వృత్తి అంతే కాక ఒక వ్యక్తి కొద్ది కాలంలోనే కోట్ల రూపాయలు జేబులో వేసుకో గలిగాడంటే అది, టాక్సు ఎగనామం' వంటి న్యాయ, నైతిక విరుద్ధమైన చర్యల ద్వారానే సాధ్యమౌ తుంది యిల్లాంటి నల్ల-డబ్బు సంస్కృతిలో నుండి వచ్చిన వ్యక్తి దేశసేవ ముసుగు వేసుకొన్నంత మాత్రాన దేశానికి మేలు జరగదు సినీ వ్యామోహంలో పడి కొందరు భ్రమ పడినప్పటికి, యిల్లాంటి వ్యక్తుల పాలనలో రాజకీయ, నైతిక విలువలు ఎక్కువగా కనబడవు అందుకే కాంగ్రెస్ పాలనలోను, ఎన్నో ఆశలు కలుగ జేసిన ఎన్టీ ఆర్ పాలనలోను రాజకీయ నైతిక విలువలు ఒకే రకమైన నీచ స్థితిలో వున్నాయి మూర్తిగారి లేఖలో కనబడుతున్న వ్యక్తి ఆరాధన ఈ దేశానికి యిప్పటికే ఎంతో కీడు చేశాయి

టి ఎస్ రావు, విశాఖపట్నం

వాస్తవ విరుద్ధం

5-10-84వ తేది సంచికలో శ్రీ బుచ్చి (మద్రాసు) వెలుబుచ్చిన వాఖ్యలు వాస్తవానికి విరుద్ధంగా ఉన్నవి తొందర పాటు నిర్ణయాల కారణంగానే శ్రీ రామారావుని బర్తరఫ్ చెయ్యడం చాలా దారుణమని దేశ, విదేశాలలో ఉన్న ప్రముఖులు, పత్రికలు ఘోషిస్తుండగా, బుచ్చిగారు మాత్రం సమంజసము, అవసరమని పేర్కొనడము అవివేకము

ఎ క్రాంతికుమార్, ఒరిస్సా

కథలు

'పేడియా మామయ్య పొదుపు పథకం కద చాలా బాగున్నది రచయిత తోలేటి జగన్మోహనరావు గారు నవ్విస్తూనే ఇపుడున్న పరిస్థితిని చక్కగా వివరించారు

నందిగం సిరిబాబు, నందిగామ

◆ ◆ ◆

'విధి ఒక విష వలయం' ఆదూరి సావిత్రి గారి కథ చాలా బాగున్నది ఒక్క ప్రభుత్వ 'జి ఓ తో' 'కరణము' గ్రామమునకు వెన్నుపూసైన వారు ఎలా అయ్యారో కళ్ళకు కట్టి నట్లుగా రచయిత్రిగారు చెప్పదలుచు కొన్నది వివరముగా చెప్పారు

ఎస్ కె రాముడు, ఫామిలీ నంద్యాల

◆ ◆ ◆

'విధి ఒక విషవలయం' ప్రస్తుత వ్యవస్థలో ఎన్నోవేల కుటుంబాలు అనుభవిస్తున్న క్షోభ గురించి అద్దం పట్టినట్లుంది రచయిత్రి ఆదూరి సావిత్రిగార్కి కృతజ్ఞతలు

జి రవికృష్ణ సుబ్బారావు, విజయవాడ

◆ ◆ ◆

కోరుకొండ సత్యానందిగారి 'తరం – అంతరం' కథ బావుంది రంగనాధంలోని మానసిక సంఘర్షణను చక్కగా చిత్రించారు 'పిల్లలు – మానసిక' ప్రవృత్తులు శీర్షికలోని ప్రతి వ్యాసాన్ని ప్రతి తల్లి దండ్రులు చదివి, ఆకళింపు జేసుకుని ఆచరణలోని పొరపాట్లను సవరించుకుంటే బాగుంటుంది మనకు తెలియకుండానే పిల్లల్ని బాధిస్తాము ఈర్ష్య ద్వేషాలను నేర్పుతాము అన్నది ప్రతొక్కరు గ్రహించి మంచిగా మారి పెద్దలే పిల్లలకు మార్గదర్శకంగా కావాలి


బిందు జనగామ

(98 వ పేజీ చూడండి)

వెలుగు పూలు

తెల్లనౌ కాంతి దెసలందు వెల్లిగొల్పి
వెలుగు పూవులు చిమ్మి సొం పెలయజేసి
దగ్ధమౌదు మతాబ! నిన్ దలతురెవరు?
స్వార్థ పరులను నలరింప ఫలముకలదె?
అదిమి కూర్చిరి నీకు కొనట్టి మందు
నీదు గర్భాన, ఆగ్రహోన్వీత వగుచు
పైకి చిమ్మితి వాగ్రహజ్వాల- నల్ప
జీవులు నడంప నడగునే? చిచ్చుబుడ్డి?
ప్రజల కానంద మొసగు భావమ్ము తోడ
పూలు చిమ్ముచు గిరగరన్ పొరలి పొరలి
తిరిగి భూచక్రమా! నశించితివి, జనంబు
నిన్ను గూర్చి విచారించునే తలంప?
అనుపమాన కాంతి నను గెల్వ నెవరంచు
నుదరి గప్పు మందు నొక్కసారి
అతుల కాంతి వెల్గి ఆరిపోవుదు వింత
అహము పనికిరాదె, అగ్గిపుల్ల!

–మొవ్వ వృషాద్రిపతి



మా ఖాతాదారులకు,
శ్రేయోభిలాషులకు
దీపావళి శుభాకాంక్షలు!

జూలూరి

వివాహాది
శుభకార్యములకు
కావలసిన
పట్టు, మరియు
కాటన్ చీరెలకు
ప్రత్యేక కేంద్రం



జూలూరి -
పట్టు చీరలకు
పెట్టింది పేరు!


జూలూరి వీరేశలింగం
బనారస్ సిల్క్ ప్యాలెస్

జూలూరి మాన్షన్, జనరల్ బజార్,
సికిందరాబాద్ ఫోన్ 76545-72333



మతం రాజకీయమైతే ప్రమాదం

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

పాకిస్తాన్ పరిస్థితులను ఆకళింపు చేసుకొన్న వారికి కొన్ని ప్రశ్నలు ఎదురవుతాయి పాకిస్తాన్‌లో ప్రజాస్వామిక ఎన్నికల వ్యవస్థ ఎందుకు విజయవంతం కాపటంలేదు? నియంతలు ఒకరి నొకరు చంపుకొంటూ ఏళ్ల తరబడి పరిపాలించడానికి కారణమేమిటి? – వంటి ప్రశ్నలు ప్రస్తావించడం జరుగుతుంది టు ది ఫ్రాంటియర్' అనే పుస్తకంలో ఈ ప్రశ్నలనే జియొఫెరీ మూర్ హవుస్ ఉటంకించారు ఈ ప్రశ్న లేవీ తమవి కాదంటూనే పాకిస్తాన్‌లో నియంతృత్వపు అప్రజా స్వామిక వ్యవస్థ రావడానికి ఇస్లామ్‌కు ప్రజాస్వామ్యానికి పొత్తు కుదరక పోవడమే కారణమని చెప్పారు అయితే ప్రాచీన కాలంలో ఇస్లామ్ దేశాలలో ఒక విధమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఉండేది కాబట్టి పై మాట పూర్తిగా వర్తించక పోవచ్చునని అన్నారు

నా మటుకు ఇస్లామ్‌కు ప్రజా స్వామ్యానికి సామరస్యం కుదురుతుందన్న మాట వాస్తవం కాదు క్రయిస్తవ మత సంస్థలు జోక్యం చేసుకొంటే ప్రజాస్వామ్యం ఏవిధంగా అయితే నిలబడలేదో అదే విధంగా ఇస్లామిక్ మత సంస్థలు ప్రజా స్వామ్యాన్ని దూరం చేస్తున్నాయని అనుకోవచ్చు ఈ అంశానికి సంబంధించి – క్రీ శ 16 వ శతాబ్దపునాటి ఐరోపాకి 1960 తరువాతి ఐరోపాకి మౌలికంగా పెద్ద తేడా ఉన్నట్లు కనిపించదు స్పెయిన్‌లో, పోర్చుగల్‌లో మతమే ప్రజా స్వామ్యంపై ఆధిపత్యం చలాయించడం మనకు తెలిసిందే గతంలో పోర్చుగల్ దేశపు సాలజార్, క్రీస్తు పేరుతో 30 సంవత్సరాలు ఏకధాటిగా పాలన సాగించిన విషయం విస్మరించ కూడదు ఇదే విధంగా ఇస్లామిక్ దేశాలు కూడ!

లాటిన్ అమెరికాలో నియంతృత్వపు పోకడలు నేటికీ ఉన్నాయని నా అనుమానం మిషనరీలు, పాదరీల జోక్యాలవల్లే స్పెయిన్ పోర్చుగల్ దేశాలలో మాదిరి ఐబీరియా, దక్షిణ అమెరికా దేశాలలో కూడ తగినంత ఆర్థికాభివృద్ధి కనిపించడం లేదని చెప్పడం దోషం కాబోదు అదే విధంగా ఇస్లామిక్ ఆసియా, ఆఫ్రికాలలో (పాకిస్తాన్‌తో సహా!) ప్రగతి అంతంత మాత్రంగానే ఉందనిపిస్తుంది వాణిజ్యం, పరిశ్రమలు – ప్రపంచ దేశాలతో పోల్చుకొంటే – ఈ దేశాల్లో బాగా వెనుక పడ్డట్లు అనిపిస్తాయి అది వాస్తవం కూడ! ఇస్లామ్‌మీది అభిమానం పారిశ్రామికాభివృద్ధి పైన ఒక విధమైన నిరసనభావాన్ని కలిగించిందని అనుకోవచ్చు ఫలితంగా సైనికులు, భూస్వాములు, మత గురువులు రాజ్యాలు ఏలే స్థాయికి వచ్చారనిపిస్తుంది గడ్డాఫీ సైనికుడు జియా ఉల్ హక్ కూడ అంతే! బంగ్లాదేశ్‌కు చెందిన జియా కూడ సైనికుడే కదా! ఇండోనేషియా ఒక సైనికుని చేతిలో, ఇరాన్ ఒక ముల్లా చేతిలో ఉన్నాయి ఇలాగా సైనికులు, పెత్తందారులు, మత గురువులు కలిసి కట్టుగా రాజకీయాలు నడిపే దేశాలలో ప్రజాస్వామ్యం ఉంటుందని ఆశించడం అవివేకమే పోతే ఈ అంశాలు బాగా తెలిసిన వారిని – రాజకీయంగా ప్రజలను ఉత్తేజితుల్ని చేయడానికి వీలు లేకుండా – జైల్లో మ్రగ్గించడం మనం చూస్తున్నదే!

ప్రస్తుతం భారత్‌లో కూడ శిక్కులు అదే విధమైన పంథాను – అంటే లాటిన్ అమెరికా, స్పెయిన్‌లలో లాగా మూఢంగా క్రయిస్తవ విధానాలను ఆమోదించినట్లు – లేదా అంటే – ఇస్లామిక్ దేశాలలో ముల్లాలకు ప్రాధాన్య మిచ్చినట్లు – అనుసరించడం జరుగుతోంది ఇదెంతైనా ఆలోచించవలసిన అంశం క్రయిస్తవ మత జోక్యానికి, ప్రజాస్వామ్యానికి సామరస్యం కుదరనట్లే – ఇస్లామ్ సిద్ధాంతానికి, ప్రజాస్వామ్య వాదానికి ముడిపడనట్లే – ఖలిస్తాన్ ఉద్యమానికి, ప్రజాస్వామ్య మనుగడకు సంధి కుదరదు మతాన్ని రాజకీయం చేస్తున్నంత కాలం ఇలాంటి సమస్యలు పరిష్కరింప బడవు సైనిక చర్య అనంతరం ఇటీవల నేను అమృత్‌సర్‌కు వెళ్లడం తటస్థించింది స్వర్ణాలయం సమస్యకు కారణం సైనికులు, భూస్వాములు, మత గురువులేనని నా అంచనా ప్రకాశ్‌సింగ్ బాదల్, అమరేంద్రసింగ్ వంటి భూస్వాములు భింద్రన్‌వాలే వంటి మత గురువులు ఈ ఉద్యమంలో బాగస్తులే కదా! అమరేంద్రసింగ్ పాటియాల మహారాజు ఒకప్పుడు సైనికుడు మరొకప్పుడు ఇందిరా కాంగ్రెస్ రాజకీయవాది మొత్తానికి భూస్వామి ఈవిధంగా మత ప్రమేయంగా తలెత్తిన ఈ చిచ్చులో అనవసరంగా వీరులు, ధైర్యవంతులు అయిన జవాన్లను ఎందరినో మనం పోగొట్టుకొన్నాము

బాధాకరమైన విషయ మేమిటంటే ఇప్పుడు అరాచకాన్ని సృష్టిస్తున్న ఈ మత గురువులు పెత్తందారులు, సైనికులే దేశ భవిష్యత్తును నిర్ణయించబోతున్నారు ప్రధానమంత్రిగా ఎవరిని నియమించాలి? విదేశ వ్యవహారాల మంత్రిగా ఎవరిని ఉంచాలి? సైనిక వ్యవస్థను ఎవరి హస్తగతం చేయాలి? – అని వారు ఆలోచిస్తున్నారు రోపర్‌లోని డి సి యమ్ ఇంజనీరింగ్ కంపెనీని, పంజాబ్ ట్రాక్టర్స్ కంపెనీని పంజాబ్ ఆనంద్ సంస్థను ఎవరెవరికి ఇవ్వాలన్న చర్చలు కొనసాగుతున్నాయి చండీగర్‌లో ఉన్నతమైన పదవుల్లో ఉన్న వారి అండ దండలతో – ఈ మత రాజకీయవాదులు మొత్తం దేశాన్నే గుప్పిట్లో పెట్టుకోవాలని మంతనా లాడుతున్నట్లు భోగట్టా!

జిన్నాతో పాటు పాకిస్తాన్‌కు వెళ్ళిన పంజాబీ సైనిక పరివారం పెత్తందారీ తత్త్వమున్న భూస్వామిక వర్గం, బొంబాయికి చెందిన సంపన్న ధనిక వర్గం వారి ఉక్కు పిడికిళ్లలో పాకిస్తాన్ శాశ్వతంగా చిక్కుకొని పోయింది ఖలిస్తాన్ వాదం కూడ అదే విధంగా ఉంది పోతే వర్తకులకు మారుగా ఇక్కడ మత గురువులు రంగ ప్రవేశం చేస్తున్నారు ఇది జిన్నా ఎత్తుగడ కన్నా శక్తివంతమైందిగా భావించవచ్చును స్మగ్లర్లు కూడ వర్తకులుగా చలామణీలోకి రావడం మరొక విషయం మామూలు వ్యాపారస్తులకు లాభం కొద్దిపాటిగానే ఉంటుంది అయితే స్మగ్లింగ్ వ్యాపారంవల్ల అక్రమ సంపాదనకు అడ్డూ ఆదుపు ఉండదు □

చైతన్యరవళి దీపావళి



దీపారాధన

(ఫోటో జి వి ఎస్ లక్ష్మన్)




"చిచ్చుబుడ్డి చిద్విలాసాలు"
(ఫోటో పి ఎం వరప్రసాదరావు)

దీపావళి విశిష్టత గురించి ప్రత్యేకంగా వివరించవలసిన అవసరంలేదు భారత దేశ పర్యంతం ఆబాల గోపాలం ఎంతో వేడుకగా జరుపుకొనే దీపావళి మధురానుభవాన్ని కలిగించే రసానంద మురళి లోక శ్రేయస్సే పరమార్థంగా, దుష్ట శిక్షణే పరమావధిగా చరితార్థమైన మానవ జీవనాన్ని చిత్త శుద్ధితో దృఢ సంకల్పంతో గడపాలన్న దివ్య సందేశానికి సంకేతంగా భాసిల్లే ఈ పర్వ దినం. భారతీయ సంస్కృతిలో ఎంతో పవిత్రతను ఆపాదించుకొన్నది తమ సోమా జ్యోతిర్గమయ"- అన్న జీవనుడికి ఉరవణి దీపావళి చీకటిని తొలగించడమే పరాత్పరుని సేవించడం అన్న ఋగ్వేదోక్తికి ప్రతి రూపం నిండు అమావాస్యనాడు వచ్చే ఈ పండు వెన్నెల దినం!

లోక కంటకుడైన నరకాసురుని – కన్నపాశం కూడ లేకుండా – భూమాతగా భావించబడ ఉన్న సత్యభామ సంహరించినట్లు భాగవత కధనం సమాజాన్ని అల్ల కల్లోల పరుస్తున్న విద్రోహ శక్తిని నిర్దాక్షిణ్యంగా నిర్వర్తించిన కృష్ణ ప్రియ – సాత్రాజితి – నిష్పక్షపాత వైఖరికి, అప్రతిమాన రాజనీతికి, భారతీయ సంస్కార ప్రగతికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలబడుతుంది సంఘ సేవను మించిన పరమ ధర్మం లేదన్న భావానికి అక్షరాంజలి ఘటించే దీపావళి తర తరాల నిండు వెలుగును జాగృత పరచే దివ్య భావ లోగిలి

సమాజానికి పట్టిన పీడ తొలిగిపోతే హర్షించని వారెవరు? పరమ కిరాతకుడైన నరకుని మరణం సకల జనావళికి నిఖిలానంద తారావళిగా ద్యుతించింది చిమ్మ చీకట్లు తొలగిపోయి ద్యుమణి కాంతులు వెల్లి విరిసినట్లు – విచార ముద్రలు మటు మాయమై సంతోష సాగరాన ప్రజలు తేలియాడసాగినారు వారి సంతృప్తి పరవశానంద మాధుర్యంతో నరకుని జ్ఞాపకాలు ధగధగమని మండిపోసాగినాయి నీతి గెలిచి న్యాయం గొంతెత్తి ధర్మ జ్యోతి కనిపించడం అరంభించడంతో సర్వత్రా రవి తేజం వికసించసాగింది సంతోష చిహ్నంగా ప్రజా బాహుళ్యం నరకుని చంపుతున్నట్లు ఊహించుకొంటూ బాణా సంచా ప్రేల్చడం ఆనవాయితి రాక్షసంగా ప్రవర్తించిన నరకుని మంట గలుపుతున్నట్లు తలబోస్తూ దిష్టి బొమ్మలను తగలబెట్టడం ఆచారం ఈ నరకాసుర సంహారం కథే అయినా – కాకపోయినా – అది అందిస్తున్న సందేశం మహత్తరమైనది ఈ కదాపరంగా జన సామాన్యంలో చోటు చేసుకొన్న ఆచారాలు – మూఢ నమ్మకాలని అనుకొన్నా – సామాజిక సంస్పందనను కలిగించి ప్రజలలో నూతనోత్తేజాన్ని కలిగిస్తున్నాయని

"భూచక్ర విన్యాసాలు"
(ఫోటో ఎస్ తిరుమలరావు)



బావించడంలో తప్పేమీ ధ్వనించదు ఇదే ఆచారం దుష్ట ప్రాబల్యం మితిమీరినప్పుడు పునరావృత-మవుతూ ఉండడం ఆశ్చర్య పడవలసిన విషయ-మేమీ కాదు

దీపావళి పండుగకు సంబంధించి కొన్ని సందే-హాలు ఉన్నాయి నరక చతుర్దశినాడు పబ్బం జరుపుకోవడంవల్ల నరకాసుర సంహార వృత్తాంతం ప్రజల హృదయాలలో బాగా నాటుకొనిపోయింది అయితే ఉత్తర బారతంలోని కొన్ని ప్రాంతాలలోను భారత్ పరిసరాలలో ఉన్న మరికొన్ని దేశాలలోను దీపావళికి సంబంధించి కొన్ని ఆసక్తికరమైన సరి-క్రొత్త ఉదంతాలు ఉన్నాయి రావణ వధ అనంతరం శ్రీరాముడు అయోధ్య చేరిననాడు ప్రజలు దీపారాధన చేసి పండుగ చేసుకొన్నారని ఒక కల్పన పాండవులు కురుక్షేత్ర రణ రంగంలో విజయం సాధించాక ధర్మజానికి పట్టాభిషేకం జరిగింది ధర్మ-రాజు సాక్షాత్తు ధర్మ దేవత ఆ దేవతే పాలకునిగా రావడం ప్రజలకు ఎంతో ఆనందాన్ని కలిగించింది వారిలో చెలరేగిన హర్షాతిశయ దీప కాంతులే దీపావళి పర్వ దిన మయింది శబరికి, రామ దర్శనంతో దీపావళి ప్రారంభమయింది అహల్యకు రామ పాద స్పర్శతో దీపావళి మొదలయింది ఈ కథలన్నీ మన వారికి రామాయణం, మహా భారతం, భాగవతం గ్రంథాల పట్ల ఉన్న మక్కువకు తార్కాణంగా నిలుస్తాయి ఇవన్నీ కట్టు కథలే అని కొట్టి పారేసినా అన్ని కథల వెనుకా ఉన్న సామాజిక సందేశం ఒక్కటే!

కైవారము

చిమ్మ చీకట్లను సీమాంతములదాక
తరిమికొట్టెడి గట్టి తంత్రమనగ-
మరి మరి పీడించు మశకాదికృములను
మారి మసంగెడి మందనంగ-
సత్యావ ధూమణి సమరాన జూపిన
వీరత్వమునకు కైవారమనగ-
నరకాసురుని చావునకు నరుల్ పొందిన
సంతోషగరిమకు సాక్ష్యమనగ-
యుగ యుగంబులనుంచి యీ జగతిపైకి
వత్సరంబునకొక సారి వైభవముగ
ప్రీతి జనుదెంచుచున్నను ప్రాతగిలని
పర్వమరుదెంచె దీప సంభరితమౌచు!!

—శనగన నరసింహస్వామి


దుఃఖం నుంచి ఉపశమనం కలగాలని ప్రతి మనిషి కోరుకోవడం జరుగుతుంది ఆ దుఃఖానికి హేతువు ఏదో ఒకటి ఉంటుంది దాన్ని తొలగించుకొన్ననాడు మనసు సందడిస్తుంది ఆ ఆరాటంలో ఆనందంగా పండుగ చేసుకోవడం సర్వ సాధారణమే దీపావళి అటువంటి ఆనంద ప్రదర్శనే! జాతిని జాగృత పరచ-డానికి నిర్దేశించబడిన సమైక్య నిదర్శనే! ఈ పండుగకు జాతి మత కుల భేదాలు లేవు నీనా తరతమ వాదాలు ఉండవు ఇది అందరి పండుగ జాతి మొత్తం స్పందించి అంతర్లీనంగా ప్రవహించే సంఘటన శక్తిని మరింత దిట్టపరిచే అతి ముఖ్య-మైన పండుగ

ఈ పండుగను జరుపుకోవడం మన విధి మన బాధ్యత మనమంతా ఒకటేనన్న భావ నిధికి ఈ పర్వ మొక సన్నిధి ఉత్సాహం ఉరకలు వేస్తుండగా ఆనందం పరుగులు తీస్తుండగా ప్రతి ఒకరూ హాయిగా మనసారా ఊపిరి పీల్చుకొంటూ సంబరపడవలసిన జాతీయ సంభార మిది, తర తరాలుగా దీనిని రక్షించుకొంటూ వస్తున్నది – యుగ యుగాల వరకు అందరూ ఒకే త్రాటిపై నిలబడి జాతిని జాజ్వల్యమానం చేయాలన్న తలంపుతో నేదానిని గుర్తించవలసిన అవసరం మన అందరికీ ఉన్నదని గ్రహించాలి

మితిమీరిన సంతోషం అవధులు దాటి ప్రాణాంతకం కాకుండా చూచుకోవాలి బాణా సంచా ప్రేల్చడం తప్పు కాకపోయినా విపరీతం కాకూడదు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూచు-కోవాలి ఆనంద ప్రకటనకు కూడ హద్దు ఉండాలి మోతాదు మించకుండా వ్యవహరించడం ఏ అంశాని-కైనా వర్తిస్తుంది దాన్ని గుర్తు పెట్టుకొంటే చాలు సామాజిక అనుబంధానికి, కుటుంబ ఆనందానికి వారధి కట్టే దీపావళికి జేజేలు చెప్పడం కనీస బాధ్యత!

—డా॥ గుమ్మనూరు రమేష్‌బాబు

సోంపాళెం శ్రీ చెన్నకేశవాలయము



శ్రీ చెన్నకేశవస్వామివారి ప్రధాన ఆలయం

చిత్తూరు మండలములోని మదనపల్లెకు నలువది కిలోమీటర్ల దూరములో, మొలకల చెరువు గ్రామానికి మూడు కిలోమీటర్లు ఉత్తరముగా, పదునారవ శతాబ్దమునాటి బ్రహ్మాండమయిన ఆలయమున్నది ఇది విజయనగర రాజుల నాటిదని ఈ ఆలయ నిర్మాణ వైభవమును బట్టి తెలియుచున్నది విశాలమైన ఆవరణము, ఉన్నతమయిన ప్రాకారాలు, ఎత్తైన ముఖద్వార గోపురము, ఏక శిలా ధ్వజ స్థంభము, తులాభారము, రాతి రథము మొదలైన హంగులున్న ఈ విశాల ఆలయము, తిరుపతి- తిరుమల ఆలయాల తరువాత చెప్పుకో దగినది ఇదే శ్రీ చెన్నకేశ-వాలయము

సోమపాళెం గ్రామానికి వెలుపల, సువిశాలమైన మైదానములో, ఎత్తైన ప్రదేశములో నిర్మింపబడిన ఈ ఆలయము చూపరుల నాకర్షించి అలరిస్తుంది

ఆలయము ముందు ముప్పది అడుగుల, ఎత్తుగల ఏకశిలా ధ్వజ స్థంభమున్నది దీనిపై ప్రతి రాత్రి జ్యోతి వెలిగించేవారట ఈ జ్యోతి నాధారము జేసుకొని రాత్రులు పయనించే బాటసారులు నిర్ణీత స్థలమునకు చేరేవారట

ఆలయమున కల్లంత దూరము రాతి స్థంభము-లతో నిర్మించిన 'తులాభారము న్నది ఉత్సవములో స్వామివారి ఊయల సేవకుపయోగించేవారు


ముఖద్వారము నుండి ఆలయానికి ప్రవేశిస్తే, మొదట కనిపించేది, గొప్ప శిల్ప కళా సౌందర్యము గండు శిలలపై శిల్పుల ఉలులు నాట్యమాడినట్లు కనిపిస్తుంది ఆలయము యొక్క పై కప్పు మీద భారత, రామాయణ గాథలను సమగ్రంగా రంగులతో చిత్రీకరించారు నాలుగు శతాబ్దాలు-గడిచిపోయినా, ఆ రంగుల కళాకాంతులు ఆవంతయేని తరగలేదు

ఆలయమందలి గర్భగుడిలో అత్యంత సుందర-మైన నల్ల రాతితో నిర్మించిన శ్రీ చెన్నకేశవుని విగ్రహము నిలువెత్తున ఈ విగ్రహము యిప్పటికీ నిగ నిగ లాడుతూనే వుంది ఈ విగ్రహమూర్తి నుదిటిపై నాడు దిద్దిన తిరుమణి తిరుచూర్ణాలు యిప్పటికీ నిన్న మొన్న దిద్దినట్లుగా కనిపిస్తుం-టాయి

శ్రీవారికెదురుగా నిర్మించిన చిన్న ఏకశిలా రథము నాటి శిల్పకళావైభవానికి మచ్చుతునక మరి ఆలయములో మరో చోట స్వామివారి కళ్యాణ మండపమున్నది ఇది పదడుగుల పొడవు, అంతే వెడల్పులు కలిగి, నాలుగు స్థంభములపై నాలుగు రకములైన నాట్యకత్తెలు నాట్యము చేసినట్లు చెక్కబడి వున్నాయి ఆ నాట్య కత్తెల వైపు రెండు క్షణాలు చూస్తే చూపరుల కన్నుచెదిరి ఆ శిల్పాలు సజీవ శిల్పాలై కదలినట్లు బంగిమ్మలు మార్చినట్లు, భృకుటులు ఎగరవేసినట్లు కనిపించి, చూపరుల నాశ్చర్యపరుస్తాయి ఈ సుందర మందిర ప్రత్యేకత మరొకటుంది మండు వేసవిలోనైనా ఈ వేదిక వద్ద చల్లగా, వుండడము

ఇంతటి విశిష్టత సంతరించుకొన్నఈ ఆలయము పదునారవశతాబ్దము చివరి కాలములో మత దురహంకారానికి గురైపోయింది నాటి నుండి నేటి వరకు చిన్న దివ్వె వెలిగించే నాధుడు కూడ లేక, గబ్బిలాలకు నిలయమై రాజ్యము కోల్పోయిన రామచంద్రుని భంగి, చూపరులకు కనిపిస్తూంది-కన్నీరు కురిపిస్తూంది ★

— ఏ. వీరారెడ్డి.



1984 దీపావళి కథలపోటీలో రు.650/- బహుమతి పొందిన

ఒంటెద్దు

నూకరాజు నట్టింట నులక మంచం వేసుకుని పడుకున్నాడు. పడుకుని పది నిముషాలు కూడా కాలేదు. మరలా అయ్యగారి దగ్గర నుండి పిలుపొచ్చింది.

"మావ! నిన్ను అయ్యగారు అరిజెంటుగా రమ్మన్నారంట!" భుజం పట్టి కుదిపిన తరువాత, అతి భారంగా కళ్ళు తెరిచి చిరాగ్గా మొహం పెట్టిన మొగుడితో అంది. మాలక్ష్మి.

ఇప్పుడే కదే వచ్చాను! మళ్ళా ఈ పిలుపేటి? లేచి కూర్చుంటూ అన్నాడు నూకరాజు


"నాకేటి తెలుసు? ఆ పాలి కాపు పోచయ్య వచ్చి చెప్పి పోనాడు" అంటూ మంచం ప్రక్కనే చాపమీద అడ్డ దిడ్డంగా పడుకున్న ఇద్దరు పిల్లల్ని సమంగా పడుకోబెట్టి, వాళ్ళ ప్రక్కనే పడుకుంది

నూకరాజు ఎదురు బొంగుల కిటికీలో నుండి బయటకు చూసాడు బయట చీకటిగా ఉంది టైమెంతయిందో ఖచ్చితంగా తెలియదు గాని, తను వచ్చింది అరగంట క్రితమే గనుక ఎనిమిదయి ఉంటుందని మాత్రం అనుకున్నాడు 'ఈయాలప్పుడు ఎందుకు కబురు పెట్టారబ్బా!' అని మరలా అనుకున్నాడు

నూకరాజుకి మూడు రోజుల నుండి సమంగా నిద్ర లేదు అయ్యగారి కూతురి పెళ్ళి సందర్భంగా తనకు ఒక్క క్షణం కూడా రెస్టు లేకుండా చేసేసారు పగలంతా అమ్మ లక్కలు ట్రిప్పు టాపుగా తయారయి, చిన్న చిన్న కుంకుమ భరిణిలు పట్టుకుని కారెక్కి కూర్చుని, ఇంటింటికీ తిప్పమనేవారు చీకటి కాస్త పడగానే పెళ్ళికి కావలసిన సామానులు పట్నం పోయి, కారులో వేసుకుని రమ్మనేవారు ఆ తరువాత పెళ్ళికి వచ్చే చుట్టాలను తీసుకొని రాడానికి రైల్వే స్టేషన్‌కి పొమ్మనేవారు ఆ వచ్చే చుట్టాలు పట్నాల్లో ఏం తిని బ్రతికేస్తున్నారో గాని, కారులో సీటుకి ఇద్దరు కన్నా ఎక్కువ పట్టేవారు కారు తెల్లవార్లు ట్రిప్పు లేసినా ఓ ముగ్గురో, నలుగురో మిగిలిపోయేవారు ఇక పై రోజు తన ప్రాణం తోడేసారు పెళ్ళి కొడుకు తండ్రికి ముక్కు పొడుం కావాలంటే తనే కారేసుకుని వెళ్ళాలి పెళ్ళి కొడుకు మేనత్తకి వాసన్నూని కావాలన్నా పెళ్ళి కొడుకు ఫ్రెండ్స్‌కి ఫిల్టర్ సిగిరెట్టులు కావాలన్నా, తనే కారేసుకు వెళ్ళాలి కావలసినవన్నీ ఒకేసారి చెప్పేవారు కారు

ఇంత రెస్టు లేకుండా పని చేసి, ఓ అరగంట క్రితం కొంప చేరి పడుకుంటే అప్పుడే మరలా పిలుపు! ఛీ! ఛీ! మనిషిగా పుట్టి ఈ డ్రైవర్ ఉద్యోగం చేసే కన్నా, పసువుగా పుట్టి ఏ నాటు బండినైనా లాగే ఎద్దునైనా బాగున్ను కనీసం దానికి రాత్రి పూటైనా రెస్టు దొరుకుతుంది! అని అనుకున్నాడు అనుకుని అసహనంగా లేచి నిలుచున్నాడు నూకరాజు గూట్లో బీడి కట్ట, అగ్గి పెట్టి తీసి ఫాంటు జేబులో కుక్కుకుని బయలుదేరాడు ఎక్కువగా కోపం వచ్చేటప్పుడు కనీసం వాటినైనా తగల బెట్టొచ్చుని!,

* * *



కథ

అయ్యగారు చెప్పింది వినగానే ఆముదం తాగబోయే వాడి ముఖంలా పెట్టాడు నూకరాజు మరోమాట వినే సరికి ఆముదం తాగి వాంతి చేసుకోబోయే వాడిలా ఇబ్బంది పడ్డాడు. అఖరిమాట విని, వాంతి కాకుండా కాస్త మిఠాయి మింగినట్టు స్థిమిత పడ్డాడు

నువ్వు అర్జెంటుగా కారేసుకుని వెళ్ళి అమ్మాయిని, అల్లుడుగారినీ తీసుకు రావాలి!..." ఇది మొదటి మాట

నీకు కాస్త ఇబ్బందిగా ఉన్నా తప్పదు. ఇప్పుడు మనకు మరో డ్రైవర్ దొరకడు... ఒక ప్రత్యేక వర్జ్యం వచ్చేస్తుందని పంతులుగారు దెబ్బలాడుతున్నారు నువ్వు వెళ్ళాల్సిందే..." ఇది మరో మాట.

"ఇప్పుడు నువ్వు బయలుదేరి ఓ రెండు గంటల్లో అక్కడికి చేరిపోతావు. అక్కడ ఉదయం ఐదు గంటల వరకూ రెస్టు తీసుకుని ఆ తరువాత వాళ్ళని తీసుకు రావాలి... ఉదయం ఐదున్నరకీ, ఆరుకీ మధ్య వాళ్ళని కారెక్కించి తీసుకు రావాలని పంతులుగారు చెప్పారు. కనుక నువ్వు బయలు దేరు ఇది అఖరి మాట!



దారి చూపే దీపం

మతం మనిషికి
దారి చూపే దీపం
ఎవరి దీపాన్ని వారు
రక్షించుకుంటే
జగానికంతా దీపావళే
కానీ
అహంతో అధికార మదంతో
ఒకరి దీపాన్ని మరొకరు
ఆర్పబూనితే తుదకు
మిగిలేది
అమావాస్య చీకటే!

—ఇసుకపల్లి సుజాత

కారేసుకుని ఇక తప్పదన్నట్లు బయలు దేరాడు నూకరాజు ఓ పావుగంట మట్టి రోడ్డు మీద ఏ అడ్డూ లేకుండా నడిచినా తరువాత హైవే రోడ్డు ఎక్కింది కారు నల్లని తారు రోడ్డు మీద హెడ్ లైట్ల కాంతిలో చిక్కని చీకటిని చీల్చుకుంటూ వెళుతున్న కారు, నూకరాజులాగే, కునుకుతుంది తూలుతూ వెళు-తోంది చల్లని గాలి నూకరాజుతో పాటూ కారుకీ తగులుతుంది మరి

తలకి స్నానం చేసి, గంజన్నం తిన్నాడేమో! ఈ చల్ల గాలికి, కారు కుదుపులకీ కళ్ళు మూతలు పడిపోతున్నాయి నూకరాజుకి! ఎదురుగా సినిమాల్లో చూపించే రాక్షసుల్లా ఉన్న లారీలు దూకుడుగా వస్తుంటే అవి చేసే రొద జోలపాట మధ్యలో క్రైమ్ పిక్చర్ మ్యూజిక్ వాయించినట్లు ఉలిక్కిపడి బ్రేక్ వేసి కారును రోడ్డు ప్రక్కగా ఆపేస్తున్నాడు

నూకరాజుకి అప్పుడప్పుడు భయం కూడా వేస్తుంది ఎక్కడైనా కారు ఏక్సిడెంటయి-పోతుందేమోనని! అందుకే కారును మరీ నెమ్మదిగా పోనిస్తున్నాడు

ఓ పల్లెటూరు రాగానే అక్కడున్న ఓ పాక హోటల్లో డబుల్ స్ట్రాంగ్ టీ త్రాగి బయలుదేరి ఎలాగోలా తను అనుకున్న టైముకన్నా ఓ అరగంట ఆలశ్యమయినా అయ్యగారి వియ్యంకుడింటికి చేరు-కున్నాడు చేరుకుని అక్కడి దృశ్యాన్ని చూసి అదిరి పోయాడు నూకరాజు

అక్కడ పెళ్ళి కొడుకూ, పెళ్ళి కూతురూ ఒకరి నొకరు ప్రేమగా చూసుకోకుండా తన కారు వైపే కోపంగా చూస్తున్నారు వాళ్ళ చుట్టూ ఉన్న పేరం-టాళ్ళు కూడా అంతే కోపంగా చూస్తున్నారు యుద్ధానికి రడీగా ఉన్న రాజా రాణీ దగ్గర ఆడ సైనికుల్లా!

కారు వచ్చిన శబ్దం విని కాబోలు ఇంట్లోంచి చర్రున వచ్చిన అయ్యగారి వియ్యంకుడు, కయ్యానికి దిగాడు నూకరాజుతో!

"మీ అయ్యగారికి బుర్రా బుద్ధీ ఉందా లేదా?

"ఏమో నాకు తెలీదండి! చాలా వినయంగా సమా-ధాన మిచ్చాడు నూకరాజు

"నీకు తెలిసే ఉంటుంది కానీ తెలీదని బుకా-యిస్తున్నావ్!, అంటూ ఒంటి కాలు మీద లేచి తూలి పడబోయి తమాయించుకున్నాడు, అయ్య-గారి వియ్యంకుడు

బుకాయింపులో ఎకారింపులో నాకేం తెలుసు అయ్యగారు మా అయ్యగారు కారు తీసుకుని మీ దగ్గరికి ఎల్లమన్నారు వచ్చాను

"అదే అడుగుతున్నాను, ఇంత ఆలశ్యంగానా మి అయ్యగారు కారు పంపడం అని ఆ అడగడంలో పెళ్ళి కొడుకు తండ్రినన్న దర్పం ఉంది

నూకరాజు ఒక్క క్షణం ఆశ్చర్యపోయాడు తిరుగు ప్రయాణం ఉదయం కదండి! అన్నాడు

ఈసారి ఆశ్చర్యపోవడం అయ్యగారి వియ్యంకుడి వంతయింది

"ఎవరు చెప్పారు?

"మా అయ్యగారి పంతులు గారంటండి

మి అయ్యగారి పంతులుకి పంచాంగం చూడ్డం సరిగ్గా రాదు కాబోలు మరో పావు గంటపోతే వర్జమొచ్చి పడిపోతుందని, తొందరగా దంపతుల్ని ఊరు దాటించండని మా పంతులుగారు గోల పెట్టి, ఇప్పుడే ఆ పెరట్లో నిద్ర పోయారు "

తిరుగు ప్రయాణం ఇప్పుడే ఓ పావు గంట తరువాతనేసరికి నెత్తి మీద పిడుగు పడినట్లయింది నూకరాజుకి

నూకరాజు పరిస్థితిని ఎవరూ పట్టించుకోకుండా, దంపతు లిద్దర్ని కారెక్కించి కూర్చోబెట్టేసారు కారు చుట్టూ చేరిన అమ్మ లక్కలు, ఆ మొగుడూ పెళ్ళాలమీద జోకు లేసుకుని విరగబడి నవ్వుకుంటు-న్నారు

నూకరాజుకి ఏడుపొచ్చింది, కొత్త దంపతు లేమయిపోతారో అని వాళ్ళేమయి పోయినా తనకు ఏక్సిడెంటయితే తన పెళ్ళాం పిల్లల మాటేమిటి?' అని కంగారు కూడా పడిపోయాడు తన కంగారు, తన ఏడుపూ చెప్పుకోవాలని నోరు విప్పే లోపుగా, అయ్య-గారి వియ్యంకుడే నోరు విప్పాడు విప్పి కసురు-కున్నాడు

'అలా గుడ్లప్పగించి చూస్తూ ఉండిపోయా వేమిరా! అవతల వర్జం వచ్చేస్తుంటేనూ! వెళ్ళి కారెక్కు '

మరి తప్పలేదు నూకరాజుకి, నోరు విప్పితె ఈసారి రెండు కాళ్ళమీద లేచి మీద పడి కరుస్తాడేమోనని భయమేసి, కారెక్కి తన సీట్లో కూర్చుని, స్టీరింగుకి దండం పెట్టుకున్నాడు, గాలిలో దీపం పెట్టినట్లు

* * *


కారు రోడ్డుమీద తాగుబోతోడి నడక నడుస్తుంది పెళ్ళి కొడుక్కి అనుమానం వచ్చింది, డ్రైవర్ తాగున్నాడేమోనని

"ఓయ్ డ్రైవర్ ఇదేం కారు నడపడమయ్యా? " అని గట్టిగా అరిచినట్లు అడిగాడు

టక్కున బ్రేకేసి, తల వెనక్కి తిప్పాడు నూకరాజు తన ఇబ్బందినంతా రెండు మాటల్లో చెప్పేసి, అయ్యా, పెళ్ళి కొడుగ్గారూ! ఇటువంటి పరిస్థితుల్లో నేను కారు నడిపానంటే చాలా ప్రమాదం " అన్నాడు

ఆ విషయం అక్కడే చెప్పొచ్చుకదా?' చిరాకు పడింది, పెళ్ళి కూతురు

"తల్లీ! మీ మావగారు నన్ను మాట్లాడనిస్తే



దీపావళి

రక్తాక్షీ
దీపావళి
నరకాసురులు
ఎక్కువైనారు
అంతా సురలే
కనిపిస్తున్నారు
త్రాగనివారు అరుదు
అందరికీ అది ఒక బిరుదు (గొప్ప)
సాయంత్రం బారు
తప్పనిసరి అలవాటు బీరు
జీతం చాలడం లేదు 'చీర్'
ఎందుకో ఈ గ్రహపాటు
అయినా మానలేడు తస్సదియ్యా
'జీవితం' తగ్గిపోతున్నది 'అన్నా'
పరవాలేదని చేస్తున్నారు సురాపానం
చాలా పెద్ద పొరబాటు
మార్చాను దీపావళికి నాపెన్ను పాళీ
(ఈసారి టపాకాయలు
భాస్కరరావు కొట్లో తీస్తే
ప్రేలడం లేదు
ప్రేలింది రామారావు
దుకాణంలో ఆటంబాంబు (కేవలం
మందుగుండు)
ప్రజాస్వామ్య దుకాణం అయనదేనని
అక్కడే కొనమన్నాడు బాణ సంచా
ఇలా తగాదాలతో
వర్గాలు, మార్గాలకు అడ్డుగోడలు
అడుగు ముందుకు సాగడం లేదు
ప్రగతి గతి ఏం కావాలి?
అడుగడుగునా
సీమ టపాకాయలు
మతాబాలు చీకటి
విరజిమ్ముతున్నాయి
వెలుగు ప్రసాదించు దీపావళి
మళ్లీ పాళీ మారిస్తే
అందరూ ఈనాడు సత్యభామలే
సంసార రథ చక్రాలు నడుపుతున్న
నవ నారీమణులే
ఉద్యోగాలు చేస్తున్న విదుషీమణులే
అంతా సత్యభామలే, అయితే-
ఇప్పుడు కృష్ణావతారం
సన్యసించింది
అందుకనే దీపావళి
పాళీ విరిగినట్లయింది
చైనాలో ధరలు పెరగలేదని
మనవాళ్లకు తెలియదా? అది
రష్యాలో ప్రతివారికీ ఉద్యోగం ఉన్నదని
మన నేతలు వినలేదా మరి
అమెరికా అభ్యుదయం
మన పాలకులు ఎరగని దా'సరి'
అయినా ఎందుకు వాటిని
పాటించరు- చాటించరు
బాబూ మీరే పార్టీ అయినా
కప్పు గంతులు- కుప్పి గంతులు
వేయకండి అవి టపాకాయలకే చెల్లు
పని చేయండి అంతా
సాదించండి అభ్యుదయం
ఆనాడే అందరికీ దీపావళి
దివ్య దీపావళి కోసం
దివ్వె దివ్వె వెలిగించండి

—ఎం. ఎస్. ఎం.

కదా? వచ్చీ రాగానే నామీద చిరాకు పడిపోయారు. లేటయి పోయిందంటూ

"అయితే ఇప్పుడు కారు ఇలాగే నడుపుతావా? " అనుమానంగా అడిగాడు పెళ్ళి కొడుకు

ఓ పని చేస్తానండి!

ఏమిటది? '

"అదిగో ఆ కనిపిస్తున్న చెట్టు క్రిందే కారు ఆపేస్తానండి మీరా సీట్లో పడుకొండి. నే నీ సీట్లో పడుకుంటాను

"అమ్మ బాబోయ్! తేలు కుట్టినట్టు అరిచాడు పెళ్ళి కొడుకు భయం కాబోలునని, "నేనున్నాను మీకేం భయం లేదండి! అన్నాడు నూకరాజు

"భయం కాదయ్యా, బాబూ! ఉదయం నాలు గంటల్లోపుగా మా మావగారి ఇంటి గుమ్మం దాటక-పోతే వర్షం వచ్చేస్తుందట! అనుకున్న టైముకి, అక్కడికి చేరక పోయామంటే ఇటు మా ఇంటికి రానివ్వరు, అటు మావగారింటికి చేరనివ్వరు తరువాత ఈ కార్లోనే ఓ నెల రోజులు కాపురం పెట్టాల్సి వస్తుంది "

" ఈ వర్షాన్ని మార్షాలం ఎత్తుకుపోనూ! ఇదెక్కడి" వర్షమండీ బాబూ నా ప్రాణం మీదికి" మనసులోనే విసుక్కున్నాడు నూకరాజు రెండు కళ్ళూ గట్టిగా నులుముకుని, కారు స్టార్టు చేసాడు కారు ముందుకు పోతుంది మెల్లగా! నూకరాజుకి నిద్ర వస్తోంది కళ్ళు మండిపోతున్నాయి మహా చిరాగ్గా ఉంది ఓ పావు గంట ప్రయాణం తరు-వాత! అల్లంత దూరంలో నాలుగు రోడ్ల జంక్షన్

ఒంటెద్దు

కనిపించింది ఆ సెంటర్లో సిగిరెట్టు కంపెనీ వాళ్ళ దయవల్ల కట్టిన బీటు దిమ్మ. దాని మధ్య షెల్టరు కనిపించాయి ఆ దిమ్మమీద నిల్చుని సిగరెట్టు కాలుస్తూ, చుట్టూ చూస్తున్నాడు బీటు పోలీసు ఆ పోలీసుని చూడగానే నూకరాజుకి మెరుపులాంటి ఆలోచనొచ్చింది వెంటనే అములు పరిచేసాడు కారుని నాలుగు రోడ్ల జంక్షన్ దగ్గర్లోకి తీసుకొచ్చి, రాంగ్ రూట్లో నుండి పోనిచ్చాడు

తను డ్యూటీ మీద బీటు కొచ్చి అప్పుడే మూడు గంటలైనా ఒక్క కేసు కూడా దొరకనందుకు బాధ పడిపోతూ, వాహనాలు నడిపే డ్రైవర్లు ఓవర్ లోడులు లేకుండా కరక్టు రూట్లల్లో వడుపు-తున్నందుకు చిరాకు పడిపోతూ – ఒక్క కేసైనా దొరక్క పోతుందాని దీక్షగా నాలుగు రోడ్లని చూస్తున్న పోలీసుకి, నూకరాజు రాంగ్ రూట్లో నుండి తీసుకు పోతున్న కారు కనిపించేసరికి, ఒంటి కాలుమీద తపస్సు చేస్తున్న వాడికి ఉర్వశి కనిపించి-నట్టు సంబర పడిపోయాడు వెంటనే పెద్ద కేక పెట్టి కారును ఆపమన్నాడు

ఆపమనగానే పూర్తిగా ఇంజనే ఆపేసాడు నూక-రాజు, ఇదే అదననుకుని బీటు పోలీసు లాఠీ ఊపుకుంటూ దగ్గరి కొచ్చి, ఏరా, నీ ఇష్ట మొచ్చి-నట్టు తోలుతున్నావ్ బండిని! సర్వీసుకి కొత్తోడి-వేటి?' అని అడిగాడు, వెనుక సీట్లో దంపతుల్ని చూసి ఆశని కాస్తా నిరాశ చేసుకుంటూ

సర్వీసుకి పాతోడ్నె గాని కాస్తా మర్యాదగా మాట్లాడండి ఒరేయ్, గిరేయ్ అంటే ఇక్కడ పడే-వాడు లేడు పోలీసుని కాస్తా రెచ్చగొట్టే ధోరణిలో అన్నాడు నూకరాజు


పోలీసుకి చిర్రెత్తుకొచ్చింది

'అమ్మో! నీకు పెద్ద పొగరు బలిసినాదిరోయ్ నీకు మర్యాద కావాలంటన్నావంటే నువ్వు నిజంగా కొత్తోడివే! నిన్నొగ్గి కూడదు పదా టేషన్కి

స్టేషననే సరికి గుండెలు గుబేలు మన్నాయి కార్లో కూర్చుని ఉన్న దంపతు లిద్దరికీ! వెంటనే వాళ్ళు ఎవరి తాలూకానో చెప్పారు పోలీసుతో! పోలీసు ఈ ప్రాంతానికి కొత్తగా వచ్చినవాడు గనుక వాళ్ళు చెప్పిన పేరు వినలేదు

మీ తాలూకాలూ, జిల్లాలూ టేషన్లో సెప్పండి నాతో కాదు పదండి అంటూ కారుని అక్కడికి దగ్గర్లోనే ఉన్న పోలీస్ స్టేషన్కి తీసుకెళ్ళాడు కారుని బయట ఆపి, గబగబా లోపలి కెళ్ళాడు, నూకరాజు వెళ్ళగానే జేబులో నుండి ఇరవై రూపాయల నోటు తీసి, అక్కడే కుర్చీలో కూర్చుని టేబుల్పై కాళ్ళు పెట్టుకుని ఇంజన్ బీడి కాలుస్తున్న హెడ్డు గారి చేతిలో కుక్కేసాడు వాడి వెనుకనే వచ్చిన పోలీసు హెడ్డుతో ఏదో చెప్పబోయి నూకరాజు నోటు ఇవ్వడం చూసి, ఆశ్చర్యంగా అలవాటుగా చేయి చాపాడు మరో పది రూపాయలు తీసి, పోలీసు చేతిలో పెట్టాడు 'ఈ డబ్బులు ఎందుకూ?' అని అనకుండా జేబులో కుక్కేసుకున్నారిద్దరూ!

ఒక్కసారి తల తిప్పి బయటకు చూసి, అప్పుడు



చెప్పాడు నూకరాజు

'ఎందుకూ అని అడక్కుండా ఈ రాత్రికి నన్ను లాకప్పులో పెట్టేయండి ఉదయం వదిలేయండి అవతల ఉన్న మా అయ్యగారి అల్లు డొచ్చి అడిగినా నన్ను విడిచిపెట్టకండి' అనేసరికి హెడ్డుకీ, పోలీసుకి ఒకేసారి మతిపోయింది 'ఇదెక్కడి కేసురా బాబూ డబ్బు లిచ్చి లాకప్పులో ఉంటా నంటున్నాడు' అని అనుకున్నారు అనుకుని వాడి ముచ్చటైన కోరిక ప్రకారం లాకప్పులోకి తోసేసి, తలుపేసేసారు

ఇంతలో బయటనుండి పెళ్ళి కొడుకొచ్చాడు కటకటాల మధ్య నున్న నూకరాజుని చూసి ఆశ్చర్యపోయాడు

"ఆ డ్రైవర్నెందుకు లాకప్పులో పెట్టారు? హెడ్డు నుద్దేశించి అడిగాడు

"లారీని రాంగు రూటులో నడిపినందుకు

ఆ మాటకి పోలీసు ఉలిక్కిపడి, హెడ్డు వైపు చూసాడు

'లారీ కాదండి కారు మెల్లగా అందించాడు అసలు వాహనం పేరు

"అదే! కారు కారుని "

'ఆ కారు ఎవరిదో తెలుసా? కోపంగా అన్నాడు పెళ్ళి కొడుకు

"ఎవరిదైతే మాకేమిటండి? నిర్లక్ష్యంగా అన్నాడు పోలీసు

"సరే, ఇప్పుడే మా మావయ్యకి ఫోన్ చేస్తాను "

హెడ్డు కలుగ జేసుకున్నాడు, ఎందుకైనా మంచిదని

"తరువాత ఫోన్ చేద్దువుగాని ఇంతకూ ఆ 'కారెవరిది? "

చెప్పాడు పెళ్ళి కొడుకు అదిరిపోయాడు హెడ్డు గబుక్కున లేచి నిలుచున్నాడు ఆ కారుని పట్టి తీసుకొచ్చినందుకు పోలీసుని మొహం వాచేలా చీవాట్లు పెట్టాడు "ఛీ!" అన్నాడు ఛీ! ఛీ!" అన్నాడు అలాంటివే రక రకాలవి అన్నాడు అలవాటైపోయిన పోలీసు రెడియోలో వచ్చే 'మీరు కోరిన పాటలు' వింటున్నట్టు విన్నాడు

"మీరు వెళ్ళి కార్లో కూర్చోండి నేను వెంటనే డ్రైవర్ని పంపించేస్తాను" అన్నాడు, పెళ్ళి కొడుకుతో హెడ్డు పెళ్ళి కొడుకు అక్కడినుండి వెళ్ళిపోయాడు బయటకు

పోలీసు వెళ్ళి లాకప్ ఓపెన్ చేసి చూసేసరికి నూకరాజు గుర్రు పెట్టి నిద్ర పోతున్నాడు అప్పటికే గబగబా దగ్గరికి వెళ్ళి రెండు చేతులతో భజం పట్టుకుని కుదిపి, ఓయ్ డ్రైవరూ! లెగవయ్యా నిన్ను ఇడుదల చేసేసాము అన్నాడు

నూకరాజు లేచి బుర్ర గోక్కుంటూ 'ఇదెక్కడి ఘోరమండి బాబూ! ముప్పై రూపాయలు తీసుకుని, కనీసం మూడు నిముషాలైనా పడుకోనిచ్చారు కాదేటి? అన్నాడు

అతగాడి మాటలు వినకుండా చేయి పట్టుకుని బయటకు లాకొచ్చేసాడు పోలీసు వాడ్ని చూడగానే హెడ్డు కస్సు మన్నాడు

'నువ్వు పలానా తాలూకా అని చెప్పుకోవటయ్యా! అతగాడి అల్లుడొచ్చి చెప్పకపోయుంటే, మాకు తెల్లారేసరికి శంకరగిరి మాన్యాలు పట్టించి ఉండేవాడు మీ అయ్యగారు ఎల్లెల్లు!' భజం పట్టుకుని ఒక్క తోపు తోసాడు, నూకరాజుని కాస్తా ముందు కెళ్ళి, ఇటు తిరిగిన నూకరాజు చేయి చాపాడు,

"నా డబ్బులు నాకిచ్చేయండి!' అన్నాడు

ఏం డబ్బులు? డబ్బంటే ఏమిటో, ఎలా ఉంటుందో తెలియని అమాయకుడిలా అడిగాడు హెడ్డు ఉలిక్కి పడ్డాడు నూకరాజు

"ఇందాక నేనిచ్చిన ముప్పై రూపాయలు

"సూడు డ్రైవరూ! గోడ కేసిన సున్నం మల్లా బస్తాలో కెత్తుకోగల మంటావా? హేళనగా అన్నాడు పోలీసు

ఇక రాని డబ్బులకోసం పీక్కు తినే వాళ్ళతో, పీకులాడం ఎందు కనుకుని బయటకు చీకట్లోకి చూస్తూ ఒక్క అడుగు ముందుకు వేసాడు నూకరాజు

* * *

చల్లగా గాలి వీస్తోంది

కారు ముందుకు పరుగు తీస్తోంది

వెనుక సీట్లో కూర్చున్న దంపతు లిద్దరూ పూర్తిగా నిద్దట్లోకి జారుకున్నారు అతని భజం మీద ఆమె తల పెట్టుకు నిద్ర పోతూంది

కారు నడుపుతున్న నూకరాజుకి ఎప్పుడు కళ్ళు మూతలు పడ్డాయో తెలియలేదు

మూతలు పడ్డ నూకరాజు కళ్ళుగాని, నిద్రపోతున్న దంపతుల కళ్ళు గాని మరలా తెరుచుకోలేదు

కారు రోడ్డు దాటి లోయలో పడిపోవడం చూసిన వెనుక వొస్తున్న లారీలో వాళ్ళు కారు గల వాళ్ళకు తెలియ జేసారు, నెంబరును బట్టి

ఉదయం అక్కడికి చేరిన అందరితో పాటూ, నూకరాజు పెళ్ళాం, పిల్లలూ ఉన్నారు నిర్జీవంగా పడిఉన్న నూకరాజుని పట్టుకుని కన్నీరు మున్నీరుగా ఏడుస్తుంది మా లక్ష్మి పిల్లలు, "నాన్నా! నాన్నా! అంటూ గోల పెట్టి ఏడుస్తున్నారు పిల్లల్ని దగ్గరగా తిసుకుని ఈ పిల్లలతో నన్నేట్టా ఒంటిగా బతకమంటావు మావ? మమ్మల్ని కూడా నీతో తీసుకుపోనావు కాదేమి మావ అంటూ తల బాదుకుని ఏడుస్తుంది

* * *

'ఒద్దూ! నువ్వేడొద్దు మా లక్ష్మీ! నేను బ్రతికే ఉన్నాను అంటూ గట్టిగా అరుస్తూ చీకట్లోకి చూస్తూ ముందుకి అడుగు వేసిన నూకరాజు కాలుని వెనక్కి లాక్కుని ఇటు తిరిగాడు

వాడి అరుపులకి ఉలిక్కిపడ్డ హెడ్డు, ఒరే! నువ్వు ఇంకా ఇక్కడే ఉన్నావంట్రా? పొరా పో! మీ అయ్యగారి కూతురు మొగుడు మల్లా మాకు మొగుడ్చాగ తయారయిపోగలడు "

నా నెల్లను! నిశ్చయంగా అన్నాడు ఈసారి నూకరాజు ముఖం గంభీరంగా ఉంది హెడ్డు వాడి ముఖంలోకి ఆశ్చర్యంగా చూసాడు

ఎల్లవా? ఏం!"

నేను తప్పు చేసాను నన్ను లాకప్పులో పెట్టండి!'

'నువ్వు చేసింది చాలా చిన్న తప్పురా! " చిరాగ్గా అన్నాడు హెడ్డు

అయితే పెద్ద తప్పు చేస్తే లాకప్పులో పెడ-

ధర్మపథం

-బులుసు వేంకటరమణయ్య



తీర్థధ్వాంక్షాలు

మనం పుణ్యం సంపాదించాలనే కోరికతో పవిత్రాలయిన క్షేత్రాలకూ, తీర్థాలకూ వెళ్ళుతాము కొన్ని పుణ్యస్థలాలకు వెళ్ళితే, వాటి మీద ఆదరం కుంటువడి ఉత్సాహం తగ్గిపోవడం కూడా ఉన్నది దీనికి కారణం అక్కడ కాచుకొని ఉన్న తీర్థ ధ్వాంక్షాలు

ధ్వాంక్షమంటే గుడ్లగూబ గుడ్లగూబ యెప్పుడూ, దేనిని చంపి తిందామా? అనే ఆలోచనతో కాచుకొని ఉంటుందట! అలాగే తీర్థ స్థలాల్లో కేవలం స్వార్థం చూచుకునే పురోహితులు లేదా వారి పక్షాన పని చేసే ఏజెంట్లు- కొందరు తీర్థయాత్రికులను కనుగొని, మంచి మాటలతో వారిని లొంగదీసుకొనుటకు సర్వ విధాలా ప్రయత్నిస్తారు తాము ఎటువంటి లోపమూ లేకుండా తీర్థ విధులనన్నింటినీ సక్రమంగా నెరవేరుస్తామని, వానికయ్యే ఖర్చును వందల సంఖ్యలో ఎక్కువ మొత్తాన్ని ఇవ్వవలసి ఉన్నట్లు చెప్తారు "ఇంత మొత్తమా? మా వంటి వారికి సాధ్యమౌతుందా? ఏదో చాలా తక్కువకు అన్నీ జరిగేటట్లు చూడవలె"నని ప్రార్థించగా "అయ్యా! ఇంత దూరం, పాపములు పోగొట్టుకోవాలనే సంకల్పంతో వచ్చి డబ్బుకు వెనుదీస్తే ప్రయోజనం ఏమిటి? ఇక్కడికి ఎందుకు వచ్చినట్లు? మిగిలిన ఖర్చులు తగ్గించుకోండి" అని హితాన్ని ఉపదేశిస్తారు తర్వాత బేరంలోకి దిగి చివరకు కొన్ని పదులకు సమ్మతించి, అక్కడ జరపవలసిన విధులు జరిపిస్తారు మొదటే మెత్తబడితే వారు మొదట చెప్పినట్లు వందలకొద్దీ సమర్పింపవలసి ఉంటుంది ఈ కారణం వల్ల పుణ్య స్థలాలకు వెళ్లగోరినా, ఉత్సాహం తగ్గుతుంది అధిక వ్యయ భయం వెంటాడుతుంది

పుణ్య స్థలాలలో ఇట్టి తీర్థ ధ్వాంక్షాలు ఉన్నంత మాత్రాన యాత్రికులు నిరుత్సాహం పొందనక్కరలేదు ఆయా స్థలాలకు వెళ్ళి ఇట్టి వారి మాటలకు లొంగకుండా, నిదానించి అక్కడి పరిస్థితులను బాగుగా అర్థం చేసుకుని, యోగ్యులైన వారివల్ల తమ కార్యకలాపాలు నెరవేర్చుకోవడం మంచిది మంచి ఉన్నచోట చెడ్డకూడా ఎదురుపడడం స్వభావ సిద్ధం దాన్ని తప్పించుకొనవలసి ఉంటుంది అట్లే పవిత్ర స్థలాల్లో తీర్థ ధ్వాంక్షాలవల్ల తప్పించుకోవలసి ఉంటుంది పవిత్ర స్థలాలు ఎప్పుడూ పవిత్రమైనవే! అక్కడ అపవిత్రత యేమైనా తోస్తే దానికి స్వార్థపరులే కారణం! □


ఒంటిద్దు

తారా?

తప్పకుండా!"

అంతే! టేబుల్‌మీద ఉన్న లాఠీ కర్రను గబుక్కున అందుకుని నెత్తి మీద ఎర్ర టోపీ తీసి బట్ట బుర్ర గోక్కుంటున్న హెడ్కు తలమీద పడేల్' మని ఒక టంటించాడు

అమ్మ బాబోయ్!" అంటూ తల పట్టుకుని హెడ్కు క్రింద పడిపోయాడు అప్పటికే అవతలి గదిలో నుండి వస్తున్న పోలీసు ఇది చూసి పరుగున ముందుకు వచ్చి, నూకరాజు ఫిల్కు పట్టుకుని లాక్కెళ్ళి లాకప్పులో పడేసాడు



*

ఉదయం నూకరాజుని కోర్టుకి పంపించారు

కోర్టులో నూకరాజు పై ప్రశ్నల వర్షం కురిసింది

"హెడ్కుని కొట్టావా? "

"కొట్టాను!"

"ఎందుకు కొట్టావు? "

"నైట్ డ్యూటీ తను చేస్తూ నన్ను నిద్ర పోవద్దన్నాడు అందుకే కోపం వచ్చింది కొట్టాను "


కోర్టులో జనం గొల్లున నవ్వారు జడ్జిగారి చేతిలో బండ సుత్తి బల్లమీద తల బాదుకుంది 'ఊరుకోండిరా వెర్రి జనాల్లారా?' అన్నట్లు

"అయితే జైలు కెళ్తావా! ఫైను కడతావా?" మరో ప్రశ్న!

"ఫైను కడతాను! " చెయ్యని నేరానికి రాత్రి, చేసిన నేరానికి ఇప్పుడూ ఫైనుగా డబ్బు కట్టేసి కోర్టులో నుండి బయటికి వచ్చేసాడు నూకరాజు వచ్చేసి అనుకున్నాడు 'డబ్బు పోతే పోయిందిగాని, ముగ్గురి ప్రాణాలూ నిలిచాయి నా పెళ్ళాం పిల్లలకి శాశ్వతంగా దూరమయ్యి పోకుండా క్షేమంగా నిలిచాను" అని! □


ప్రేమ్ సబ్బుతో స్నానం
రోజంతా ఉల్లాసం
మీ శరీరమునకు మృదుత్వమునిచ్చి సహజ
సౌందర్యమును పెంపొందించు సబ్బు ప్రేమ్.
దీని స్వచ్ఛమైన నురగ, పరిమళము
మీ మనసును పులకింపజేయును.
PREM
Prem
REFRESHING SOAP
గులాబి మరియు ఆకుపచ్చ
రంగులలో లభించును
జయలక్ష్మి
గుంటూరు వారి తయార్
Imageads M-1783

కాగితపుపడవలు



సీరియల్ ప్రారంభం

యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

జయలక్ష్మి కొత్తవలస స్టేషన్‌లో పాసింజరు ట్రెయి నెక్కింది. పెండ్లిండ్ల సీజను గనుక బండి కాస్త జన సమర్ధంగానే ఉంది. మరి కాస్త ముందుకు వెళ్ళి చూసింది. కిటికీ దగ్గర చిన్న సంచీ పెట్టుకుని ఓ ఆసామి కూర్చుని పేపరు చదువు-తున్నాడు. మనుష్యులను తప్పించుకుని అతని వద్దకు వెళ్ళింది.

"మిస్టర్! కాస్త ఆ సంచీ తీసి క్రింద పెడ్తారా నేను కూర్చుంటాను." అతడు పేపరుదించి జయలక్ష్మి ముఖంలోకి ఓసారి చూసి, టిఫిను కారియర్ ఉన్న ఆ సంచీని జాగ్రత్తగా తన రెండు కాళ్ళ మధ్యన దిగువ ఉంచి, ఆ కాస్త చోటు జయలక్ష్మి కిచ్చేడు వీలైనంతమట్టుకు తను జరిగి.

అతడు మళ్ళా పేపరు చూస్తున్నాడు. జయలక్ష్మి కాస్త మెడను సారించి పేపరులోని హెడ్ లైన్సు చదవనారంభించింది. జయలక్ష్మి అవస్థను గమనించి అతడు పేపరులోని రెండు కాగితాలలో ఒకటి జయలక్ష్మికి అందించి లోపల పేజీని తను చదువుతున్నాడు. జయలక్ష్మి అతడికి థాంక్సు చెప్పి పేపరులో నిమగ్నురాలైంది.

సింహాచలం స్టేషను వచ్చింది ఎదురు వరసలో కూర్చున్న ఓ పెద్ద మనిషి లేచి నించుని – రామారావు పేపరిస్తావా దిగిపోతాను అనగానే రామారావుకి జయలక్ష్మి తన పేజీని అందించింది రామారావు రెండు కాగితాలను జత చేసి ఆ న్యూస్ పేపరును ఆ పెద్ద మనిషికి అందించేడు

సింహాచలం స్టేషనులో వాళ్ళున్న బోగిలోకి కొంద రెక్కారు అందులోని ఒక అమ్మాయి వాళ్ళ వైపు వచ్చి, ఎదురు వరసలో ఖాళీ అయిన సీట్లలో కూర్చుంది తలెత్తి రామారావు ప్రక్కనున్న జయలక్ష్మిని చూసి –

హలో జయలక్ష్మి! అని పలకరించింది

జయలక్ష్మి ఆమెను చూసి – హలో కమలా! వచ్చేవా, అని కమల ప్రక్కన జాగా ఉంటే అక్కడకు వెళ్ళి ఆమె ప్రక్కన కూర్చుంది

రామారావు ఎదురుగ కూర్చున్న జయలక్ష్మిని బాగా చూడగల్గేడు జయలక్ష్మి చామన చాయలో సన్నగా, పొడవుగా, ఆరోగ్యంగ మంచి ముఖ వర్చస్సుతో బాగుంది ముఖ్యంగ ఆమె కండ్లు చాలా కాంతితో ఆకర్షణీయంగా ఉన్నాయి ఆమె కట్టుకున్న చీర హాఫ్ వాయిల్ కాటన్‌ది ఆమె మధ్య తరగతి జీవితాన్ని తెలుపుతుంది ఆమె ఎడం చేతికి రెండు రంగు గాజులు, కుడి చేతికి నల్లటి బాండుతో నున్న చిన్న వాచీ, నుదుటన మరీ అంత పెద్దదికాదు, మరీ అంత చిన్నది కానటువంటి కుంకుమ బొట్టు పెట్టుకునుంది జయలక్ష్మి ప్రక్క నున్న అమ్మాయి ఏమి బాగు లేదు జయలక్ష్మి మాట్లాడుతుంటే ఆమె పెదవుల కదలిక తీరు, ఆమె కంఠస్వరం ముచ్చటగ ఉన్నాయి రామారావు చాల శ్రద్ధతో ఆమెను గమనించేడు జయలక్ష్మి అందంగ ఉందని మనస్సులో మెచ్చుకున్నాడు

జయలక్ష్మి రామారావు తనని పరీక్షగా చూస్తున్నట్లు గ్రహించింది, గాని పట్టించుకోలేదు పడుచు పిల్లలు ఒంటరిగ ప్రయాణం చేస్తుంటే శ్రద్ధగా చూడడం మొగవాళ్ళకు అలవాటే అని సర్దుకుంది

వాల్తేరు స్టేషను వచ్చింది ఆనాడు బండి కాస్త ఆలస్యంగానే చేరింది ముందర టిఫిను కారియరు ఉన్న సంచితో మెల్లగా రామారావు కదులుతున్నాడు ముందరున్న జనం తొందరగ దిగడం లేదు లేటయింది అన్న తొందరచేత జయలక్ష్మి అతడ్ని తప్పించుకుని ముందర దిగబోయింది అప్పుడు ఆమె రాసుకుని పోవడంతో రామారావు చేతిలోని సంచి జారి పడింది గతుక్కుమని జయలక్ష్మి ఆగిపోయింది రామారావు చటుక్కున వంగి కారియరును సరి చేసేడు – గాని ఆసరికేపై అరలో నున్న మజ్జిగంతా వలకి పోయింది జయలక్ష్మి చాల నొచ్చుకుంది

రామారావుగారు! చాల పొరబాటయింది - నన్ను క్షమించండి

పరవాలేదు లెండి మజ్జిగ మాత్రమే వలికింది చారుతో సరిపెట్టుకుంటాను లెండి, అని జాలిగ జవాబిచ్చేడు

జయలక్ష్మికి చాల బాధగనుంది తన పొరబాటుకి అది గమనించి రామారావు చిన్న నవ్వుతో –

మరి బాధ పడకండి – పదండి టైమవుతూంది బై ది బై మీకు నా పేరు ఎలా తెల్సింది? అని అడిగేడు

జయలక్ష్మి సన్నగా నవ్వుతూ జవాబిచ్చింది –

సింహాచలం స్టేషనులో అతనెవరో మిమ్మల్ని అలా పిలిచి పేపరడిగినప్పుడు విన్నా

చాలా చురుకైనవారే అని రామారావు ఆమెను మెచ్చుకున్నాడు జయలక్ష్మికి యెందుకో కాస్త సిగ్గు వేసింది ఇంతలో స్టేషను మెయిను గేటు దాటి అందరు ఆ జన ప్రవాహంలో కలసి పోయేరు

ఎందుకోగాని రామారావు జయలక్ష్మిని గూర్చి ఆలోచించడం మొదలెట్టేడు ఈ ఇరవైతొమ్మిది సంవత్సరాల వయిస్సులో రామారావు ఎప్పుడూ ఏ స్త్రీ గురించి ఆలోచించలేదు అతడికి ఆ తీరుబాటుగానీ ఆ వీలుగాని చిక్కలేదు మొదటంత చదువుతో సతమతమయ్యేడు, తరువాత ఉద్యోగ ప్రయత్నం ఉద్యోగమయిన తరువాత ఆ కుటుంబ పోషణ భారం అతడి తల నిండ ఆలోచనలే అటువంటి పరిస్థితిలో మరి అమ్మాయిల గురించి ఆలోచించడానికి వ్యవధి లేదు

నిత్య దీపావళి

చీరలు లేవంచు చిటపటలాడెడు
కాంత, ముద్దుల టపాకాయ కాగ,
ఉద్యోగమే లేక ఊరూర దిరుగాడు
తమ్ముడు, విష్ణు చక్రమ్ము కాగ,
కట్నము లేమిచే గడపదాటగలేని
సోదరి అవ్వాయి చువ్వ కాగ,
మంచి రోజులు వేగ మఱల వచ్చునటన్న
కాంక్షయే చిరు దీప కళిక కాగ,
నిదుర లేచి, మఱల నిదురించు వఱకునా
బ్రతుకు బాట యుద్ధ రంగమగును,
దిన దినంబు నాకు దీపావళియెగాన
దిగులు లేదు మిగులు తగులు లేదు!

–ఎం. పి. జానుకవి

కాగితపు పడవలు

ఆనాటి నుండి కుతూహలంగా జయలక్ష్మి రాకకు ఎదురు చూడజొచ్చేడు ఓ అయిదు రోజులు గడిచేయి జయలక్ష్మి కనుపించలేదు బహుశా ఆమె ఇంకేదైనా బోగీలో ఎక్కి యుండవచ్చుననుకున్నాడు

ఆనాడు రామారావు కంటకపల్లి స్టేషనులో ఎక్కగానే అతడికి కిటికీవద్ద సీటు దొరికింది కొత్తవలస స్టేషను రైలుబండి చేరుతుంతగ ప్లాట్‌పారమ్ మీదున్న జనాన్ని శ్రద్ధగా చూడనారంభించాడు జయలక్ష్మి ఇటు చూసి రామారావును పోల్చుకుని చిరునవ్వు నవ్వింది రామారావు హృదయం ఆనందంతో చిన్న మొగ్గ వేసింది రామారావు చిరునవ్వుతో ఆమెను ఆహ్వా నించాడు రామారావుకి ఎదురుగ నున్న సీటులోని వ్యక్తి కొత్తవలసలో దిగడంచేత ఆ సీటు ఖాళీ అయింది దానిని జయలక్ష్మి కోసం ఉంచేడు గాని ఆమె ఎక్కేలోగా ఒక మనిషి ఆ బండీ ఎక్కి – హాలో రామారావు! కులాసాగా ఉన్నావా? అంటు ఆ ఎదురుగ ఉన్న సీటులో కూర్చుండిపోయాడు

ఆ! కులాసాయేనండి మీరేమిటి ఇలా బయలుదేరేరు?

అంతే! ఆ ముసలాయన వాల్తేరు స్టేషను చేరేవరకు తను తన కూతురుకు సరైన వరుడి కోసం అన్వేషణ జరుపుతు ఎంతగ విసుగు చెందినది సవిస్తరంగా చెప్తునే ఉన్నాడు జయలక్ష్మి దూరంగ స్థలం దొరికితే అక్కడకు వెళ్ళి కూర్చుంది

వాల్తేరు స్టేషనులో దిగి జయలక్ష్మి కోసం నలు ప్రక్కల చూచేడు, గాని ఆ సరికే జయలక్ష్మి గేటు దాటి పోయింది

రామారావు తరువాత వరుసగ మూడు రోజులు కొత్తవలస స్టేషను రాగానే ఆ యువతి కోసం యెదురు చూచేడు కాని అతడి ఆశ ఫలించలేదు నిస్పృహ చేసుకుని ఆమె తలంపు కష్టం మీద మానుకున్నాడు వారం రోజులు గడిచేయి ట్రెయిను దిగి ఓనాడు ఆపీసుకు పోదామని స్టేషనువద్ద బస్సు స్టాండులో నిల్చునుంటే వయ్యారంగా బాగును ఊపుకుంటు జయలక్ష్మి వచ్చి పలుకరించింది

అవును మీరు ఈ ట్రెయినులోనే వచ్చారా?

అవునండి

మరి నేను కొత్తవలసలో మీకోసం చూచేనే

ఆ జనంలో నా ముఖం తప్పిపోయుంటుంది, నవ్వుతూ జవాబిచ్చింది రామారావు ఆమెను ఎన్నో ప్రశ్నిద్దామనుకున్నాడు గాని ఈలోగా తనెక్కవల్సిన బస్సు వచ్చింది ఆపీసుకు టైమయిపోతుండడంచేత తొందరగ బస్సెక్కేడు ఆమె బై బై చెప్పిందే గాని ఆ బస్సు ఎక్కలేదు

జయలక్ష్మి ఆపీసులో పని చేస్తున్నదే గాని ఆమె మనసు ఊహా లోకాల్లో విహరిస్తోంది రామారావు అన్న మాటల్ని పదే పదే అనుకోజొచ్చింది మరి నేను కొత్తవలసలో మీ కోసం చూచేనే అన్న రామారావు మాటల్లో ఏదో కాంక్ష జయలక్ష్మికి స్ఫురించింది రామారావును జయలక్ష్మి పరికించలేదు శ్రద్ధగా అతడి ఆకారం ఆమెకు స్పష్టంగ గుర్తు లేదు కాని అతడి మాట, చూపు చల్లగా ఉండటంచే అతడు సౌమ్యుడనుకుంది

రామారావు ఆఫీసులో జయలక్ష్మి గురించే ఆనాడు తలచేడు జయలక్ష్మి తనకు తానుగ వచ్చి తనని పలకరించి తన బాగోగులను కనుక్కోడం అతడికి ఆనందంగానే ఉంది ఎవరీ జయలక్ష్మి? ఏదైనా ఆఫీసులో పని చేస్తుందా? లేక అప్పుడప్పుడు తన బంధువులను చూడడానికి విశాఖపట్నం వస్తుందా? తనెందుకు ఆమె గురించి అంత కుతూహల పడుతున్నాడు? అన్నీ ప్రశ్నలే జవాబు లింకా దొరకలేదు రామారావుకి ఒక్కటే తెల్సు తన మనస్సు చెదరిందని

ఆనాడు శనివారం రామారావు సూపర్ బజారుకు వెళ్ళేడు, ఏవో సామాన్లు కొనడానికి రడీమేడ్ దుస్తుల కౌంటర్ దగ్గరుంది జయలక్ష్మి! సంతోషంతో దగ్గరగ వెళ్ళి హాలో! అని జయలక్ష్మిని పలకరించేడు రామారావు జయలక్ష్మి తలెత్తి చూచి – ఓ మీరా! – వేళకు వచ్చేరు కాస్త ఎంపిక చేసి పెట్టండి అని చనువుగ అంది

జయలక్ష్మి తన అక్క కొడుక్కి ఒక నిక్కరు, ఒక చొక్కా తీసుకుంది రామారావు జయలక్ష్మి ఎంపిక చేయగ చెల్లెలికి ఒక వాయిల్ చీర కొన్నాడు రామారావు కోరికపై కాఫీ త్రాగడానికి జయలక్ష్మి వెళ్ళింది ఒద్దంటున్న వినకుండ రామారావు దోసెకు ఆర్డరిచ్చేడు

అదేమిటండి అన్నాళ్ళ తరువాత మీరు కనిపించేరు వట్టి కాపీ ఇస్తే ఏం సరిపోతుంది! అని చలోక్తిగ రామారావు అన్నాడు

ఎన్నాళ్ళయిందేమిటి – గత వారమేగా స్టేషను దగ్గర కలిసేము ఇద్దరు సన్నగ నవ్వుకున్నారు

జయలక్ష్మిగారు! మీరు రోజు విశాఖకు వస్తారా?

ఆగండి – మొదట ఈ విషయం చెప్పండి మీకు నా పేరు ఎలా తెలుసు?

ఆ మొదటి రోజున మీరు నేను ప్రయాణం చేస్తున్నప్పుడు మీ ఫ్రెండు కమల మిమ్మల్ని హాలో జయలక్ష్మి అని పలకరించింది కదండి అప్పటినుండి నేను మీ పేరును గుర్తుంచుకున్నా

చాలా చురుకైనవారే అని జయలక్ష్మి అతడ్ని మెచ్చుకుంది

బలేవారే నా మాటను నాకే అప్పచెప్పేరు

ఇద్దరు సంతోషంగ నవ్వుకున్నారు

మరి నా ప్రశ్నకు జవాబివ్వలేదు మీరీ ఊరులో ఏదైనా ఉద్యోగం చేస్తున్నారా?

అవునండి ఎల్ ఐ సి ఆపీసులో క్లర్కుగా పని చేస్తున్నా ఆర్ టి సి బస్ స్టాండు దగ్గరున్న ఆ అంతస్తుల మేడ అదే మా ఆపీసుబిల్డింగ్ కొత్త-వలస నుండి డెయిలీ ఈ పాసింజరులో వచ్చి సాయంత్రం పాసింజరులో పోతుంటాను మరి మీరు?

నేను మీలాంటివాణ్ణే కంటకాపల్లి నా నివాసం నేను అదే ట్రెయినుల్లో ప్రయాణం చేస్తుంటాను మీ బిల్డింగ్ దగ్గరలోనే డాబా గార్డెన్సులో నున్న టెలిఫోను ఆపీసులో క్లర్కుగ పని చేస్తున్నా అవును నాలా మీరు భోజనం కారియర్ తెచ్చుకోరేం?

మా ఊరికి పాసింజరు వచ్చేసరికి ఎనిమిదిన్నరవుతుంది అందుకే నేను ఎనిమిది గంటలకే ఇంత అన్నం తినేసి మధ్యాహ్నంకు ఇంత ఫలహారం ఈ డబ్బీలో పట్టుకుని వస్తా అని తన హేండ్‌బాగ్‌లోని ఓ చిన్న స్టెయిన్‌లెస్ స్టీల్ టిపినుబాక్స్‌ని చూపింది


నాకు ప్రొద్దున్నే భోజనం చేయ బుద్ధవదు అందుకే కాపీ త్రాగి బయలు దేరుతాను సరిగ్గా ఒంటి గంటకు ఈ కారియర్‌లోని భోజనం తీసుకుంటాను

ఇంతలో సర్వరు దోసె తెచ్చి పెట్టగ దాన్ని తీసుకుని ఇద్దరు ఎవరి బస్సులో స్టేషనుకు బయలుదేరారు



నేడు చేసే వృధా ఖర్చు
రేపటి అవసరాలకు పెట్టే కార్చిచ్చు

విజయభార్గవి చిట్ ఫండ్స్
ఖర్చుకు సంకెళ్ళు వేస్తుంది,
మీ డబ్బును కాపాడుతుంది



నేడు ఆదా చేసుకున్న రూపాయి రేపు మిమ్మల్ని ఆదుకుంటుంది అభయ హస్తంగా మారుతుంది!


ఆదాలో అభివృద్ధి కనిపించాలంటే అందుకు సురక్షితమైన మార్గం విజయ భార్గవి చిట్ ఫండ్స్!

అవసరం ఏదైనా కావచ్చు అన్ని అవసరాలకు అనుగుణమైన రకరకాల చిట్‌గ్రూపులు విజయ భార్గవి ప్రత్యేకత!

నెలసరి వాయిదా 2వందల నుంచి 2వేల వరకు చెల్లించవచ్చు. గడువుకాలం 25నెలల నుంచి 50 నెలల వరకు పెట్టుకోవచ్చు.

మీకు అనువైన సీరీస్ లో చేరండి. ఆదా అలవాటు చేసుకోండి. తద్వారా ఆకర్షణీయమైన డివిడెండ్ పొందండి!

సీరీస్ పూర్తయింతర్వాత వచ్చే పెద్ద మొత్తంలో ఇల్లు కట్టవచ్చు పెళ్లి చెయ్యవచ్చు!



వివరాలకు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి.

విజయ భార్గవి చిట్ ఫండ్స్ ప్రయివేట్ లిమిటెడ్.

1-1-80/21, (2వ అంతస్థు) ఆర్ టి సి 'x' రోడ్స్, హైదరాబాదు - 500 020 ఫోన్ 63154

బ్రాంచి **8-3-945/3/2/A 14,**
అమీర్ పేట్, హైదరాబాదు-16.

కాగితపు పడవలు

కొత్తవలస స్టేషను చేరుతుండగ రామారావు అన్నాడు– జయలక్ష్మి-గారు నేను కంటకాపల్లిలో ఎక్కగానే మీకో సీటు రిజర్వు చేసి ఉంచుతాను సాధారణంగ నేను ట్రయిను మధ్య పెట్టిలో ఎక్కుతాను మీరు కొత్త-వలసలో ఏదో పెట్టె ఎక్కక నేనున్న దానిలోకే రండి

జయలక్ష్మి చిరు నవ్వుతో తలపంకించింది జయలక్ష్మి ఇంటికి వచ్చిం తరువాత అతడి రూపుని, అతడి పలుకుల్ని మరి మరీ జ్ఞప్తికి తెచ్చుకుంది హొటల్లోనే రామారావుని శ్రద్ధగా చూసింది రామారావు చాయ అంత మరీ నలుపు కాకపోయిన నలుపు క్రిందే లెక్క పొడవుగ, సన్నగా తీరుగ ఉంటాడు చూపు, మాట నిదానంగా ఉంది, అతడి మంచితనాన్ని వ్యక్త పరుస్తున్నాయి అతడికి జయలక్ష్మి యెంపు మమకారం కల్గిందని జయలక్ష్మి గ్రహించింది ఆమె యెడారిలాంటి హృదయంపై వాన జల్లు కురిసినట్లయింది జయలక్ష్మి మనస్సు కాస్త తేలికయింది

జయ ఇంటర్‌మీడియేటు పాసయిం.తరువాత ఎల్ ఐ సి ఆఫీసులో అయిదు సంవత్సరాల క్రితం క్లర్కుగా చేరింది ఇప్పు డామెకు పాతిక సంవత్సరాల వయస్సు దాటింది బోలెడన్ని బాధ్యతలు పురుషుల గురించి తలచడానికి ఆమె మెదడులో జాగా లేదు అట్లాంటిది ఈనాడు రామారావు గురించి ఆలోచనలు కాస్త చోటు చేసుకున్నాయి

2

ఆదివారంనాడు రామారావు ఇంటి వద్దనే కంటకాపల్లిలో తీరుబాటుగా కూర్చున్నాడు రామారావుకి తల్లి తండ్రి ఉన్నారు వాళ్ళ కున్న ఆస్తి ఒక యెకరంభూమి వాళ్ళుంటున్న చిన్న పెంకుటిల్లు రామారావు తండ్రి సెకండరీ స్కూలు టీచరుగ పని చేసి రిటైరయి ఆ కాస్త భూమిని చూసుకుంటు కంటకాపల్లిలోనే నివాసం యేర్పరచుకున్నాడు అతడికి అయిదుగురు సంతానం – ఇద్దరు కొడుకులు ముగ్గురు కూతుర్లు అందరిలోకి పెద వాడు రామారావు వయస్సు సుమారుగా ముప్ఫై సంవత్సరాలు మూడేసి యేండ్ల తేడాతో తరువాత ఇద్దరు కూతుర్లు, కొడుకు, ఆఖరి అమ్మాయి ఉన్నారు రామారావుకి తరువాత అమ్మాయికి మాత్రం నాల్గేళ్ళు వయస్సు తేడా ఉంది సుమారుగా

ఆ పెద్ద కూతురు పేరు సుభద్ర స్కూలు ఫైనలు పేసై తరువాత చదువు-మీద శ్రద్ధ లేక మానేసింది ఆ అమ్మాయి సంసార పక్షంగా ఉంటుంది చాల పనిమంతురాలు ఆమె చాయ సంశయంలేని నలుపు తండ్రి నాలుగు వేలకు మించి కట్న మిచ్చుకోలేడు ఆ అమ్మాయికి వివాహమైతే పెద్ద కొడుక్కు వివాహం చేద్దామన్న తలంపుతో తండ్రి ఉన్నాడు గుర్రాల్లా ఎదిగున్న ఆ ఇద్దరు పెద్దమ్మాయిలకు వివాహం చేసేకే కోడల్ని ఇంటికి తెచ్చుకుందా మంటుంది ఆ తల్లి కామేశ్వరమ్మ

ఆ రెండో పిల్ల పేరు పార్వతి వయస్సు ఇరవై మూడు స్కూలు ఫైనలు వరకు చదువుకుంది తల్లిలా కాస్త పొట్టిగ దుబ్బుగ ఉంటుంది ఇంట్లో ఎక్కువ పనులు చేయదు నవలలు, పత్రికలు చదవడమంటే మిక్కుటమైన ఆసక్తి శరీర ఛాయ తేటుగానే ఉంటుంది ఆ అమ్మాయికీ వరుడ్ని వెదుకుతున్నారు కుదురుతే ఇద్దరి ఆడ పిల్లలకు వివాహం చేద్దామనే ఉంది ఆ తల్లి తండ్రులకు కాని ఎక్కడ ఒక్కరికైనా కుదరలేదు అదే ఆ ఉభయులను బాగా కృంగదీస్తున్న విషయం

తరువాత కొడుకు పేరు వెంకట రమణ వయస్సు ఇరవై సంవత్సరాలు ఇంకా ఇంటర్ మీడియేటు చదువుతున్నాడు అంత తెలివైనవాడు కాదు కాని స్కూల్లో ఏవైన స్ట్రయికులు ఆర్గనయిజు చేయడంలో బహు దిట్ట "రాజకీయ నాయకుడి లక్షణాలన్ని ఉన్నాయిరా బాబూ!" అని వాళ్ళ స్కూలు హెడ్మాస్టరు, నువ్వేనాటికైన మంత్రివవుతావురా రమణ! ఖర్మ ఈ చేతులతో నే నీకు పువ్వుల దండ వెయ్యాలి కాబోలు అని ప్రాణం విసిగి వాళ్ళ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ అన్నారు ఎక్కడో విజయవాడలో ఆర్ టి సి బస్సును

లారీ గుద్ది పది మంది చనిపోతే, 'లారీ డ్రయివర్ల దౌర్జన్యం నశించాలి' అన్న నినాదంతో వాడు రెండు రోజులు కాలేజీని మూయించాడు. వాడికి తండ్రిపై ఖర్చుకు ఏమీ ఇవ్వకపోయిన వాడి టిఫిన్లకు, సిగిరెట్లకు డబ్బు కొరతలేదు వాడికి మదుపు పెట్టడానికి ఊరులోని కొందరు రాజకీయ నాయకులున్నారని కిట్టని వాళ్ళంటారు వాడిమీద ఆశ వాడి తండ్రి జనార్థనయ్య ఏనాడో వదలుకున్నాడు ఆ కుటుంబానికి ఆశాజ్యోతి రామారావే

రామారావు చాల తెలివైనవాడు ఏ వ్యసనమూ లేదు బాధ్యత నెరిగిన వ్యక్తి రామారావు స్కూలు ఫైనల్ మంచి మార్కులతో ఫస్ క్లాసులో పాసయి, ఇంటర్‌మీడియేటు, బి ఏ సెకండ్ క్లాసులో పాసయ్యేడు ఆరు సంవత్సరాల క్రిందట టెలిఫోను ఆఫీసులో క్లర్కు ఉద్యోగం దొరికింది అప్పటినుండి **అతడి జీతంతో**ను, ఈ ఎకరం భూమిలో పండిన ధాన్యంతోను **ఆ తండ్రి** జనార్థనయ్య ఆ సంసార రథాన్ని గుట్టుగా, గౌరవంగా లాక్కువస్తున్నాడు

రామారావు ఈ ఆరు సంవత్సరాలు చాల యాంత్రికంగ గడుపుకు వస్తున్నాడు ప్రొద్దున్నే లేవడం, తల్లి వంట చేసి సర్దిచ్చిన భోజనం కారియరుని తీసుకుని ట్రయిను ఎక్కడం, సరిగ్గా పది గంటలకు డాబా గార్డెన్సులోనున్న ఆఫీసుకు స్టేషను నుండి సిటీ బస్సులో వెళ్ళి చేరడం – ఆఫీసు అయిదు గంటలకు అయిపోగానే మళ్ళీ సిటీ బస్ యెక్కి స్టేషనుకు **చేరడం** ట్రయిను యెక్కి కంటకాపల్లి రాత్రికి చేరడం, కాస్సేపు ఏదో వార పత్రికో నవలో చదువుకుని రాత్రి ఎనిమిదిన్నరకు బోజనం చేసి పడుక్కోడం **అతడి** దిన చర్య

రామారావుకి మరే వ్యసనాలు లేవు వ్యసనాలు ఉండేటంత గొప్పవాడు కాదు జీతమంతా తెచ్చి తండ్రి చేతుల్లో పోస్తాడు తన బస్సు ఖర్చుకు, కాఫీ ఖర్చుకు ఓ అరవై రూపాయలు మాత్రం తీసుకుంటాడు నెలకు ఒక్క సినిమా చూస్తాడు అదిన్ను మంచి సినిమా ఉంటేనే, లేకుంటే అదీ చూడడు బట్టలమీద **అతడికి** అంత ఆసక్తి లేదు ఓ అయిదు జతల బట్టలున్నాయి **అతడికి** వాటిలో ఏదైన చిరిగిపోతే, మరి పనికి రాకపోతేనే దానికి బదులుగ మరోటి కుట్టించుకుంటాడు చిన్న చిరుగయితే చెల్లెలు కుట్టిస్తే సర్దుకుంటాడు మితంగ మాట్లాడుతాడు

ఆఫీసులో యూనియన్ రాజకీయాల్లో పాల్గొనడు యూనియన్ పేరు పెట్టుకొని పొల్లు బాతాఖాని చేస్తూ ఆఫీసు కాలం వృధా చేయడు తన పనేదో తను శ్రద్ధగ చేసుకునిపోతాడు. చాలమంది గవర్నమెంటు గుమస్తాలు తమ సీట్లలో సాధారణంగ రోజుకి రెండు గంటలైన ఉండరు ఏ క్లబ్బు రూంలోనో, ఏ టీ స్టాల్‌లోనో, ఏ కిళ్ళీ బడ్డీ వద్దో వాళ్ళ ఆఫీసరు యెంత దుర్మార్గుడో, వాళ్ళ ఆఫీసులో పని చేస్తున్న సుశీల ఆ సుబ్బారావు గాడితో లేక ఆ వెంగళరెడ్డితో తిరిగి ఎలా శీలాన్ని పోగొట్టుకుంటున్నాదో చాల సీరియస్‌గా వివరంగ చర్చించుకుంటు గడిపేస్తారు రామారావు అమ్మాయిల గురించి చర్చించడు వాళ్ళ ఆఫీసరు దుర్మార్గుడో, సన్మార్గుడో తను పట్టించుకోడు, ఆలోచించడు పనున్న లేకపోయిన తన సీటు వదలిపోడు, లంచి టైంలో మాత్రం భోజనాల గదిలోకి పోతాడు మళ్ళీ కరెక్టుగ అర గంట తరువాత సీటులోకి చేరుతాడు. పొల్లు మాటలాడుకుంటు గంట సేపు భోజనం చేయడు ఎప్పుడైన ఆలోచిస్తే తన కుటుంబం గురించే ఆలోచిస్తాడు

మర్రిచెట్టులా ఎదిగిన ఇద్దరు చెల్లెళ్ళకు పెండ్లి ఎలా చేయడమా అని తరచు తలపోస్తాడు. తన ఆఫీసులో పని చేస్తున్న తోటి గుమాస్తాలను కదిపి చూసేడు కాని ప్రయోజనం లేకపోయింది. ఆ పెద్దమ్మాయి వయస్సుకు సరిపోయే ఒకరిద్దరు ముదిరిన పెండ్లి కొడుకు లున్నారు గాని వాళ్ళకు ఎనిమిది వేలు కట్నం కావాలని కూర్చున్నారు అంత కట్నం యిచ్చుకోలేని స్థితిలో ఉన్నాడు రామారావు రామారావు తండ్రి జనార్థనయ్య ఎలాగో తన సంపాదనలో, రామారావు జీతంలో జాగ్రత్తగ పొదుపు చేసి అమ్మాయికో **అయిదు వేలు కట్నం మాత్రం ఇవ్వగల్గిన స్థితి** లోకి వచ్చేడు. పోని **ఆ** ఇంటిపైన, **ఆ** పొలంపైన **అప్పు** చేద్దామంటే తీర్చుకునేదెట్లా అంటాడు

దీపోత్సవము

గోపాల కృష్ణుఁడు క్రూరుఁడయిన నర
కాసురుఁ దునుమాడినట్టి దినము
రావణుఁ జంపి శ్రీరాముఁడయోధ్యకుఁ
బట్టాభిషిక్తుఁడైనట్టి దినము
బలిచక్రవర్తిని఼ బాతాళమునకు శ్రీ
హరి త్రొక్కివేసినయట్టి దినము
విక్రమాదిత్యుఁడు చక్రవర్తిగ సుసిం
హాసనం బెక్కిన యట్టి దినము
ఈ దినంబని తెలుపు అనేక గాథ
లుండుటంజేసి ఉత్సాహయుక్తులగుచు
వైభవమ్ముగ దీపోత్సవమ్ము జరుపు
కొందురానందమొందుచు హిందువులిల

—మహాభాష్యం న. శ్రీహరిప

కాగితపు పడవలు

జనార్ధనయ్య అది నిజమే ముందు చూపులేక అప్పుల పాలయితే మరింత దుస్థితే కల్గుతుంది రామారావుకి తెల్సు తన ఆర్జనమీద ఆ కుటుంబం యెంతగా ఆధార పడుతుందో


జనార్ధనయ్యకు మనస్సులో బాధగానే ఉంది ముప్పైయేళ్ళు వచ్చిన కొడుక్కు పెండ్లి చేయకుండ బ్రహ్మచారిగా ఉంచినందుకు కాని ఏం చెయ్య-లేని స్థితిలో ఉన్నాడు తమ బ్రతుకులే అంతంత మాత్రమైనప్పుడు మరో జీవిని కూడ ఇంటికి తెచ్చుకుని పోషించే దెట్లా? కనీసం ఆ పెద్దమ్మాయికేనా వివాహమై అత్తవారింటికి పోతే, ఆమె స్థానంలో కోడల్ని తెచ్చుకుందామన్న తలంపుతో ఉన్నాడు జనార్ధనయ్య అతనికి ఏదో కాస్త పెన్షను డబ్బు లొస్తాయి నెల నెలా పైగా తను రిటైరయిన తరువాత వచ్చిన ఆ ప్రోవిడెంటు ఫండు డబ్బును పిల్లల పెండ్లికని అట్టే పెట్టేడు బాంకిలో కొడుకు అర్జనకు చేదోడుగ ఉంటుందని చిన్న పిల్లలకు ఇంటి వద్దే ప్రయివేట్లు చెప్పి నెలకో ఎనభై రూపాయల్ని ఆర్జించుతున్నాడు ప్రయివేట్లు చెప్పడంలో రెండో కూతురు పార్వతి కాస్త సహాయ పడుతుంటుంది

అఖరిపిల్ల కనకం పదిహేడు సంవత్సరాలది స్కూలు ఫైనల్ ఫస్టు క్లాసులో పాసయింది పై ఊరులో ఆ పిల్లకు చదువు చెప్పించడానికి ఆర్థిక స్తోమత, ఇష్టము లేక ఇంట్లో ఉంచేసేరు ఆ పిల్ల చాల చురుకైనది, తెలి-వైనది. అన్నయ్యచేత ఇంటర్ మీడియేటు పుస్తకాలు కొనిపించుకుని ఇంట్లోనే తనకు తానుగ చదువుకుని ప్రయివేటు అభ్యర్థిగ పరీక్షకు వెళ్ళడానికి యత్నిస్తూంది ఆ అమ్మాయి శ్రద్ధలోను, వివేకంలోను రామారావును పోలుంది

దిగువ మధ్య తరగతికి చెందిన ఆ కుటుంబం ఏ అగచాట్ల పాలవ-కుండా జాగ్రత్తగ గడుపుకు వస్తూంది జనార్ధనయ్య ఆశంతా ఆ రెండో కొడుకు ప్రయోజకుడై, ఆ ఇంటర్ మీడియేటు పూర్తి చేసి ఎక్కడైన ఉద్యోగం సంపాదిస్తే తమంతా గట్టుకు చేరుకోగలమని

(ఇంకా ఉంది)

పిల్లలు వారి మానసిక ప్రవృత్తులు



పిల్లలు - భయం

డాక్టర్ (శ్రీమతి) జయా నాగరాజ
మానసిక వేత్త


"ఆనగనగా ఓ రాజు ఆ రాజు వేటకు వెళ్ళి చాలా దూరం ఓ జింకను తరుముకుంటూ వెళ్ళాడు పాపం ఆ కీకారణ్యంలో దారి తప్పేడు తన జనం అంతా ఎక్కడ వున్నారో తెలియదు చాలా అలసిపోయి ఓ మర్రి చెట్టు క్రింద కూర్చున్నాడు చిమ్మ చీకటి అంతలో "ఆ హ హా " అనే అరుపు ఎక్కడ ఏమిటీ అని చూచే లోపుగానే ప్రక్కనున్న జువ్వి చెట్టు మీద నుంచో బ్రహ్మరాక్షసి క్రిందకు దూకింది జుట్టు విరియబోసుకొని "

యిలా నడుస్తుంటాయి పిల్లల కోసమని వ్రాసిన కథలు మరి వీటినే చాలా చాకచక్యంతో పిల్లలను నిద్ర పుచ్చే సమయాలలో అమ్మలు, అమ్మమ్మలూ నాయనమ్మలూ చెప్పుకుపోతుంటారు పిల్లవాడు కథ వింటూ నిద్రపోయే బదులు "ఆ తర్వాత ?" అంటూ భయంతో, కుతూహలంతో అడుగుతూ ఏవేవో ఆలోచిస్తూ అమ్మ వడిలో జేరుతాడు కథ పూర్తి అవ్వుతుంది "కథ కంచికి నీవు నిద్రకు" అని తట్టుతూ కిమ్మనకుండా వున్న బాబు పడుకున్నాడని వదిలి తమ పనులు చూచుకోడానికి వెళ్ళిపోతారు పెద్దలు కానీ పిల్లవాడు ఆ కథ పరిణామంగా భయంతో నిద్రను కోల్పోయి అటూ యిటూ చూస్తూ ముసుగు క్రింద ముచ్చెమటలతో ముడుచుకొని వున్నాడని ఎవ్వరికీ తెలియదు.

సవతి తల్లి కోపానికి గురైన ధృవుడు తండ్రిచే హింసించబడ్డ ప్రహ్లాదుడు అనాధైన చంద్రహాసుని పాట్లు మరెన్నో పురాణ యితిహాసాలు పేదరాసి పెద్దమ్మల కథలు మాంత్రికునిచే చిలకలాగనో రాయిగానో మార్చబడ్డ రాజ కుమారుల గాథలు బేతాళుడు రాక్షసులు దెయ్యాలు యింకా ఎందరో పిల్లల భావనా ప్రపంచంలో నడయాడుతూ వారి వూహల్లో విహరిస్తూ భయాన్ని కలుగజేస్తారు ఈ కథలను పిల్లలకు పెద్దలు చదివి చెప్పడమో లేక చదవగలిగే వయస్సు రాగానే తామే చదవడమో జరుగుతుంది ఈ కథలలోని దెయ్యాలు భూతాలు రాక్షసులు దొంగలు అందరూ కలసి కట్టుగా రాత్రి పూటనో, వంటరిగా వున్నప్పుడో అదను చూచుకొని పిల్లల మీదకు దాడి చేస్తారు దానితో ఆ బిడ్డ రాత్రి నిద్రపోలేకపోవడం లేక తల్లి దండ్రులున్న గదికి వచ్చి వారితో పడుకోవడం చేస్తారు పిరికితనానికిది నాందీ వాక్యం ఈ కథలే కలలుగా వచ్చి అందులో తామే వున్నట్టు భ్రమించి జెంబేలు పడతారు నిద్రలో కెవ్వున కేకలు వేయడం భయంతో మేలుకోవడం చాలా మంది పిల్లలలో జరుగుతుంది (నైట్ టెర్రర్స్)

భయానకమైన దృశ్యాలు సినిమాలలో కోకొల్లలు చంటి బిడ్డలను చంకనెత్తుకొని సినిమాలకు తయారయ్యే తల్లులు, ఎందరో దొంగలు దోపిళ్ళు పిల్లలను ఎత్తుకుపోయే సంఘటనలు దెబ్బలాటలు పిల్లలు విడిపోవటాలు మొదలుగాగల ఇతివృత్తాలు సినిమాలలో చూడడం అవి ఆ చిన్నారి హృదయాల మీద చిరస్థాయిగా ముద్ర వేయడం జరుగుతుంది ఊహాగానం చక్కగా చేయగల ఆ వయస్సులో చిలవలు పలవలుగా ఆలోచిస్తూ భయపడడం కద్దు నిద్రలో పీడ కలలు (నైట్ మేర్) రావడం, భయంతో లేవడం అనేది కొంత మది పెద్దలలో కూడా జరుగుతుంది చాలా మంది పెద్దలు "నాకు భయం బాబు" అని అంటారు మరిపిల్లల గురించి వేరే చెప్పాలా!

'అనాలోచితంగా కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను త్వరగా నిద్ర పుచ్చాలనే సంకల్పంతో 'అదుగో బూచాడు నీవు నిద్రపోకపోతే ఎత్తుకుపోతాడు " అని తెలియని ఓ భయాన్ని కలిగించడం



పరిపాటి దొంగలు బూచి చీకటి పిచ్చి వాడు బిచ్చగాడు అనే అభూత కల్పనలు చేసి పిల్లలలో భయాన్ని కలుగజేస్తారు పెద్దలు ఆ భయం మనస్సులో గూడు కట్టుకున్న పిల్లల చీకట్లోల కిటికీ నుండి చూచి అక్కడ ఏదో పొంచి వున్నదనే ఊహ కలిగి భయంతో వంటరిగా పడుకోడానికి వప్పుకోరు, రాత్రి కనీసం చీకటి గదు లోనికిగాని, మరుగు దొడ్డలోనికిగాని వెళ్ళరు భయంతో రాత్రి పూట పక్కలో మూత్ర విసర్జ కూడా చేసుకుంటారు తెలియని వాటి గురించి దేవతలు, దెయ్యాలు, చేతబడులు, మొదలైన వాటి గురించి పెద్దలలో కూడా భయమనేది వుంటుంది దీనికంతకీ చిన్ననాటి అనుభవాలే కారణం

భయం అనేది రెండు విధాలు- మొదటిది సహజమైన భయం దీపంబుడ్డి ముట్టుకుంటే కాల తుందని, వేడి వస్తువులు తాకరాదని తేలు కుట్టు తుందని, ముల్లు గుచ్చుకుంటుందని, గొంగ పురుగు దురద పుట్టిస్తుందని యిలాంటివే నిజ జీవితంలో తారసపడే సహజమైన సంఘటన వాటి గురించి భయం (నేచురల్ ఫియర్స్) రెండో అసహజమైన భయం బయటకు వెళ్ళే ముం ఎవ్వరైనా తుమ్మినా, నల్లపిల్లి, విధవరాలు, కట్టె మాసిన బట్టల మూట, ఒంటి బ్రాహ్మణు ఎదురైనా ఏదో కీడు మూడుతుందనే భయం. భయం మూలంగా ఏ పనీ చేయలేకపోవడం భయమే ఒక మానసిక రుగ్మతగా పరిణమించ (ఫోబియా) జరుగుతుంది తరచి చూస్తే దీనికం కూడా చిన్ననాటి అనుభవాలు కారణం అని తెలి మానదు పెద్దలు వీటిగురించి విమర్శించి భయాన్ని పిల్లలలో కలుగజేస్తారు కూడా!

మనలో కొన్ని సాంప్రదాయపరంగా, తరతరాల పాతుకపోయిన మూఢ నమ్మకాల మూలకంగా కు భయమనేది కలుగజేస్తాయి పిల్ల జ్వరమొస్తే "గాలి సోకింద"ని భయంతో కట్టించడం పడకపోతే దాయాదులు "చెడ చేస్తారని "చిల్లంగి" పెడతారని, దేవునకు ముడ కట్టకపోతే దేవుడు ఆగ్రహిస్తాడని అనే భయ సంఘంలో పాతుకుపోయిన మూఢనమ్మకా వీటిని అనసరిస్తారు పెద్దలు వీటినే పరిగ్రహిం పిల్లలు ఇక అది ఎప్పటికీ ఓ చెరగని భయ మనస్సులో నిలిచిపోతుంది అంద (యూనివర్సల్ ఫియర్) 'భయం' అనే పెనుభు మానవ హృదయాలతో చెలగాట లాడుతూ వ ఎందుకూ పనికి రాని పిరికివారిగా తయ చేస్తున్నదీ అంటే అతిశయోక్తి కాదు

4 దీపావళి కథలపోటీలో రూ.650/- బహుమతి పొందిన కథ

గురుస్సాక్షాత్......

దుఃఖేష్వను ద్విగ్నమనా:
సుఖేషు విగత స్పృహ:
వీతరాగ భయక్రోధ:
స్థిత ధీర్ముని రుచ్యతే



చీకట్లు పూర్తిగా విడిపోని ఉషా సమయాన... పల్లె పల్లెంతా ఇంకా నిద్రలోనే జోగుతున్న వేళ... సూర్యుడి కిరణాలు ఇంకా ఆకాశంలోని నక్షత్రాల వెలుగుని కరిగించేయని వేళ... రఘురామయ్యగారి గొంతు-లోంచి గంభీరంగా వెలువడ్డ శ్లోకం శివుడు పూరించిన శంఖంలా వినిపించింది.

ఆ శబ్దానికి గూళ్ళలో ముడుచుకు పడుకున్న-పక్షులు రెక్కలు తపతపలాడించాయి. అరవిచ్చిన మల్లె మొగ్గలు పూర్తిగా విచ్చి పరిమళాల నియ్యా-డానికి ఆయత్తమవసాగాయి.

పాతబడిన పెంకుటింటి శిథిలమైన అరుగు మీద ఆసనం వేసుక్కూర్చొని ఎదురుగా ఉన్న వ్యాస పీఠం మీది భగవద్గీతలోకి గుడ్డి దీపపు వెలుగులో తీక్షణంగా చూస్తూ చదువుతున్నారు రఘురామయ్యగారు

అరుగుకి కిందుగా గోమయంతో అలికిన వాకిట్లో, ఆకాశంలో నక్షత్రాలతో పోటీ పడుతున్నట్లు చుక్కలు పెట్టి ముగ్గుతో ఆ చుక్కల్ని కలప-డానికి వ్యర్థ ప్రయత్నం చేస్తున్నారు పార్వతమ్మ-గారు ఒణుకుతున్న చేతి వేళ్ళు ఆమెకు సహకరించ నంటున్నాయి

ఈ శ్లోకాని కర్థం తెలుసా పార్వతీ?"

ముగ్గువేసే ప్రయత్నాన్ని ఆపేసి చేతికంటిన సున్నాన్ని చీరకొంగుకు తుడుచుకొంటూ... భర్త పక్కనే అరుగుపైన చతికిల బడ్డారు పార్వతమ్మ-గారు

ఎందుకండీ ఆ గుడ్డి వెలుగులో ఆ పుస్తకాన్ని చదవడానికలా వ్యర్థ ప్రయత్నం చేస్తారు?... పుస్తకంలోని శ్లోకాలన్నీ మీకు కంఠస్తమేకదా! హాయిగా కళ్ళు మూసుకుని మనస్సులో ధ్యానించుకో కూడదూ?' ఒణుకుతున్నగొంతుతో అన్నారు పార్వతమ్మగారు

ఆయన పెదవుల మీద శుష్క హాసం మెరిసింది.

శ్లోకానికర్థం తెలుసా అని అడుగుతే ఏమోమో చెప్తున్నావు పార్వతీ సరే చెప్తా విను "సుఖము, దు ఖము, భయము వీటన్నింటిని సమానంగా స్వీక-రించిన వాడే స్థిత ప్రజ్ఞుడు" అని అర్థం"

మనసులో ఏ దు ఖాలు లేనట్లు ఎందుకండీ ఆ శుష్క వేదాంతపు కబుర్లు? ఇంత ఆప్యాయంగా ఆ వ్యాసపీఠం మీద ఆ భగవద్గీత పెట్టి చదువు-కొంటున్నారు కదా? రేపీ వాటికి ఆ వ్యాస పీఠమూ ఉండదు ఆ భగవద్గీతా ఉండదు అసలీ ఇంట్లోనే మనం ఉండమనీ తెలిసీ అంత నిబ్బరంగా ఎలా ఉండగల్గు తున్నారండీ? దుఃఖంతో గొంతు పూడుకు పోతుండగా మరి మాట్లాడ లేనట్లు-చటుక్కున అరుగుమించి లేచి గబగబా ఇంట్లోకి నడిచారు పార్వతమ్మగారు

దీర్ఘంగా నిట్టూర్చారు రఘురామయ్యగారు

నిజమే భార్య చెప్పినట్లు ఆ భగవద్గీతలోని ప్రతిశ్లోకం తనకి కంటస్తమే అయినా తెల్లవారు జామునే ఆ వ్యాస పీఠం మీద ఆ పుస్తకాన్నుంచి చదవడంలోనే తనకదే తృప్తి అదో ప్రశాంతత

గుడ్డి దీపపు వెలుగులో అక్షరాలు కనబడక పోయినా... అలవాటుగా తన నోట్లోంచి శ్లోకాలొ చ్చే-స్తున్నా... ఆ పుస్తకంలోకే చూసి చదువుతున్న పవిత్రమైన భావన!

భారంగా లేచి ఇంట్లో నడిచారు

వ్యాసపీఠాన్ని మడిచేసి భగవద్గీతతో బాటు గూట్లో పెట్టేయ బోతుంటే చెయ్యి సన్నగా వణికింది. హృదయం భారంగా అయింది

గంధంతో చేసిన ఆ వ్యాస పీఠాన్నించి సుగంధపు పరిమళాలు అలలు అలలుగా తేలివస్తునాయి ఎన్నాళ్ళగానో ఈ పరిమళాలు తనకు హాయినిస్తు-న్నాయి ఆత్మబలాన్నిస్తున్నాయి కాని రేప-ట్నుంచి ?

వ్యాసపీఠాన్ని గూట్లో పెట్టేయకుండానే గుండెల కదుముకొని పక్కనే ఉన్న కుర్చీలో చతికిలబడ్డారు

గంధపు పరిమళాల్లోంచి ఏవేవో స్మృతులు తెరలు తెరలుగా మనస్సులో కదులుతున్నాయి

* * *

పరీక్ష హాలు నిశ్శబ్దంగా ఉంది

అందుక్కారణం ఆ రోజు హాలుకు రఘు-రామయ్యగారు వాచరుగా రావడమే? కాపీలు తెచ్చు-కొన్న విద్యార్థుల మొహాలు నిరాశతో వెల వెలా



బోతుంటే కష్టపడి చదివి వచ్చిన విద్యార్థుల మొహాలు ఉత్సాహంతో కళకళ్లాడుతున్నాయి

అక్రమంగా ప్రవర్తించే విద్యార్థుల పాలిట సింహస్వప్నం ఆయన

అందుకే కొందరి మొహంలో ఆ భయం కొందరి మొహంలో ఆ ఆనందం? కాని ఏ భయమూ, ఏ ఆనందమూ వ్యక్తంకాని మొహంతో కూర్చొన్న విద్యార్థి ఒక్కడే? అతనే శేషగిరి ఆ ఊరి ప్రెసిడెంటు కొడుకు అరగంట గడిచింది కుడి చేత్తో ఎడం బుజం మీద గోక్కుంటున్నట్టు నటించి అతి తెలివిగా చొక్కా చేతి మడతల్లోంచి ఒక స్లిప్పులాగి ఆన్సరు షీటుకింద దాచేశాడు శేషగిరి

అది రఘు రామయ్యగారి కంట పడనే పడింది

గబ గబా నడిచి శేషగిరి టేబుల్ దగ్గరికొచ్చారు

"ఆన్సర్ షీట్ కింద ఏమిటి దాచావ్?" గద్దిస్తున్నట్టు అడిగారు

"ఏమీ లేదు సార్!" తలెగరేస్తూ అన్నాడు

"ఏమీ లేదూ? నన్నే మోసం చేద్దామని చూస్తావా! ఫస్ట్ స్టాండప్! నన్ను చెక్ చేయని "

రఘురామయ్యగారు ఆన్సర్‌షీటు తీసి చూశారు. దానికింద దొరికింది స్లిప్పు ఆ తర్వాత చొక్కా మడతలు, ఫాంట్ మడతల్లో చెక్ చేయించారు మరిన్ని స్లిప్పులు దొరికాయి

హాల్లో విద్యార్థులందరూ కళ్లప్పగించి చూస్తున్నారు వాళ్లందరికీ మాస్టారు సంగతి తెలుసు ! అలాగే రౌడీగా పేరువడ్డ శేషగిరి సంగతీ తెలుసు . ఆ చుట్టు ప్రక్కల పది ఊళ్లకీ ధనవంతుడని పేరు తెచ్చుకుని మంత్రులని సైతం కొనగలిగేటంత పలుకుబడున్న శేషగిరి తండ్రి వీర్రాజు గురించి కూడా తెలుసు

"మాష్టారూ! మర్యాదగా ఆ స్లిప్పులిచ్చేయండి. ఇలా స్లిప్పులు తెచ్చుకోడం నాకు కొత్తకాదు మహా మహా వాళ్లే నన్ను పట్టుతకాదు మహా

"గురుస్సాక్షాత్......"

మహా వాళ్లే నన్ను పట్టుకోలేక ఒదిలేశారు " నిప్పులు కక్కుతున్నట్టు చూస్తూ అన్నాడు శేషగిరి

"నాయనా శేషగిరి కాపీకొట్టడం నీకు కొత్త కాక పోయినా నా కళ్ల ముందర ఓ విద్యార్థి కాపీ కొట్టడం నాకు కొత్తే! అది పాతబడనీయకుండా చూసుకోవడం నా విధి!, శాంతంగా నైనా ఖచ్చితంగా అన్నారు మాష్టారు

"ఫలితాలకు మీరు విచారించ వలసి ఉంటుంది " తలెగరేస్తూ అన్నాడు శేషగిరి

"నాయనా ఫలితాల గురించి నా డ్యూటీని నేను నిర్లక్ష్యం చేయను కమాన్! బయటకు పద!" కఠినంగా అన్నారాయన అప్పటికప్పుడు ఆన్సర్‌షీట్ మీద రిమార్క్ రాసి సంతకం పెట్టేసి పై అధికారికి రిపోర్ట్ చేశారు

ఫలితం శేషగిరికి పరీక్షల నించి ఒక సంవత్సరం డిబార్? రఘురామయ్యగారికి కాకులు దూరని కారడివి. చీమలు దూరని చిట్టడివి లాంటి అడివి ప్రాంతానికి బదిలీ!

మాస్టారు ట్రాన్సురయి వెళ్లిపోతున్నప్పుడు ఇచ్చిన పార్టీకి పాఠశాలపాఠశాలంతా హాజరయింది ! ఒక్క శేషగిరి తప్ప!

అందరి ఉపాధ్యాయుల హృదయాలూ భారంగా మూలిగాయి

అందరి విద్యార్థుల హృదయాలూ దుఃఖంతో మూగబోయాయి

మైకు ముందుకొచ్చి ఒక్కొక్క విద్యార్థీ కన్నీటితో తన ఆవేదనని విన్నవించు కొంటుంటే ఆ చిన్నారి హృదయాల్లోని తనపట్ల ఆరాధనకి ఆయన కళ్ళు చెమ్మగిల్లాయి

ఆఖరుగా విద్యార్థులందరూ తమ భక్తిని ప్రకటించుకొనే చిన్నారి కానుక అంటూ గంధపు చెక్కతో చెక్కిన వ్యాసపీఠాన్నీ భగవద్గీత తన చేతుల్లో పెట్టారు ఆప్యాయంగా ఆ బహుమతి నందుకొన్నారు అప్పట్నించి ఎన్ని ఊర్లు తిరిగినా ఎన్ని పాఠశాలలు మారినా తనతోబాటే తిరిగాయా భగవద్గీతా, వ్యాసపీఠమూనూ! ప్రతి ఊర్లోనూ ఓ ప్రెసిడెంటో, మునసబో, కర్ణమో ఉండక తప్పదు వాళ్ల పలుకుబడికీ, ధనానికీ తన వ్యక్తిత్వాన్ని అమ్ముకోలేని దృఢ చిత్తం ఆయనది



ఫలితం? దొర్లుకొంటూ పోయే బంతిలాగయింది ఆయన జీవితం దొర్లిదొర్లి బంతి ఆగిపోయినట్టు ఊర్లు తిరిగి తిరిగి ఆర్థికంగానూ శారీరకంగానూ ఎంతో చితికి పోయారు ఉన్న ఒక్క కొడుకుని బీకాం దాక చదివించారు ఆ తర్వాత సి యె చదువుతానంటే ఉన్న కాస్తంత పొలమూ అమ్మేసి చదివించారు అంతేకాక ఆ చిన్న ఇంటినీ, ఉన్న కాసిని నగలనూ తాకట్టు పెట్టి ఎన్నో అప్పులు ఆ అప్పులే కాక ప్రామిసరీ నోట్ల మీద ఎన్నో చిన్నచిన్న అప్పులు! ఎంత చితికి పోయినా మా కొడుకు సరస్వతీదేవి చేతుల్లో ఓడిపోలేదన్న గర్వం వాళ్లిద్దరిదీ! వాడిని చూసుకొనే ఎంతో ఆశతో బతుకీడ్చుకొంటున్నారు

కాని కాని

ఆయన కుర్చీలోంచి భారంగా లేచి గుండెలకు హత్తుకొని ఉన్న వ్యాస పీఠానీ భగవద్గీతనీ గూట్లో ఉంచేయబోయారు రెండు వెచ్చటి కన్నీటి బొట్లు గంధపు చెక్క మీద పడి ఇంకిపోయాయి

గూట్లో మూలకి కనిపించింది అప్పటికి ఎన్నోసార్లు చదివినదే అయినా మళ్లా చేతిలోకి తీసుకొన్నారు ఆ ఉత్తరాన్ని

"మహారాజశ్రీ నాన్నగారికి,

అనేక నమస్కారములు మీరు వ్రాసిన ఉత్తరం అందింది రిటైర్ అయ్యాక ఉన్న ఆ కాసింత పొలమూ, ఇల్లూ అయినకాడికి అమ్మేసి నా దగ్గరికి వచ్చేయమంటే 'పుట్టి పెరిగిన పల్లె సిటీ లైఫు పడదు ' అంటూ ఏవేవో సెంటిమెంట్లు పెట్టుకొన్నారు చూశారా ఇప్పుడేమయింది? ఫలానా రోజులోపున అప్పులన్నీ తీర్చేయకపోతే ఇంట్లోని వస్తువులన్నీ వేలం వేస్తారని వ్రాశారు నాన్నా! ఏ ప్రావిడెంటు ఫండు లోనో తీసుకొని ఆ పదివేల రూపాయలూ నేను పంపించగలను కాని దానివల్ల ఏమిటి లాభం? ఎప్పుడో తాతలకాలం నాటి ఆ చెక్క కుర్చీలూ, మంచాలూ, బీరువాలూ ఇప్పుడు ఏం చేసుకొంటాం? పోనీ అమ్మేద్దామన్నా కనీసం చెక్క ఖరీదు కూడా రాదు! అంతకంటే ఆ వేలంలో తీర్చగల్గినన్ని అప్పులు తీర్చేసి, ఐ పి పెట్టి నా దగ్గరికొచ్చేస్తే అందరం ఇక్కడే హాయిగా ఉండొచ్చు మనకి తెలిసిన వాళ్లెవరూ ఇక్కడ లేరు కాబట్టి అవమానం అయిపోతుందని బాధపడిపోనక్కర్లేదు మీ కోడలు కూడా అలాగే చెప్పమంది అందువలన మీరు అర్జంటుగా పంపమన్న డబ్బు పంపలేకపోతున్నందుకు క్షమించండి " మీ రఘు

ఆయన పెదవుల మీద చేదు చిరునవ్వు మొలిచింది ఆర్థిక శాస్త్రం చదివించినందుకు పక్కా లాభ నష్టాల బాణీలో కాక వాడు మరోలా ఎలా ఆలోచించగలడు!

ఆ మంచాలూ కుర్చీలూ బీరువాలూ వీటన్నిటిలో ఉన్నది కేవలం కొయ్య ముక్కలే కాదనీ తరతరాల ఆప్యాయతా, అనురాగం ఆత్మీయతా అవన్నీ ఈ ఇంట్లోని ప్రతి వస్తువులోనూ పెనవేసుకొని ఉన్నాయని వాడికెలా తెలుస్తుంది?

భారంగా నిట్టూర్చారు!

ఇందాక పార్వతికి అన్నీ చెప్పి తను చేస్తున్నదేమిటి? ప్రాణం లేని వస్తువులు పోతున్నాయని దుఃఖిస్తున్నాడు! కడుపు చించుకొని రక్తం పంచుకొని పుట్టిన కొడుకే పరాయి వాడయిపోయినప్పుడు జీవం లేని వస్తువులు గురించి తను బాధపడడమేమిటి? ఒద్దొద్దు తను దుఃఖపడితే పార్వతి మరింత బెంబేలు పడిపోతుంది

సూర్యుడు కరకరా పైకొచ్చేశాడు ఆ తర్వాత నడినెత్తికెక్కి నిప్పులు కురిపించాడు అలిసిపోయి ఎర్రబడిన మొహంతో పడమట కుంగిపోబోతున్న వేళ ఆ ఇంట్లోకి అడుగు పెట్టారు వేలం మనుష్యులు ఓ ఇద్దరు ఇంట్లోని సామాన్లన్నీ వీధిలోకి చేరేస్తుంటే మరో ఇద్దరు ఓ లిస్టులా కాగితం మీద రాసుకొంటున్నారు

ఊళ్లోంచి ఒక్కొక్కరూ వచ్చి వీధరుగు కిందికి చేరుతున్నారు తమతోటి ఉపాధ్యాయులూ వ్యాపారస్థులూ వ్యవసాయదారులూ ఎందరో!

కొందరి మొహంలో సానుభూతి కొందరి మొహంలో వెటకారం కొందరి మొహంలో ఆనందం కొందరి మొహంలో ఆవేదన వస్తువులన్నీ వీదిలోకి తరలిస్తుంటే అవన్నీ ఎవరివో వస్తువులయినట్లు నిర్లిప్తంగా చూస్తూ కూర్చొన్నారు మాస్టారు

పార్వతమ్మగారు మాత్రం ఎర్రబడిన కళ్లని మాటిమాటికీ ఒత్తుకోడం మానలేదు

రాఘురామయ్యగారి కళ్లు వీధరుగు కింద కూర్చొన్న వారందరినీ పరికించి చూశాయి

తెలిసినవాళ్లూ తెలియనివాళ్లూ ఎందరో!

అలా తిరిగి తిరిగి ఆయన కళ్లు ఒకచోట టక్కున ఆగిపోయాయి అతను శేషగిరి!

మళ్లా రమారమి పదేళ్ల తర్వాత చూస్తున్నాడు! ఖరీదైన బట్టల్లో చేతికి నాలుగు ఉంగరాల్తో మెరిసిపోతున్నాడు శేషగిరి ప్రక్కనే అతని స్నేహితుడు సీతాపతి దూరంగా శేషగిరి తండ్రి

ఎస్సెల్సీ పరీక్షలోంచి డిబారయ్యాక చదువు మానేసి వ్యవసాయంలోకి దిగిపోయాడనీ ఏవేవో ఆధునిక పద్ధతులూ అవీ ఉపయోగించి బాగా డబ్బు సంపాదించాడనీ విన్నారు

శేషగిరీ అతని స్నేహితుడూ ఏదో చిన్నగా చెప్పుకొంటూ నవ్వుకొంటున్నారు

ఏం చెప్పుకొని నవ్వుకొంటున్నారు? బహుశః ఇప్పటి తన హీన స్థితి గురించి అయి ఉంటుంది

ఎందుకో తలెత్తిన శేషగిరి మాస్టారిని చూడగానే గబుక్కున కళ్లు దించేసుకొన్నాడు. ఆప్యాయతా, అవమానం కలిసిన ఏదో భావం ఆయన మనస్సుని కలుక్కుమనిపించింది

"అయ్యలారా! అమ్మలారా! నిశ్శబ్దంగా ఉండండి! వేలం మొదలవబోతోంది" వేలం పాడేవాడి ప్రకటనతో అంతా నిశ్శబ్దమైపోయింది

"అయ్యా ఇప్పుడి చెక్క కుర్చీతో పాట మొదలిడతాను ప్రభుత్వం వారి పాట,

'ఒక్క నిమిషం నా మాట వినండి ముందు చిన్న చిన్న వస్తువులతో మొదలిడితే బాగుంటుందేమో! అదుగో వ్యాస పీఠం ఉంది కదా దానితో మొదలెట్టండి బాగుంటుంది' శేషగిరి కంఠం ఖంగుమంది దెబ్బ తిన్నట్లు తలెత్తి శేషగిరివైపు చూశారు మాస్టారు అవును మరి! పగ తీర్చుకోడం మానవ లక్షణం! అలా తీర్చుకోకపోతేనే ఆశ్చర్యపోవాలి!

శేషగిరి తండ్రి వీర్రాజు మీసం మెలేస్తూ కొంటెగా రఘురామయ్యగారి వైపు చూస్తూ నవ్వి కొడుకువైపు మెచ్చికోలుగా చూశాడు

సరే అయితే వ్యాస పీఠంతోనే మొదలెడతాను ప్రభుత్వం వారి పాట పది రూపాయలు

పది రూపాయలు! లక్షల విలువ చేసే అభిమానం ఆప్యాయతల ఖరీదు పది రూపాయలు!

వంద రూపాయలు అన్నాడు శేషగిరి స్నేహితుడి వైపు చూసి నవ్వుతూ కొడుకువైపు కోపంగా చూడబోయి అవున్లే మన హోదాకి తగ్గట్లుగా పాడాలి కదా! అన్నట్లు తల తిప్పేశాడు వీర్రాజు

ఐదువందల రూపాయలు అన్నాడు శేషగిరి స్నేహితుడు సీతాపతి తను విన్నది తప్పేమోనన్నట్లు రఘురామయ్యగారూ వీర్రాజూ కూడా ఒక్కసారే అతని వైపు చూశారు

వెయ్యి రూపాయలు! శేషగిరి తాపీగా అన్నాడు

వీర్రాజు కళ్ళు కోపంతో ఎర్రబడ్డాయి కొడుకువైపు నిప్పులు కక్కుతూ చూశాడు

అయిదువేలు సీతాపతి అందుకొన్నాడు

పది వేలు శేషగిరి గొంతు ఖంగుమంది

కోపంతో చరాలున లేచి ఏదో అనబోయాడు వీర్రాజు

నువ్వు కూర్చో నాన్నా విసురుగా అన్నాడు శేషగిరి

వేలానికి హాజరయిన వాళ్లందరి కళ్ళూ ఆశ్చర్యంతో వెడల్పయ్యాయి

ఒకటవ పాట పదివేలు రెండవ పాట పదివేలు మూడవపాట పదివేలు

కలలోలా చూస్తూ ఉండిపోయారు రఘు రామయ్యగారు

అయోమయంలో పడిపోయాడు వేలం పా మనిషి!

ఇంత చిన్న వస్తువుకి పదివేలు పలకడమా? త

జీవితంలోనే చూడలేదింతవరకూ!

మొదటి వస్తువు పాటకే అప్పంతా తీరిపోయింది! రూలు ప్రకారం మిగతా వస్తువులు వేలం వేయవలసిన పనిలేదు!

సూది వేస్తే వినిపించేంత నిశ్శబ్దం అలుముకొంది

వీర్రాజు గబుక్కున లేచి పెద్ద పెద్ద అంగలు వేసుకొంటూ వెళ్ళిపోయాడు "అయ్యల్లారా ఈ ఒక్కపాటతోనే రఘురామయ్యగారి అప్పంతా తీరిపోయిందున ఇంతటితో ఈ వేలం ఆపేయడమయింది అప్పులున్న వారు తమ తమ ప్రో నోట్లతో ప్రభుత్వ కార్యాలయానికొస్తే తమ తమ సొమ్ము ఇచ్చేయబడుతుంది "

వేలం పాడే వాడి గొంతు ఖంగుమంది

అందరూ గోలగోలగా లేచి ఒకరితో ఒకరు ఏదో ంతగా చెప్పుకొంటూ తమ తమ ఇళ్ళవైపు నడవగారు

శేషగిరి లేచి వేలం పాటగాడి వైపు నడిచి బ్యాగుంచి సరికొత్త నోట్ల కట్ట తీసి అతనికందించి తని చేతులోంచి వ్యాస పీఠాన్ని అందుకొన్నాడు షగిరి పెదవుల మీద కనీ కనిపించని ఓ చిర్నవ్వు! ందుకో?

"చూడు నువ్వు ఎన్నో ఏళ్ళు చెమటోడ్చి సంపాంచిన అభిమానాన్ని నేను ఒక్క నిమిషంలో కొనేనన్నా?"

"ఆనాడు పరీక్ష హాల్లోంచి నన్ను డిబార్ చేసి వమానం చేశావ్! ఇప్పుడు దానికి ప్రతీకారం ఎలా ర్చుకొన్నానో చూడు!" అనా?

"నువ్వు నన్ను డిబార్ చేయించినంత మాత్రాన కేం పోయింది? హాయిగా నాలుగు చేతులా ంపాదిస్తున్నాను కానీ అనుభవించింది నువ్వే! నా? సందేహంతో సతమతమైపోతున్నారు రఘుమయ్యగారు


"మాస్టారూ!" నెమ్మదిగా మృదువుగా వినిపించిన లుపు విని ఉలిక్కిపడ్డారు

ఎదురుగా శేషగిరి! రెండు చేతుల్లో వ్యాస పీఠాన్ని ో అపురూపమైన వస్తువుని పట్టుకొన్నట్టు ్నకొని

"మాస్టారూ! ఆనాడు విద్యార్థులంతా కలిసి భక్తిగా కో కానుక సమర్పిస్తున్నప్పుడు వాళ్ళలో నేను ప అందుకే ఈనాడు నేను నా చేతుల్తో ఇచ్చే ఈ న్న కానుక స్వీకరించండి మాస్టారూ!"

మాటలు రానట్టు చేతులు ముందుకైనా చకుండా అచేతనంగా చూస్తూ ఉండిపోయారు స్టారు

"అలా ఆశ్చర్యంగా చూస్తారేమిటి మాస్టారూ! మీ ఖరుగా నిల్చొన్నది ఒకప్పటి ఆ పొగరుమోతు ్గిరేనా! అనా? ఏడాది క్రిందటి వరకూ ఒకప్పటి ఆ ్గిరినే మాస్టారూ కానీ ఏడాది క్రితం నా



"గురుస్సాక్షాత్......"

చిన్నారి పాపను మృత్యువు పొట్టన పెట్టుకొన్నాక నాలోని అప్పటి శేషగిరి చచ్చిపోయాడు మాస్టారూ"

ఉలిక్కిపడ్డారు మాస్టారు

"ఏమిటీ నీ కూతురు పోయిందా! ఆమధ్యనెప్పుడో నీకు పెళ్ళయిందనీ, ఏడాది తిరక్కుండానే చక్కటి కూతురు పుట్టిందని ఎవరో చెప్పగా విన్నాను అంతలోనే ఇలా" అర్థోక్తిలో ఆపేశారు

"అవును మాస్టారూ నా కూతురు ఎలా పోయిందో తెలుసా ఓ చేతకాని డాక్టరు చేసిన తెలిసీ తెలియని వైద్యం వలన ఆ డాక్టరెవరో తెలుసా మాస్టారూ ఇందాక వేలంపాట పాడిన సీతాపతే "


"ఏమిటీ సీతాపతి ఎం బీ బి ఎస్ చదివాడా? ఆశ్చర్యంగా అడిగారు

అవును మాస్టారూ! నేను పరీక్ష రాస్తున్నప్పుడే ఆదే సమయంలో ఇంకో హాల్లో కూర్చొని హాయిగా కాపీ కొట్టి పాసయిపోయాడు వెంటనే డొనేషన్ కట్టి ఎం బీ బి ఎస్ లో చేరిపోయాడు ఆనాడు నేను పట్టుబడకపోతే నేను అదే స్థితిలో ఉండేవాడినని అనుకొంటుంటే నా హృదయం భగ్గుమనేది! మీ మీద కోపం రెట్టింపయేది ఒకసారి డిబారయ్యాక మరి చదవబుద్ధి పుట్టలేదు వ్యవసాయంలోకి దిగిపోయాను సిటీలో సీతాపతి ఆడుతూ, పాడుతూ చదువుతూ అప్పుడప్పుడు సెలవులకి మా ఇంటికి వచ్చేవాడు మూడేళ్ళ క్రితం నాకు పెళ్ళయింది ఏడాది తిరిగేసరికల్లా చిన్నారి పాప వచ్చేసింది ఎంత ముద్దుగా ఉండేదో! ఒకసారి ఏదో పని మీద నేను ఊరికెళ్ళాను పాపకి బాగా జబ్బు చేసింది నా స్నేహితుడు కదా బాగా వైద్యం చేస్తాడన్న నమ్మకంతో సిటీలో ఏదో గవర్నమెంట్ ఆస్పత్రిలో పని చేస్తున్న సీతాపతికి కబురు పెట్టింది నా భార్య బహుశః నేనే ఊళ్ళో ఉంటే ఆ పని చేసేవాడిని కాదేమో తెలిసీ తెలియని పరిజ్ఞానంతో ముందుగా పరీక్షించకుండానే ఎక్కువ డోసులో పెన్సిలిన్ ఇంజక్షనిచ్చేశాడు! ఫలితం! నా కూతురు నాకు కాకుండా పోయింది! అప్పుడు తెలిసింది మాస్టారూ! నిర్లక్ష్యానికీ, అజ్ఞానానికీ ఫలితం ఎలా ఉంటుందో! కాపీ కొట్టి పాసయిపోయి నిర్లక్ష్యంగా చదివేసి తెలిసీ తెలియని జ్ఞానం సంపాదించేసుకొన్న సీతాపతిలాంటి వారివల్ల ఎంతమంది అటువంటి పాపలు బలవుతున్నారో! ఎన్ని బిల్డింగులు కూలిపోతున్నాయో ఎన్ని రైళ్ళు తిరగబడుతున్నాయో మాస్టారూ! సీతాపతి మీద మొదట ఉవ్వెత్తున కోపమొచ్చింది కాని తర్వాత ఆలోచించుకొంటే అనిపించింది ఆనాడు కాపీ కొట్టి పాసయి ఉంటే నేనూ సీతాపతిలాగే చేసి ఉండేవాడినేమోనని! అందుకే మాస్టారూ కొన్నాళ్ళ క్రితం మా నాన్న ఇలా మీ అప్పుల గురించి, వేలం గురించీ, ఉత్తరం రాయగానే నిశ్చయించుకొన్నాను నన్నో హంతకుడిని చెయ్యకుండానే కాపాడిన మీకో చిన్న కానుక సమర్పించుకోవాలని!

తీసుకోండి మాస్టారూ ఒద్దనకండి "

శేషగిరి తన చేతిలో వ్యాస పీఠాన్ని కళ్ళకద్దుకొని మాస్టారి చేతిలో ఉంచి, వంగి ఆయన కాళ్ళకి నమస్కరించాడు ఆ క్షణం ఆయనకి తన బీదరికం కాని బీదరికాన్ని చూసి వెక్కిరించిన సంఘంగాని . తన స్వార్థం తాను చూసుకొన్న కొడుకు కాని గుర్తు రాలేదు!

రెండు కన్నీటి బొట్లు ఆశీర్వదిస్తున్నట్టు శేషగిరి తలమీద పడ్డాయి మరో రెండు కన్నీటి బొట్లు గంధపు చెక్క మీద పడి ఇంకిపోగా . తడిసిన ఆ గంధపు చెక్క మరింత ఎక్కువగా పరిమళాల్ని వెదజల్లింది! □


ఖచ్చితంగా గ్రోమోర్
ఎరువులే కొనండి
ఇది గ్రోమోర్ గుర్తు
GROMOR
PHOSPHATE
28-28-0
GROMOR
N-P-K
14-35-14
గ్రోమోర్
28-28-0
గ్రోమోర్
14-35-14
చేనుకు చేవ, రైతుకు రొక్కం – గ్రోమోర్
FDS CFL 783 TEL

సినిమా



సంపూర్ణ ప్రేమాయణంలో [illegible] శోభన్‌బాబు

తెలుగులో తొలిసారిగా మరమనుషులు 'దొంగలుబాబోయ్ దొంగలు' చిత్రంలో

ధూండికి ప్రేక్షకుల నాడి బాగా తెలుసు చలనచిత్ర నిర్మాణంలో నూతన ఒరవడిని సృష్టించడంలో తనకు తానే సాటి అనిపించుకున్న వ్యక్తి ఆయన యూనిట్ ఏది చేసినా అందులో కొత్తదనం ఉంటుంది తెలుగులో ఓం ప్రథంగా ఒకేషెడ్యూల్‌లో ఒక చిత్రాన్ని పూర్తి చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది ఆ చిత్రం రక్తసంబంధం ఇదేమిటి మరీ విడ్డూరంగా ఉంది' మధ్యలో గేప్ లేకుండా ఒకే వూపున చిత్రాన్ని ముగించడమేమిటి? అంటూ ఆ రోజుల్లో ముక్కు మీద వేలు వేసుకున్నవారు లేక పోలేదు ఆ చిత్రం హిట్ అవడంతో వాళ్లంతా మరింత చకితులయ్యారు అలాగే ఇటీవల వాహినీ స్టూడియోలో ఉన్న అన్ని ఫ్లోర్‌లూ త్రిమూర్తి అండ్ శశిరేఖా ఫిలింస్ వారి దొంగలు బాబోయ్ దొంగలు చిత్రం కోసం బుక్ చేయబడ్డాయన్న వార్త సినీ రంగంలో సంచలనం కలిగించింది ఒక సెట్‌లో షూటింగ్ మరో ఫ్లోర్‌లో బ్రహ్మాండమైన సెట్ నిర్మాణం ఇంకో సెట్‌లో నేత్ర పర్వ మొనర్చే రంగుల అలంకరణ ముగ్గులను గావించే మరో సెట్‌లో కృష్ణ రాధలపై జంట పాటను సరికొత్త పంథాలో చిత్రీకరించడానికి రెండు లక్షలకు పైగా అయిందని ఈ చిత్ర కథకుడు సమర్పకుడు ధూండీ తెలియ జేయడంలో అత్యుక్తి ఏమీలేదనిపించింది రాముడు కృష్ణుడుగా కృష్ణ రెండు విలక్షణమైన పాత్రలను పోషిస్తున్నారు రాముడు ఎలెక్ట్రానిక్ జీనియస్ ఇతను రోబోట్స్ (మర మనుషుల)ను ఒక విచిత్రమైన కారును తయారు చేస్తాడు (ఈ కారును రూపొందించడానికి రెండు లక్షలకు పైగా అయిందని ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎం జయదేవ్ తెలిపారు) ఈ కారు రక రకాల డిజైన్లలో తయారైన 18 మర మనుషులు రాముడ్ని అడుగడుగునా దుష్టుల నుండి తప్పిస్తుంటాయి ఈ చిత్రాన్ని హాలివుడ్ చిత్రా స్థాయిలో నిర్మించడానికి డైరెక్టర్ కె ఎస్ ఆర్ దాస్ నిర్మాతలు పి బాబ్జీ జి సాంబశివరావులు తీసుకుంటున్న శ్రద్ధ ఇంతా అంతా కాదు కృష్ణ రాధ సత్యనారాయణ అంజలీదేవి ప్రభాకరరెడ్డి పద్మనాభం మిక్కిలినేని కాకినాడ శ్యామల హరిబాబు మాడా జయమోహన్ కె విజయ మమత అన్నపూర్ణ హేమసుందర్ కె కె శర్మ మాస్టర్ శ్రీకాంత్ పాత్రధారులు సత్యానంద్ సంభాషణలు సత్యం సంగీతం పుష్పాల గోపీకృష్ణ ఛాయ బండ్రెడ్డినరసింహా రావు సహదర్శకత్వం నాగరాజు శిల్పం డి వెంకటరత్నం కూర్పుతో ఈ చిత్రానికి ప్రతిభావంతంగా దర్శకత్వం నెరపే కె ఎస్ దాస్ సెప్టెంబర్ 20నుంచి అక్టోబర్ 5 వరకు ఊటిలోనూ మద్రాస్‌లోనూ మూడవ షెడ్యూల్‌ను ముగించాం అన్నారు


మిస్టర్ ఎక్స్

సోషియో సైంటిఫిక్ ఫాంటసీ చిత్రం అన్నారు ఎం రోసిరాజు ఈయన దర్శకత్వంలో బానోజీరావు అనంతకృష్ణ నిర్మించే మిస్టర్ ఎక్స్ చిత్రానికి



దొంగలు బాబోయ్ దొంగలు

ఒకమారు ఉపయోగించారంటే బిజ్ మీరు మరిమరి కొనే పని వుండదు ఇహ మీకు.



ఎందుకంటూరా?

సూపర్ బిజ్‌లోని ప్రత్యేకమైన ఫార్ములా అదనంగా శక్తివంతమైన ఒక డిటర్జెంట్ కల్గి వున్నది. ఇది జిడ్డు-జిగట, మచ్చలు-మరకలు, మురికి-మైలను చిటికెలో తొలగించేస్తుంది. తళతళలాడే మెరుపు ఇస్తుంది. మరి అందులోనే వుంది—సాధారణ తోమే పౌడర్లలో లేని సూపర్ బిజ్ ఉత్కృష్టత. సూపర్ బిజ్‌లోని ప్రత్యేకమైన డిటర్జెంట్ త్వరగా నురుగు నిస్తుంది. కనుక మీరు త్వరగా, చక్కగా శుభ్రం చేసుకోగలరు. అందుకే ఎంతో ఎక్కువ జిడ్డు అయినవి ఏవి శుభ్రం చేయాలన్నా సరే, చౌక తోమే పౌడర్ల కన్నా దీనిని ఎంతో తక్కువగా ఉపయోగించుకోవచ్చు.

అందుచేతే మీరు బిజ్ వాడి నిజంగా ఎంతో ఆదా చేసుకోవచ్చు.

మేము చెప్పాముగా మరి....ఒకమారు ఉపయోగించారంటే బిజ్ మీరు మరి మరి కొనే పని వుండదు ఇహ మీకు. ఎందుకంటే....

కాస్త బిజ్ ఎంతో ఎక్కువ తోముతుంది.



గోద్రెజ్ ఉత్పాదన

CASGS.16

సీరియల్

దేదీప్య

కంచుమర్తి వెంకటేశ్వర రావు

సంవత్సరం గుండెపోటు వచ్చి నాన్న చనిపోయారు. నాన్న పోయిన నాలుగు ంకు అమ్మ బెంగతో మంచం ఎక్కి నాన్నను కుంది. నన్ను, తమ్ముడును ఈ లోకంలో ంరిగాళ్ళను చేసి అమ్మా, నాన్న పోయారు. ్ళ పోయిన తర్వాత నన్ను అసహ్యంచుకునే ం ఎక్కువయ్యారు.

చిన్నాన్న, పిన్ని మా బాధ్యత తీసుకున్నారు. పింపకంలో ఏదో వెలితి స్పష్టంగా కనిపిం మా పొలాలన్ని చిన్నాన్న తన పేర ఖుంచుకున్నాడు. అదేమిటని అడిగాను.

''నువ్వు ఈవేళో రేపో అత్తవారింటికి పోతావు తమ్ముడు చిన్నవాడు వాడు ్యింతర్వాత అప్పజెప్తాను.'' అన్నాడు

నేను మరి మాట్లాడలేదు.

రోజులు గడుస్తున్నాయి.

బియ్యే ప్రైవేటుగా కట్టాను

ఎగ్జామ్స్ వ్రాయడానికి పట్నం వెళ్ళాలి.

ఫస్టియర్ ఎగ్జామ్స్‌కు వెళ్ళాను.

పరీక్ష అయింతర్వాత మామయ్యగారింటికి బుదేరాను, ఇంతవరకూ వచ్చింతర్వాత ఃకుండా వెళ్ళితే బాగుండదని. అయితే ప్రక్క ఆలోచన... పిలువకుండా అత్తవా కి వెళుతున్నానని... ఏమనుకుంటారోనని ిరి చూడ్డానికి వెళుతున్నాను...అంతేకదా.

నేను సమర్ధించుకున్నాను

బయట మామయ్య కూర్చుని ఉన్నారు.

''రా .. సరళా!.. ఏంవోయ్. కోడలు ంది.''

అత్తయ్యను పిలిచారు.

అత్తయ్య నన్ను ప్రేమగా పలుకరిస్తుం కున్నాను. నేను వచ్చినందుకు ఆమె ిషిస్తుందనుకున్నాను. కానీ. . అలా జరుగ

(గత సంచిక తరువాయి)

''ఏమ్మా కోడలా.. చదువులు వెలగబెడు తున్నావట కదా అందుకనే పిలుపు పేరంటం లేకుండానే అత్తవారింటికి వచ్చేసావు ఎలాగూ వచ్చావుకదా చీరలు, సారెలు తీసుకొచ్చెయ్య వలసింది సంసారం చేద్దువు''

వెక్కిరింపుగా ఉన్నాయి ఆ మాటలు

నాకు ఏడుపు ఆగింది కాదు

''నిక్షేపంలాంటి కుర్రాడుకు ఈ ముదనష్టపుదాన్ని చేసాం. వాడికి ఓ అచ్చటా ముచ్చటా లేదు. దీంతో సంసారం చెయ్యడానికి ఇష్టంలేక చదువు చదువంటూ అందరికీ దూరమైపోతున్నాడు. అయినా సొంత అన్నయ్య కదా ఆస్తి మనవాడికి ఇవ్వకుండా పోతాడా

జరిగిన కథ—4 : బలరాం, పార్వతమ్మల రెండవ కూతురు దేదీప్య. స్కూల్లో అక్క పోలికలతో ఉన్న పాపను చూస్తుంది దేదీప్య. ఏడేళ్ళ క్రిందట ఇల్లు వదిలిన అక్క అవంతిని గురించి తెలుసుకోవాలనే ఆశతో శిరీషకు ట్యూషన్ చెప్పను అంగీకరిస్తుందామె. శిరీష అవంతి కూతుర్గా! కాదా! అని తెలుసుకోవాలని తహతహలాడుతోంది దేదీప్య. స్నేహితురాలు సరళతో సినిమాకెళ్ళిన దేదీప్యకు సినిమా హాల్లో శిరీష, శివప్రసాద్‌లు కలిసారు. శిరీష తల్లి పేరు ప్రతిమ అని తెలుసుకున్న దేదీప్య అయోమయంలో పడుతుంది. సరళ తన కథను దేదీప్యకు చెప్పసాగింది. చిన్నతనంలోనే సరళకు ఆమె బావ రాఘవతో వివాహం జరిగింది. బావకు తనంటే ఇష్టం లేదని తెలుసుకొన్న సరళ కుమిలిపోతుంది.

అనుకున్నాం కాని ఇలా చస్తాడనుకోలేదు. ఇప్పుడు అబ్బాయి ఇంజనీయరు చదువుతున్నాడు యాభైవేలు కట్నమయినా వచ్చేది''

వంటింట్లోంచి అత్తయ్య మాటలు వినబడ్డాయి. అవి నాకు వినబడాలనే అంటున్న దని అర్థమైంది ఆ ఇంట్లో నా విలువ ఏమిటో తెలిసిపోయింది. ఆస్తిగురించి అత్తయ్య నామీద అంత కక్ష పెంచుకుందా !

బావ ఇంజనీయరు చదువుతున్నాడని తెలిసి పొంగిపోయాను. ఈ విషయం ఇంతవరకు తెలియనివ్వలేదు నాకు. ఎందుకు చెప్తారు, ఎవరికి అవసరముందని ? నేనంటే అందరికీ అసహ్యం.

పరీక్షలన్ని రోజులు స్నేహితురాలింట్లో ఉండి తర్వాత వచ్చేసాను.

బావ అయిష్టత, అత్తయ్య ఏవగింపు ...

బ్రతుకు మీద రోతను పుట్టించాయి.

అయితే పిరికిదానిగ జీవితాన్ని అంతం చేసుకునేకంటె ధైర్యంగా పరిస్థితులను ఎదుర్కొని నేను కోరుకునే నవ్యజీవితం నాకు అందేవరకూ ఆ ఆశతోనే జీవించాలనుకున్నాను. నా ఆత్మవిశ్వాసమే నాకు ధైర్యాన్ని ఇచ్చింది.

ఎప్పటికైనా బావ నా దగ్గరకు వస్తాడు. అదే నా నమ్మకం

చిన్నాన్న, పిన్ని సాధింపుల మధ్య చదువు తున్నాను.

మూడు సంవత్సరాలు గడిచాయి. డిగ్రీ పూర్తయింది.

ఈ ఊరుకు దగ్గరలో ఉన్న పట్నం రాజమండ్రి రాజమండ్రిలో ఒక స్కూలులో చేరాను టీచరుగా

నా గురించి ఎవరూ పట్టించుకోవడంలేదు. బావ నన్ను వదిలేస్తాడని, బావకు వేరే సంబంధాలు చూస్తున్నారనే పుకార్లు నా చెవిలో పడ్డాయి.

నేను చలించలేదు

భార్య బ్రతికుండా మరో పెళ్ళి చేసుకునే కుత్సిత బుద్ధి బావకు లేదని నా నమ్మకం. తనమీద అయిష్టం పోయి మనసు మార్చుకుని ఎప్పటికైనా వస్తాడు ఆ రోజు కోసం ఎన్నాళ్ళైనా నిరీక్షిస్తాను

తమ్ముడు చదువయింతర్వాత ఒక స్నేహితుడి ద్వారా మద్రాసులో ఉద్యోగం సంపాదించాడు. అప్పుడప్పుడు వచ్చి చూసి వెళుతున్నాడు.

రాజమండ్రిలో నా జీవితం మరీ దుర్భర మనిపించింది. అందరూ దగ్గరలో ఉన్నారు కానీ ఏ ఒక్కరు కూడా ఒంటరిగా నేనెలా బ్రతుకుతున్నానో కూడా చూసేవాళ్ళు కాదు. ఆత్మాభిమానం అడ్డు వచ్చి నేను వెళ్ళేదాన్ని కాదు

రెండు సంవత్సరాలు ఆ రంపపు కోతను భరించాను. ఆ సమయంలోనే విశాఖపట్నంలోని

ఇప్పుడు మనం పనిచేస్తున్న స్కూలుకు టీచర్లు కావాలని ఎడ్వర్ టైజు పడడం చూసి అప్లై చేసాను. అదృష్టంకొద్దీ దొరికింది. అందరికి దూరంగా ఈ జీవితం గడుపుతున్నాను.

అప్పుడప్పుడు ఈ జీవితంమీద విరక్తి పుట్టినప్పుడూ ఎందుకు బ్రతకాలా అనిపిస్తుంది. కానీ ఏదో ఆశ నన్ను బ్రతికిస్తుంది.

ఇప్పుడు బావ ఇంజనీయరు అందమైన అమ్మాయిని భార్యగ తెచ్చుకుని ఆనందంగా కాపురం చేస్తున్నాడా . లేదా నావైపు మనసు మళ్ళించే ప్రయత్నంలోనే ఉన్నాడా... తెలియాలి. అసలు బావ ఎక్కడున్నాడో తెలియదు నేను ఎక్కడున్నానో కూడా బావకు తెలియదు

ఈ పరిస్థితిలో బావ నన్ను కలుసుకుంటాడని, బావ నీడలో నేను సంసారం చేస్తానే ఆశ ఎక్కడా కనిపించడంలేదు. గాలిలో దీపం వెలిగించాలనే ప్రయత్నం నాది.

దేదీప్యా... ఇప్పుడు చెప్పు. నా జీవితం ఇలా తయారుకావడానికి కారణం ఎవరు? బావకు ఇష్టంలేకపోయినా అతడిని ఒప్పించి పెళ్ళి చేసిన తండ్రిదా... మగవాడిని ఆకర్షించే అందం లేకపోవడమా...

జీవితమంతా ఇలా ఒంటరిగా బ్రతకవలసిందేనా.''

సరళ చెప్పడం ఆపింది

అప్రయత్నంగా దేదీప్య కళ్ళు చెమ్మగిల్లాయి

''సరళా! పరాయివాళ్ళకు కూడా ఈరంపపు కోత ఉండకూడదు. ఇంత బాధ అనుభవిస్తున్న నిన్ను సానుభూతితో ఓదార్చడంపోయి దూరం చేస్తున్న ఈ మనుషులను ఏమనాలో తెలియడం లేదు. కానీ సరళా నీ జీవితంలో తిరిగి వసంతం వస్తుంది. నీ బావ నిన్ను వెదక్కుంటూ వస్తాడు. అటువంటి శుభఘడియ తొందరగా రావాలని ఆ భగవంతున్ని కోరుతున్నాను.'' అంది దేదీప్య ఆవేశంగా

సరళ టేబిలులోంచి బావ ఫొటో తీసి దేదీప్యకు చూపించింది

దేదీప్య ఫొటోను చూసి అందగాడే అనుకుంది.

ఆరోజు సరళింట్లోనే భోంచేసి ఇంటికి వచ్చింది దేదీప్య.

14

స్కూలు నుండి బయటపడి రెండడుగు వేసేసరికి వర్షం మొదలైంది ఆరోజు శిరీ స్కూలుకి రాలేదు. అందుకే శివప్రసాద్ కార రాలేదు. రిక్షాలో కూర్చుని శివప్రసాద్ ఎడ్ర చెప్పి పోనీయమంది దేదీప్య.

వర్షం ఎక్కువైంది.

రిక్షాలో కూర్చుందేగాని చీరంతా తడిపోయింది


శివప్రసాద్ ఇంటిదగ్గర దిగి డబ్బులిచ్చి గబగబ వరండాలోకొచ్చింది.

''అరె, దేదీప్యగారు తడిసిపోయారే''

బయటకు వచ్చిన సుస్మిత దేదీప్యను మే మీదకు తీసుకువెళ్ళింది.

''దేదీప్యగారూ, బట్టలు పూర్తిగ తడిపోయాయి. డ్రెస్ మార్చుకోండి. శిరీ ప లెసన్స్ చెప్పేలోగా బట్టలు ఆరుతాయి''







ఎంత చెప్పినా వినకుండా సుస్మిత బీ లోంచి తన చీర తీసి కట్టుకోమంది. పట్టుకొని గదిలోకి వెళ్ళింది దేదీప్య.

తడిసిన చీర విప్పి హేంగర్‌కు తగి తువాలుతో తుడుచుకుంది.

అంతలో తలుపు ఒక్కసారిగ తీస లోపలకు వచ్చిన శివప్రసాద్‌ను చూసి త పడింది. అలాగే నిలబడిపోయింది.





లంగా, జాకెట్టు తప్ప మరేవీ లేవు ఒంటి మీద.

పచ్చని శరీరం

వర్షపు చినుకులు ఆమె శరీరంపై ముత్యాల్లా మెరుస్తున్నాయి.

బిగువుగా అమరిన జాకెట్టులోంచి కనబడుతున్న ..

ఒక్క క్షణం అలాగే నిలబడిపోయిన శివప్రసాద్ తేరుకుని 'సారీ' అని చెప్పి తలుపు వేసి బయటకు వెళ్ళిపోయాడు.

శివప్రసాద్ చూపులు ఎక్కడెక్కడ గుచ్చుకున్నాయో గ్రహించిన దేదీప్య సిగ్గుతో కుంచించుకుపోయి కుర్చీలో కూలబడిపోయింది.

అప్పుడు గ్రహించింది

అది శివప్రసాద్ గది

తనెందుకు ఈ గదిలోకి వచ్చి బట్టలు మార్చుకోవాలి...

తనను తాను తిట్టుకుంది.

బయటకు వెళ్ళితే శివప్రసాద్ కనిపిస్తాడు

ముఖం ఎలా చూపించాలి

గబగబ చీర కట్టుకుంది.

''ఇంకా డ్రెస్ మార్చుకోలేదా.. టీ చల్లారిపోతుంది. వేడి వేడిది తాగితే చలి తగ్గుతుంది'' అంది సుస్మిత లోపలకు వస్తూ.

దేదీప్యకు చలి లేదు. శివప్రసాద్ వాడి చూపులు తనలో వేడిని పుట్టించాయని సుస్మితకు తెలియదు కదా!

సుస్మితతో బయటకు వచ్చింది

శివప్రసాద్ కనిపించలేదు.

అమ్మయ్య. అనుకుంది

గంట శిరీషకు లెసన్స్ చెప్పేసరికి వర్షం తగ్గింది.

తర్వాత సుస్మితతో కబుర్లు చెప్పుకుని చీర ఆరగానే కట్టుకుని ఇంటికి బయలుదేరింది.

భోజనం అయిందనిపించి తన గదిలోకి వెళ్ళి మంచంమీద వాలిపోయింది.

లంగా, జాకెట్టుతో తన రూపాన్ని చూసిన

"దే దీ ప్య"

శివప్రసాద్ కళ్ళల్లోని వెలుగు కళ్ళముందు మెదులుతూనే ఉంది

ఏవో భావాలు..

తనువంతా చక్కిలిగింతలు.

సిగ్గుతో దేదీప్య బుగ్గలు ఎరుపెక్కాయి.

తల దిండుకాన్పి తిరుగుతున్న ఫేను వైపు చూసింది

వర్షంలో శివప్రసాదు ఇంటికి వెళ్లకుండా ఇంటికొచ్చినా బాగుండేది.

వెళ్ళినా ఆ గంట కోసం సుస్మిత చీర ఎందుకు కట్టుకోమంది.

కట్టుకున్నా శివప్రసాద్ గదిలోకి ఎందుకు వెళ్లింది.

ఆలోచనలు తియ్యగా, హాయిగా ఉన్నాయి

టేబిలు వైపు తిరిగిన దేదీప్య ఆలోచనలన్నీ మటుమాయమయ్యాయి

టేబిలు మీద అక్క ఫొటో

వాస్తవానికి వచ్చింది దేదీప్య

తను ఏ ఉద్దేశ్యంతో శిరీషకు ట్యూషను చెప్పాలని నిర్ణయించుకుందో గుర్తుకు వచ్చింది

శిరీషలో కనబడుతున్న అక్క పోలికలు.

శిరీష అక్క కూతురా కాదా? ఈ నిజం ఎప్పుడు తెలుస్తుంది.

శిరీష అక్క కూతురైతే అక్క ఎక్కడుందో తెలుస్తుంది.

శిరీష తల్లి గురించి అడిగితే శివప్రసాద్ ఎందుకు తప్పించుకున్నాడు శిరీష తల్లి పేరు ప్రతిమని చెప్పాడు. నిజమా అబద్ధమా?

శిరీష అక్క కూతురు కాకపోతే పోలికలెలా వచ్చాయి.

15

లంచవరులో ఇంగ్లీషు నవల చదువుతూ కూర్చుంది దేదీప్య. టిఫిను బాక్సులు బయటకు తీస్తున్నారు అంతా. పుస్తకం టేబిలు మీద పడేసి తన బాక్సు తీసింది

''దేదీప్య ఈ మధ్య చాలా హుషారుగా ఉంటుంది. కారణం ఏమిటి''

నిర్మల అడిగింది

''ప్రేమలో పడి ఉంటుంది'' అంది తెలుగు టీచర్ ప్రమద సీరియస్‌గా

''మరి తెలుగు సినిమాల్లాగ, నవల నాయికలాగ సినిమా హాళ్లలోనూ, పొలాల గట్ల దగ్గర, బీచ్ ఒడ్డున కనిపించదే'' అమాయకంగా అడిగింది నిర్మల.

''పిచ్చిదానా. అవి సినిమాలు, నవలలు ఇది జీవితం ప్రేమ ఇరు హృదయాలలో జనిస్తుంది. ఆ ప్రేమ మొగ్గలు తొడిగి, పూలు పూచి అప్పుడే పరిమళాలు వెదజల్లుతుంది అంతే ప్రేమ విజయవంతమైతే వెడ్డింగ్ రూపమెత్తి మన చెంతకు వస్తుంది. అప్పుడు దేదీప్య ప్రేమలో పడినట్లు తెలుస్తుంది దేదీప్య నిండుకుండ''

ప్రమద మాటలకు నవ్వుకున్నారంతా

దేదీప్య మాట్లాడలేదు

నేను ప్రేమలో పడ్డానా. .

కాకుంటె వాళ్ళ మాటలకు నేనెందు సమాధానం చెప్పలేకపోతున్నాను

శివప్రసాద్.

అతన్ని చూడగానే తన మనసెందు వశం తప్పుతుంది.

అతని చూపులతో తన చూపులు కలిసే వేళ తనకు సిగ్గుతెరలు ఎందుకు పడుతున్నాయి

అతనిని చూడగానే తన నడకలు ఎందు తడబడుతున్నాయి.

హృదయం ఎందుకు ఆనందంతో తాణ లాడుతుంది

అతనితో ఫ్రీగా ఎందుకు మాట్లాడ పోతున్నాను.

చిన్నగా నవ్వుకుంది దేదీప్య.

''దేదీప్యగారూ''

ప్రక్కింటతను పరుగెత్తుకుంట వచ్చాడు లోపలకు.

అతనిలో కంగారు స్పష్టంగా కనిపిస్తోం

''దేదీప్యగారూ.. మీరు అర్జంటుగా ఇంటికి రావాలి ''

అని ఆగిపోయాడతను

'ఏమైంది'

దేదీప్య అడిగినా జవాబివ్వకుండా వెళ్ళిపోయాడతను

పర్మిషను తీసుకుని ఇంటికి బయలుదేరింది. ఇంట్లో అడుగు పెట్టేసరికి కనపడిన దృశ్యం— బలరాం మంచంమీద ఉన్నాడు. ప్రక్కన కూర్చుని డాక్టరు ఇంజక్షన్ ఇస్తున్నాడు పార్వతమ్మ కంటనీరుతో పిచ్చిదానిలా నిలబడి ఉంది.

'నాన్నా '

పరుగెత్తుకుంటూ వెళ్ళింది మంచం దగ్గరకు.

'డోంట్ డిస్టర్బ్' డాక్టరు వారించడంతో ఆగిపోయింది

దేదీప్యకు ఏడుపు ఆగలేదు దేదీప్య స్కూలుకు వెళ్ళింతర్వాత నాన్నకు హార్ట్ ఎటాక్ వచ్చిందని ప్రక్కింటతను డాక్టరును తీసుకొచ్చాడని అమ్మ చెప్పింది.

డాక్టరు వెళ్ళిన కొంతసేపటికి కళ్ళు తెరిచాడు బలరాం

ఎదురుగా కన్నీళ్ళతో దేదీప్య

''దేదీప్యా.. ''

నెమ్మదిగా పిలిచాడు బలరాం

'నాన్నా'

మంచంమీద కూర్చుని అతని గుండెలమీద చేతులు వేసింది

''దేదీప్యా . కొడుకులు లేని లోటును బంగారంలాంటి అమ్మాయిలను చూసుకుని తృప్తి చేసుకున్నానమ్మా. నా రెండు కళ్ళులాంటి మీకు ఏ ముచ్చటా తీర్చకుండా చనిపోతానేమోనని భయంగా ఉంది. అవంతిని దూరం చేసుకుని ఒక కన్నును పొడుచుకున్నాను. నిన్ను కూడా దూరం చేసుకుని గ్రుడ్డివాడిని కాలేను. అవంతి ఎక్కడో పిల్లా పాపలతో క్షేమంగా ఉండే ఉంటుంది. పిల్లలతో ఆనందంగా సంసారం చేస్తున్న అవంతిని ఒక్కసారి చూడాలని ఉంది. నా కెందుకమ్మా ఇంత శిక్ష వేశావని అడగాలని ఉంది కానీ అవంతి ఈ గుమ్మంలోకి అడుగు పెట్టదు. ఈ పాపిష్టి తండ్రిని చూడదు.''

తండ్రి మాటలకు భయం వేసింది దేదీప్యకు.

ఎలా ఓదార్చాలో అర్థం కాలేదు

''దేదీప్యా. . కూతుళ్ళ పెళ్ళిళ్ళు చూడకుండానే చనిపోతానేమోనని భయంగా ఉంది. అవంతి అలా దూరమైంది. నిన్నైనా పెళ్ళికూతురుగా ఈ కళ్ళు చూస్తాయా ''

ఈసారి దేదీప్య మాట్లాడలేదు

''చెప్పమ్మా.''

''నాన్నా. . మీ ఆరోగ్యం కుదుటపడింతర్వాత మీరే సంబంధం చూసినా పెళ్ళి చేసుకుంటాను.''

దేదీప్య అలా అనగానే బలరాం సంతోషంతో దేదీప్య తలను లాలనగా నిమిరి నుదుట ముద్దు పెట్టాడు కొంతసేపయింతర్వాత మందు త్రాగి పడుకున్నాడు. తండ్రిని చూస్తూ చాలాసేపు అలాగే కూర్చుండిపోయింది.

16

సెలవు పెట్టి ఇంట్లోనే ఉంటూ వేళకు నాన్నకు మందులివ్వడం, బజారుకు వెళ్ళి మందులు తీసుకురావడం, అమ్మను ఓదార్చడం, వంటపని, ఇంటిపని అంతా దేదీప్య చేస్తుంది సరళ కూడా ఉదయం, సాయంత్రం వచ్చి దేదీప్యకు తోడుగా ఉంటుంది.

వంటగదిలో ఉన్న దేదీప్య దగ్గరకు వచ్చింది సరళ.

''దేదీప్యా .'' ఏదో అడగాలని నసుగుతుంది సరళ. అది గ్రహించింది దేదీప్య

''ఏమిటి''

''దేదీప్యా ఒక విషయం నిన్ను అడగాలని ఉంది ''

''అడుగు''

''నువ్వు ఎవరినైనా ప్రేమిస్తున్నావా.''

సరళ అటువంటి ప్రశ్న వేయడం ఆశ్చర్యంగా ఉంది దేదీప్యకు. శివప్రసాద్ తన గురించి రోజూ రావడం, తను కారులో వెళ్ళడం, అతని పేరు చెపితేనే తనలో చెలరేగే భావాలను, సంతోషరేఖలను కనిపెట్టి సరళ అడుగుతుందని అర్థమైంది దేదీప్యకు

''సరళా ఆ విషయంలో నేను ఇంకా ఏ నిర్ణయమూ తీసుకోలేదు నేను నిజంగా ఎవరినైనా ప్రేమిస్తే అతని గురించి నీకు తప్పకుండా చెబుతాను'' అంది తేలిగ్గా నవ్వుతూ దేదీప్య.

మూడురోజుల తర్వాత బలరాం ఆరోగ్యం కుదుటపడింది

ఆరోజు మామూలుగా స్కూలుకు వెళ్ళింది. స్టాఫ్‌రూంలోంచి బయటకు వస్తున్న దేదీప్య ఆగిపోయింది.

శివప్రసాద్ శిరీషను ఎత్తుకుని వస్తున్నాడు.

''టీచర్''

శివప్రసాద్ చేతుల్లోంచి దిగి శిరీష దేదీప్య దగ్గరకు వచ్చింది.

దేదీప్య శిరీషను ముద్దు పెట్టుకుంది.

''మీ నాన్నగారికి ఒంట్లో బాగాలేదని సరళా టీచర్ చెప్పారు. ఇప్పుడు ఎలా ఉంది.''


అంత దగ్గరగా నిలబడి అతను మాట్లాడడం అదే మొదటిసారి.


దేదీప్య చేతుల్లో ఉన్న శిరీషను తీసుకునే ఉద్దేశ్యంతో అతను దగ్గరయ్యాడు

''హార్ ఎటాక్ వచ్చింది. ఇప్పుడు బాగానే ఉన్నారు.''

అంది దేదీప్య నెమ్మదిగా.

''ఆఁ. చూడండి దేదీప్యగారూ.. మా







క్క మీ కోసం ఎదురు చూస్తుంది. యంత్రం మిమ్మల్ని తీసుకెళతాను ''

అని చెప్పి కారు స్టార్టు చేసుకుని వెళ్ళియాడు

శిరీషను తీసుకుని క్లాస్‌రూంలోకివెళ్ళింది.

సాయంత్రం ఐదయ్యేసరికి శివప్రసాద్ వు స్కూలు ముందాగింది. శిరీషను ఎత్తుకుని రులో కూర్చుంది

కారు నెమ్మదిగా నడుపుతూ మధ్య మధ్య పీప్యను చూస్తున్నాడు.

''దే దీ ప్య''

''నాలుగు రోజులు కనబడకపోయేసరికి నా మీద మీకు బాగా కోపం వచ్చిందనుకున్నాను.''

''దేనికి ?''

శివప్రసాద్ చిన్నగా నవ్వుతూ దేదీప్యను చూసి ముఖం త్రిప్పేశాడు.

అప్పుడు గుర్తుకు వచ్చింది దేదీప్యకు నాలుగు రోజుల క్రితం వర్షంలో ఆ ఇంటికి వెళ్ళడం, గదిలో జరిగిన సంఘటన.

సిగ్గుతో తల వంచేసింది

దేదీప్య చెంపల్లో గులాబీలు పూసాయి

అవి అతనికి కవబడనీయకుండా తల ప్రక్కకు త్రిప్పేసింది

ఇంటిముందు కారు ఆగింది.

వరండాలోనే ఎదురైంది సుస్మిత

''మీ నాన్నగారికి ఇప్పుడెలా ఉంది.''

సుస్మిత అలా అడగగానే శివప్రసాద్ వైపు చూసింది దేదీప్య.

నేనే చెప్పానన్నట్లున్నాయి అతని చూపులు.

''బాగానే ఉందండి''

శిరీషను ఆయా తయారు చేసేవరకు సుస్మిత, దేదీప్య కబుర్లు చెప్పకుంటున్నారు శివప్రసాద్ టీపాయ్ మీదున్న లెటర్లు చేతిలోకి తీసుకున్నాడు ఒక లెటరు చదవగానే అతని ముఖంలో రంగులు మారాయి.

''ఎవరు వ్రాసారు'' అడిగింది సుస్మిత

''శిల్ప రేపు వస్తుంది''

సుస్మిత మరి మాట్లాడలేదు.

శివప్రసాద్ మేడ మీదకు వెళ్ళిపోయాడు మనసంతా గందరగోళంగా ఉంది. రేపు శిల్ప వస్తుంది ఎలా తప్పించుకోవాలి

శిల్ప అతనికి స్వయానా మేనమామ కూతురు. చిన్నప్పటి నుండి అనుకుంటున్నదే శిల్పను శివప్రసాద్ కిచ్చి పెళ్లి చేయాలని. కానీ శివప్రసాదే ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూ వస్తున్నాడు. కారణం శివప్రసాద్‌కు మొదటి నుండి శిల్పతో పెళ్లికి ఇష్టంలేదు. శిల్ప అందమైనదే. ప్రస్తుతం మెడిసిన్ చదువుతుంది.

శిల్పను ప్రేమించలేకపోతున్నాడు. అదీగాక తన చుట్టూ ఒక సమస్యల వలయం సృష్టించుకుని ఆ వలయం నుండి బయటకు రాలేకపోతున్నాడు.

శిరీష

శిరీష బాధ్యత తన మీద ఉంది

శిరీషకు తను డాడీయా ...

ఈ ప్రజం గుండెలో ఎంతకాలం దాచుకోవాలి.

శిరీషను తను గుండెల్లో దాచుకుని పెంచినట్లు రేపో, మాపో రాబోయే భార్య తల్లి ప్రేమను ఇవ్వగలదా. అంత ప్రేమమూర్తి ఎవరు ?

దేదీప్య కళ్లముందు మెదిలింది

దేదీప్యను చూడగానే తన హృదయం ఎందుకు ఆనందంతో ఊగిసలాడుతుంది.

నేను దేదీప్యను ప్రేమిస్తున్నానా ...

నవ్వుకుని బయటకు వచ్చాడు.

దేదీప్య శిరీషకు లెసన్స్ చెబుతోంది.

శిరీష శ్రద్ధగా వింటోంది

చాలాసేపు దేదీప్యను అలా చూస్తూ నిలబడిపోయాడు శివప్రసాద్.

(ఇంకా వుంది)


Hyderabad Asbestos brings to you Season's Greetings
on this festive occasion.
Leading architects and engineers recommend
CHARMINAR AC products for industry & agriculture for their
quality, durability and dependability.
Hyderabad Asbestos — in the nation's progress.
festival
of
lights



శోభన్‌బాబు, జయప్రద "సంపూర్ణ ప్రేమాయణం



సినిమా విశేషాలు

-జి. వి. జి.

"ఆలయదీపం" లో మహాలక్ష్మి

పోర్టికోలో కారు దగ్గరికి వచ్చిన మహాలక్ష్మి (సుజాత)ను గేటుకి అవతల ఉన్న రాధ (కల్పన), ఆమె స్నేహితురాండ్రు చూశారు. 'గుడ్‌మార్నింగ్, మేడమ్!" అన్నారు.

"అక్కడే ఆగారేం. లోపలికి రండి, అంది మహాలక్ష్మి మందహాసంతో.

అందరూ లోనికి వచ్చారు. రాధ "కాలేజ్ స్టూడెంట్స్ మేడం.... నేను గుర్తు లేనూ? ఆవేళ స్టూడియోలో మీకు అయిదు టిక్కెట్లు అంట-గట్టానే?" అంది.

"ఆఁ.... గుర్తొచ్చావ్. నీ పేరు రాధ కదూ?"

"అవును, మేడమ్. ఈ రాధకి పెద్ద బాధొచ్చి పడింది. అన్ని టిక్కెట్స్ మీ కివ్వడంతో మీరు నాకు బాగా తెలిసిన మనిషను కున్నారు మా ప్రిన్సిపాల్. గొప్పకి నేనూ కాస్త కోతలు కోశాననుకోండి. దాంతో జరగబోయే కాలేజ్ వార్షికోత్సవానికి మిమ్మల్ని పిలుచుకు రావాలనే బాధ్యత నా నెత్తిన పెట్టారు."

"చూడమ్మా.... నే నిలాంటి ఫంక్షన్స్‌కి –"

"–సభలకి, సన్మానాలకి రారని మొత్తుకున్నాను. ఇది ఒక స్పెషల్ కేస్ అని అడగమన్నారు మేడమ్! మీరు రాకపోతే నా పేరు రిపేరు. నా పరువు గోవిందా. నా కోసం మీ రొచ్చి తీరాలి".

"ఫంక్షన్ ఆగస్టు ఇరవై. ఆదివారం కదా? రావడానికి ప్రయత్నిస్తా."

"కాదు; వచ్చి తీరుతున్నారు."

"ఓ.కే.... వస్తా."

"నట శిరోమణి సూపర్ స్టార్ మహాలక్ష్మికి....." అని ఆనందంతో రాధ అరవగానే "జై!" అన్నారు ఆమె స్నేహితురాండ్రు.

షాట్ ఓ. కే. అయ్యాక ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే శ్రీధర్ "నిండు కుండ తొణకదనేది నూటికి నూరు పాళ్ళు నిజం మహాలక్ష్మి విషయంలో. తాళి కట్టిన భర్త తన జీవితాన్ని ఎగతాళి చేసినా, కన్న బిడ్డను తన నుంచి దూరం చేసినా – గుండెల్లో గునపాలు దాచుకుందే గాని, పిరికితనంతో – భయంతో పరిస్థితులకు లొంగి పోలేదు; ఫలితాలకు కృంగి పోలేదు. తనొక ఉత్తమ నటి మాత్రమే కాదు, ఉత్తమ ఇల్లాలు కూడా అని నిరూపించే ఉదాత్తమమైన పాత్ర మహాలక్ష్మి," అని వివరించారు. నంగునూరు శ్రీనివాసరావు సమర్పించే లక్ష్మి ఫిలిమ్స్ కంబైన్స్ "ఆలయ దీపం" చిత్రానికి ఎన్ ఆర్. అనూరాధాదేవి నిర్మాత.

"మా ఇంటి దీపం"

లక్ష్మి అన్నపూర్ణ కంబైన్స్ అనే నూతన చలన చిత్ర నిర్మాణ సంస్థ 'మా ఇంటి దీపం' అనే వర్ణ చిత్రం తీయ తలపెట్టింది.


పూర్తి కుటుంబ కథా చిత్రమైన ఇందులో పాత నటీ నటులతో పాటు కొత్తవారికి కూడా అవకాశం కల్పిస్తున్నామని చిత్ర నిర్మాత తెలిపారు.

త్వరలో నటీనటులు, టిక్నిషియన్స్‌ను ఎన్నుకొని అక్టోబరులో రికార్డింగ్ చేసుకొని షూటింగ్ ప్రారం-భిస్తారు. సంగీతం ఎస్. ఎస్. ప్రకాష్.

"ప్రేమ విజయం" చిత్రానికి దర్శకత్వం వహించిన శ్రీ నందూరి సూరిబాబు ఈ చిత్రానికి నిర్మాతగా వ్యవహరిస్తూ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు కూడా నిర్వహిస్తారు.

"కాంచన గంగ"లో శరత్‌బాబు





kiron/apco/84 g2


పావళి సరదా



సు మ న్

ఒక్క దీపావళికి తప్ప సాధారణంగా అన్ని పండుగలకూ నేను మద్రాసులోనే ఉండగలుగుతున్నాను. క్రితం సారి దీపావళికి మన ఆంధ్రరాష్ట్రంలోనే ఉన్నాను. అంతకు ముందు కర్నాటకలో. దానికి ముందు కేరళలో ఉండిపోవడం జరిగింది. ఈ దీపావళికి మాత్రం మద్రాసులోనే ఉండేలా కాల్షీట్లు కలిసొచ్చాయి. ఈ మహదవకాశాన్ని ఊరికే వదలిపెడ్తానా? చిన్న పిల్లాడిలా ఆనాటి ఉదయం నుంచి రాత్రి వరకు ఎన్ని మతాబులు, చిచ్చుబుడ్లు, టపాసులు ఉన్నాయో అన్నిటినీ కాలుస్తూ చాలా సరదాగా గడపాలని ఉంది.

గి రి బా బు



సంక్రాంతి, ఉగాది, విజయదశమి పర్వ దినాలలో నేనెక్కడో దూరంగా ఔట్‌డోర్ షూటింగ్స్‌లో ఉండడం మామూలైపోయింది- ఒక్క దీపావళికి తప్ప. అందుకే దీపావళిని మాత్రం ఇంటిల్లిపాదితో ఆనందంగా జరుపుకోగల్గుతున్నాను. ఇప్పుడు కొత్తగా దర్శకత్వ శాఖలో ప్రవేశించాను కదా? వచ్చే ఏడు దీపావళిని మద్రాసులో జరుపుకోగల్గుతానో లేనో! అందుకే ఈ ఏడు రెట్టింపు ఉత్సాహంతో జరుపుకోవాలని ఉంది.

"హోషియార్" హిందీ చిత్రంలో జయప్రద, మీనాక్షి



మోహన్‌బాబు, భాస్కరరావు కాంబినేషన్‌తో జి.ఆర్.కె. రాజు సమర్పించే చిత్రం

'అక్టోబర్‌లో పాటలు రికార్డ్ చేసి షూటింగ్ మొదలిడ్తాం.' అన్నారు జి.ఆర్. కె. రాజు. ఈయన సమర్పించే శ్రీ లక్ష్మిదేవి పిక్చర్స్ చిత్రంలో మోహన్‌బాబు హీరో. బి. భాస్కరరావు దర్శకుడు. డి. రాజేశ్వరి నిర్మాత.

"ముద్దుల చెల్లెలు" అతిత్వరలో విడుదల

మురళీ మోహన్, రంగనాథ్, నూతన్ ప్రసాద్, వేలు, అరుణ, తులసి, వైజయంతి, మమత, ప్రత్యేక పాత్రలో ప్రభ, ఒకరి కొకరు పోటీ పడినట్లు నటించారా అనిపించే శ్రీ యోగప్రియ ఆర్ట్స్ క్రియేషన్స్ "ముద్దుల చెల్లెలు"లో చక్కని కథ చక్కని కథనంతో పాటు ఆత్రేయ మహదేవన్ సమ్మేళనంతో చాలా కాలం తర్వాత వెలువడ్డ మళ్ళీ వినాలనిపించే పాటలు అదనపు ఆకర్షణ అని రష్యెస్ చూచిన వారి అభిప్రాయం. అలాగే ఈ చిత్రానికి ప్రతిభావంతంగా రచన, దర్శకత్వ బాధ్యతలు నిర్వహించిన ఐమంది రామారావుచే తమ తదుపరి చిత్రాన్ని కూడా రూపొందిస్తామని ఈ చిత్రాన్ని సమర్పించే పోలా రామయ్యశెట్టి తెలిపారు. వావిలపల్లి రాజారావు, వడ్లమూరి రమణయ్యనాయుడు నిర్మించిన ఈ విశిష్టమైన చిత్రం అతి త్వరలో విడుదలవుతుంది.



అంబికా వారి
దీపావళి శుభాకాంక్షలు
M K SURYA RAMANA
TRADE MARK REGD NO 211255
COPY RIGHT REGD NO A 1781
AMBICA DURBAR BATHI
Manufacturers: AMBICA CHEMICAL PRODUCTS (REGD) ELURU. W.G.Dt. (A.P.) INDIA.
SPECIAL QUALITY
తయారుచేయువారు.
అంబికా కెమికల్ ప్రోడక్ట్సు
ఏలూరు - 534002


దీపావళి తారావళి



'ఓస్ ఆటంబాంబా? నాకు అస్సలు ఆటంబాంబన్నా భయం లేదు -రాధ



"రంగుల రవ్వలు...." -మాధవి



అబ్బ! ప్రేలవేం? ఏమిటో ఈ సస్పెన్సు! -సంగీత



తారాపథాన్ని అందుకోడానికి " -అనుపమ



"ఇది రాకెట్ యుగం కదూ -అరుణ

ఫోటోలు

ఇ వి ఆర్ మోహన్

మొసాయిక్‌ఫ్లోర్ నల్లబడితే ఏం- ఎన్ని వన్నెల వెలుగులో -అంబిక



శబ్దమే కాదు, రత్నాలు మెరిసి ముత్యాలు కురియాలి -





SMACK

ఇంకా, ఇంకా కావాలనే
మారాం చేసే
పిల్లలకు రస్నా ఇవ్వండి...

రస్నా పిల్లలకు ప్రీతి పాత్రమయింది
రస్నా అంటే వాళ్ళకు ప్రాణం,
మరి ఎంతొ రుచికరమైంది రస్నా

రస్నా చేయటం ఎంతో సులభం
పైగా ఎంతో ఆదా కూడా పంచదార,
నీళ్ళలో రస్నాను కలపండి
నిమిషాల్లో రెండు సీసాల సిరప్, 32 గ్లాసులకు
సరిపడ మధుర పానీయం తయారు


ధర కూడా ఎంతో కాదు మిగతా సిరప్,
స్క్వాష్‌లతొ పోలిస్తే సగం కన్నా తక్కువ.
8 రకాల రుచులలో రస్నా.



సాఫ్ట్ డ్రింక్ కాన్‌సెన్‌ట్రేట్

ఎంతో రుచి !
ఎంతో ఆదా !

తయారుచేయువారు : పయోమ ఇండస్ట్రీస్, అస్వ్రా, అహమదాబాద్-380016.



"ఇల్లాలే దేవత" — అక్కినేని, రాధిక

సినిమా

ఎ. ఎన్. ఆర్. హీరోగా "ధర్మరాజు"

"సెప్టెంబరు 24 ఫస్ట్ సాంగ్ రికార్డింగ్ .... అక్టోబర్ 15 నుంచి నిర్విరామంగా షూటింగ్ పూర్తవుతుంది." అన్నారు జనార్ధన్. ఈయన దర్శకత్వం వహిస్తూ, సమర్పించే ఈ చిత్రం ఎల్. వి. ఆర్. ఎంటర్‌ప్రైజెస్ పతాకంలో తయారవుతుంది.

"రేపటి ఇండియా"

"కె. ఆర్. విజయ ఒక అపూర్వమైన పాత్రను పోషిస్తారు." అన్నారు "రాజమండ్రి రోమియో" చిత్ర దర్శకుడు కె. వి. ఎస్. ప్రసాద్‌రెడ్డి. ఈయన దర్శకత్వంలో ద్వితీయ చిత్రం "రేపటి ఇండియా"కు సెప్టెంబర్ చివరి వారంలో పాటలు రికార్డ్‌చేసి, అక్టోబర్‌లో షూటింగ్ ప్రారంభిస్తామని నిర్మాత శ్రీమతి పద్మా రవిశంకర్ తెలిపారు. శంకర్ గణేశ్ సంగీతం, సి. హెచ్. యజ్ఞనారాయణ ఛాయ, తోటయాదు శిల్పం, వై. ఎస్. రావ్ సహ దర్శకత్వంతో ఆమంచి రామకృష్ణ నిర్మాణ సారధి.

ఎ. ఎన్. ఆర్. కొత్త చిత్రాలు

తాతినేని ప్రసాద్ దర్శకత్వంలో ఎ. బి.రాజేంద్రప్రసాద్ నిర్మించే జగపతి పిక్చర్స్ చిత్రం పేరు "భార్యాభర్తల బంధం"



"పల్నాటి పులి" బాలకృష్ణ, భానుప్రియ

దాసరి రచన, దర్శకత్వంలో డి. రామానాయుడు నిర్మించే సురేష్ ప్రొడక్షన్స్ చిత్రం "సింహాసనం"

బాపు సమర్పించే శ్రీ సారధి చిత్రవారి "కోకిల" చిత్రానికి కె. వి. మహదేవన్ సంగీతం, రమణ రచన, చిత్రణతో జయకృష్ణ నిర్మాణ సారధి.

దాసరి రచన, దర్శకత్వంలో శ్రీమతి అక్కినేని అన్నపూర్ణ సమర్పించే అన్నపూర్ణా స్టూడియోస్ తొమ్మిదవ చిత్రానికి వెంకట్ అక్కినేని, నాగార్జున అక్కినేని నిర్మాతలు.

వల్లభనేని జనార్ధన్ దర్శకత్వంలో రాజా సమర్పించే ఎల్. వి. ఆర్. ఎంటర్ ప్రైజెస్ "ధర్మరాజు" చిత్రానికి సత్యమూర్తి మాటలు, చక్రవర్తి సంగీతం, నవకాంత్ ఛాయతో ఎస్. వి. నరసింహారావు నిర్మాణ సారధి.

బాలకృష్ణతో డి. రఘు నిర్మించే చిత్రం

"డాక్టర్ ప్రభాకరరెడ్డి విశిష్టమైన కథను ఇచ్చారు. వచ్చే మే, జూన్, జూలైలలో షూటింగ్ పూర్తయిపోతుంది.." అన్నారు చిత్ర పరిశ్రమతో పరోక్షంగా సంబంధంబాంధవ్యాలున్న, చిత్ర జ్యోతి క్రియేషన్స్ అధినేత డి. రఘు. ఈయన నిర్మించే మొదటి చిత్రంలో బాలకృష్ణ హీరో. ఎస్. గోపాల్‌రెడ్డి ఛాయాగ్రాహకుడు. బి. భాస్కరరావు దర్శకుడు.

"ఈ చరిత్ర ఇంకెన్నాళ్ళు"లో అపార్థం చేసుకున్న అతివ

తన భర్తకు మరు మనువుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సత్యవతి (విజయశాంతి) ఆరోపణ. అందుకే భర్త భరత్ కుమార్ (సుమన్) ఇంటికి రాగానే "తాంబూలాల తతంగమంతా అయి-పోయిందా? మీ మొఖం చూస్తేనే తెలుస్తున్నది. అప్పుడే అబ్బాయిగారికి పెళ్ళి కొడుకు కళ కూడా వచ్చేసింది. సరోజ ఈ పెళ్ళికి ఒప్పుకుందా? వాళ్ళింట్లో వాళ్ళేమన్నారు? హు... ఆరడుగుల అందగాడు అల్లుడుగా వస్తే, ఎవరేమంటార్లెండి? ఇంతకీ, ముహూర్తం ఎప్పుడు?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది.

"పదో తారీఖు," అన్నాడు భరత్ కుమార్.

"పదో తారీఖంటే ఇంకా వారం రోజులే ఉందే! అమ్మ బాబోయ్! ఎన్ని పనులున్నాయ్? పందిళ్ళు వెయ్యాలి.. అప్పడాలు పెట్టాలి. మీకు కొత్త బట్టలు కూడా కుట్టించాలి."

"నాకు కొత్త బట్టలు అవసరం లేదు."

"ఎంత రెండో పెళ్ళయితే మాత్రం బట్టలేకుండా ఎలా? నేనైతే చచ్చినా ఒప్పుకునే దాన్ని కాదు బాబూ!"

"సరోజకిది రెండో పెళ్ళి కాదు."

"నే నంటున్నది సరోజ గురించి కాదు. ఆ పెళ్ళి శ్రీశ్రీశ్రీ భరత్ కుమారుడికి."

"కాదూ కటూ, మోహన్‌కుమార్‌కి," అన్నాడు భరత్-కుమార్ బిగ్గరగా

అప్పటికి గాని సత్యవతి గుండె తేలిక పడింది కాదు. "అయితే, ఈ పెళ్ళి మీ కాదన్న మాట? హమ్మయ్య! అయినా, రెండో పెళ్ళి వాడ్ని ఎవరు చేసుకుంటార్లెండి! రెండో పెళ్ళి చేసుకోవాలంటే ధైర్యం కావాలి. అది మాలాంటి వాళ్ళ దగ్గరే ఉంటుంది," అంది హుందాగా.

భరత్ కుమార్ తనలో తాను నవ్వుకున్నాడు.

కె. సత్యం కూర్పు, సమర్పణతో రాజాచంద్ర దర్శకత్వం నెరపిన గుప్తా క్రియేషన్స్ "ఈ చరిత్ర ఇంకెన్నాళ్ళు" చిత్రానికి కె. వి. నారాయణగుప్త నిర్మాత.

చిరంజీవి, తాతినేని ప్రసాద్‌తో ఆనం గోపాల కృష్ణారెడ్డి చిత్రం "పులి"

"నవంబర్ 11 నుంచి షూటింగ్," అన్నారు తాతినేని ప్రసాద్. ఈయన దర్శకత్వం వహించే శ్రీ వెంకటకృష్ణా ఫిలిమ్స్ "పులి" చిత్రంలో చిరంజీవి, రాధ, రావు గోపాలరావు, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య ప్రభృతులు ముఖ్య తారాగణం. చక్రవర్తి సంగీతం, నవకాంత్ ఛాయతో ఆనం గోపాల కృష్ణారెడ్డి నిర్మాత.



"ఓ ఇంటి కాపురం"లో చంద్రమోహన్, జయమాలిని

డి. రామానాయుడు సమర్పణలో యార్లగడ్డ సురేంద్ర చిత్రం

"ఆద్యంతం నవ్వించే చిత్రం, హైదరాబాద్‌లోనే 70 శాతం ఇన్‌డోర్‌లోను, మిగతా భాగం ఔట్‌డోర్‌లోను, షూటింగ్," అన్నారు డి. రామానాయుడు. ఈయన సమర్పణలో ఈయన బావమరది యార్లగడ్డ సురేంద్ర నిర్మించే చిత్రంలో చంద్రమోహన్, నూతన్-ప్రసాద్, అల్లు రామలింగయ్య, రాజేంద్ర ప్రసాద్, వీరభద్రరావు, తులసి, పూర్ణిమ, రమాప్రభ, మమతతో పాటు ఈ చిత్ర సంగీత దర్శకుడు చక్రవర్తి కూడా ఒక ప్రధాన భూమికను నిర్వ-హిస్తారు. డి. వి. నరసరాజు మాటలు, హరనాథ్ ఛాయతో నిర్వహణ బాధ్యతలు వహించే అక్కినేని వెంకటరత్నం "డిసెంబర్‌లో 1-20, జనవరిలో 1-10 తేదీల మధ్య షెడ్యూల్స్ ప్లాన్ చేశాం," అన్నారు. ఎస్. ఎస్. క్రియేషన్స్ పతాకంతో తయారవుతుంది చిత్రం.

"అమ్మాయిలూ! ప్రేమించండి!"లో బాలయ్య, భాగ్యరాజ్




మంగళకరమైన వెన్నెల మోమును మెరుగు పరచటానికి
ఐటెక్స్
మాట్ ఫినిష్ తిలకం
SHAKE WELL
EYETEX

సినిమా

కోగంటి కేశవరావు నిర్మాతగా గిరిబాబు దర్శకత్వం వహిస్తూ సమర్పించే తొలి చిత్రం

మార్షల్ ఆర్ట్స్‌కి ప్రాధాన్యత ఉంటుంది నవంబర్‌లో షూటింగ్ మొదలెడుతున్నాం ఎక్కువభాగం హాంకాంగ్‌లో పిక్చరైజ్ చేయబడుతుంది అక్కడి ఫైటర్స్ కొందర్ని బుక్ చేశాం భానుచందర్ హీరో అని తెలియజేశారు శ్రీభ్రమరాంబికాపిలిమ్స్ అధినేత కోగంటి కేశవరావు గిరిబాబు కథ దర్శకత్వంతో పాటు సమర్పించే తొలి చిత్ర మిది కేశవరావు నిర్మించే ధర్మాత్ముడు హిందీ చిత్రం అక్టోబర్ 21న హైదరాబాదులో కె రాఘవేంద్రరావు దర్శకత్వంలో మొదలవుతుంది జితేంద్ర జయప్రద నాయకా నాయికలు ఖాదర్‌ఖాన్ సంభాషణలు బప్పీలహరి సంగీతం కె ఎస్ ప్రకాష్ ఛాయతో పద్మాలయా స్టూడియోస్ సమర్పించే హిందీ చిత్రాన్ని

మోహన్‌బాబు సమర్పణలో కె ఎస్ఆర్ దాస్ చిత్రం నేరస్థుడు

సెంటిమెంట్‌తో పాటు పుష్కలంగా యాక్షన్ ఉన్న చిత్రం అన్నారు కె ఎస్ ఆర్ దాస్ ఈయన దర్శకత్వం నిర్మాణ సారధ్యంలో ఈయన పుత్రుడు కె సుకుమార్ నిర్మించే సుకుమార్ ఆర్ట్ పిక్చర్స్ నేరస్థుడు చిత్రం షూటింగ్ అక్టోబర్ 20న మొదలవుతుంది నవంబర్ డిసెంబర్ నెలల్లో 1-15 తేదీల మధ్య జరిగే షెడ్యూల్‌తో షూటింగ్ ఘట్టం ముగుస్తుందని ఈ చిత్రాన్ని సమర్పించే ప్రధాన పాత్రధారి మోహన్‌బాబు తెలిపారు రాధిక నాయిక సత్యనారాయణ ప్రభాకరరెడ్డి గిరిబాబు నూతన్ ప్రసాద్ రాళ్ళపల్లి అన్నపూర్ణ మమత అత్తిలి లక్ష్మి వగైరా తక్కిన నట వర్గం- ఎం డి సుందర్ కథకు సత్యానంద్ సంభాషణకర్త చక్రవర్తి సంగీతం లక్ష్మణ్ ఛాయ సలీమ్ నృత్యాలు నిర్వహిస్తారు



ఉపాకాయ కాదు గురూ ! సినిమా ఒకటి తీసి చేతులు కాల్చుకున్నాను

ఉషోదయా మూవీస్ తొలి చిత్రంలో జంధ్యాల దర్శకత్వంలో బాలకృష్ణ

వినోదభరిత చిత్రం అన్నారు జంధ్యాల ఈయన రచన దర్శకత్వం నెలిపే పై సంస్థ చిత్రంలో బాలకృష్ణ సరసన సుమలత నాయిక వేలు వీరభద్రరావు అదిగాగల వారు కూడా ఉంటారు చక్రవర్తి సంగీతం ఎస్ గోపాలరెడ్డి ఛాయ భాస్కరరాజు శిల్పం గౌతమ్‌రాజు కూర్పు యు ఎ పాటి సహ దర్శకత్వం శాస్త్రి రామకృష్ణ సహకార దర్శకత్వం జై ప్రకాష్ ప్రొడక్షన్ నిర్వహిస్తున్నారు వైజాగ్ పరిసరసరాలలో సెప్టెంబర్ 7 నుంచి అక్టోబర్ 5 వరకు ఒకే షెడ్యూల్లో షూటింగ్ ముగుస్తుంది అన్నారు నిర్మాత ఎస్ సుధాకరరెడ్డి

ఫోటో: శ్రీనాగార్జునపిక్చర్స్

మాయా మోహిని గా సిల్క్ స్మిత

టైటిల్ పాత్రను స్మిత పోషిస్తోంది నరసింహ రాజు సులక్షణ సుదాకర్ సుదర్శన్ గోకిన రామా రావు బాలాజీ జయమాలిని అనూరాద పి ఆర్ వరలక్ష్మి నటిస్తున్నారు అన్నారు కె సత్యనారాయణ ఈయన కొమ్మినేని దర్శకత్వంలో సమర్పించే రాఘవేంద్ర ఆర్ట్ మూవీస్ మాయామోహిని చిత్రం షూటింగ్ సెప్టెంబరు 15న మొదలైంది అక్టోబర్ 3 వరకు జరుగుతుంది చక్రవర్తి సంగీతం హెచ్ ఎస్ వేణు ఛాయతో కె ఏ వి సత్యనారాయణ నిర్మాత

ఎన్ రామచంద్రరావు దర్శకత్వంలో భానుచందర్, గిరిబాబు


షైట్రిల్లర్ శశికళ అనే కొత్తనటిని పరిచయం చేస్తున్నాం అన్నారు ఎన్ రామచంద్రరావు ఈయన దర్శకత్వంలో బానుచందర్ గిరిబాబు ముఖ్య భూమికలు నిర్వహించే శ్రీ లక్ష్మి శ్రీనివాస మూవీస్ చిత్రం షూటింగ్ అక్టోబర్ 20నుండి నవంబర్ 10 నవంబర్ 20 నుండి 30 వరకు ఎక్కువగా పారెస్టు బౌక్ గ్రవుండ్‌లోనే చిత్రీకరణ జరుగుతుందని నిర్మాత లంక వెంకటేశ్వర్లు తెలిపారు అక్టోబర్ 8న తొలిగీతం ధ్వని ముద్రితమైంది వెలగపూడి చంద్రశేఖర్ నిర్మాణ సారధి

ఎన్ బి చక్రవర్తి దర్శకత్వంలో కత్తుల కొండయ్య గా బాలకృష్ణ

అక్టోబర్‌లో పాటలు రికార్డవుతాయి డిసెంబర్ నుంచి షూటింగ్ అన్నారు ఎన్ బి చక్రవర్తి ఈయన సంపూర్ణ ప్రేమాయణం అనంతరం దర్శకత్వం వహించే ప్రసన్న ఆర్ట్స్ కత్తుల కొండయ్య లో బాలకృష్ణ బానుచందర్ సుమలత గుమ్మడి గొల్లపూడి బాలాజీ వేలు వీరభద్రరావు అన్నపూర్ణ అనూరాద ముఖ్య పాత్రధారులు జె వి రాఘవులు సంగీతం ఎ లక్ష్మణ్ చాయ కె కనకారావు నిర్వహణతో కె రాంబాబు సహ నిర్మాత తిరుమలశెట్టి సత్యనారాయణ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ కెళ్ల రామస్వామి నిర్మాత

శోభన్‌బాబుతో విజయ బాపినీడు దర్శకత్వంలో రాఘవేంద్ర సినీ క్రియేషన్స్ తొలి చిత్రం

అక్టోబర్ 1 నుండి 11 వరకు ఫస్ట్ షెడ్యూల్ పూర్తి చేశాం రెండవ షెడ్యూల్ నవంబర్ 1 నుంచి 10 వరకు అన్నారు విజయబాపినీడు ఈయన దర్శకత్వంలో ఆనం గోపాల కృష్ణా రెడ్డి కందేప సత్యనారాయణ నిర్మించే ఈ సంస్థ తొలి చిత్రంలో శోభన్ బాబు సుహాసిని దీప రావుగోపాలరావు జానకి అధిగాగలవారు పాల్గొంటున్నారు కాశీ విశ్వనాధ్ మాటలు వేటూరి గీతాలు ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం సంగీతం ఎం వి రఘు చాయ కళాపర్ శిల్పం కె సత్యం కూర్పుతో కె వి ఎన్ సత్యనారాయణ సమర్పిస్తారీ చిత్రాన్ని



భవనాలు కట్టి కట్టి విజయవంతంగా దాము అంతస్తు పెంచుకున్నాడు





పురోభివృద్ధికి పటిష్ఠమైన పునాది

డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ 6–3–655/12, సివిల్ సప్లైస్ బవన్ దగ్గర
సామాజిగూడా హైదరాబాద్–500 004 టెలిఫోన్లు 226139, 33185

Ansari & Mohité 84 Tel



హైదరాబాదులోని రవీంద్రభారతిలో అక్టోబరు 4న కుమారి శ్రీవిద్య నృత్య అరంగేట్రం జరిగింది. ఈమె శ్రీమతి సుమతీ కౌశల్ శిష్యురాలు. శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు, శ్రీమతి సువర్చలాదేవి దంపతుల ద్వితీయ పుత్రిక. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఈమె వయస్సు 15 సంవత్సరాలు.

శోభన్‌బాబు, విజయ బాపినీడు సమ్మేళనంలో రాశి మూవీస్ ద్వితీయ చిత్రం

శోభన్‌బాబు, రచన, సుహాసిని మరోసారి నాయికలు అన్నారు విజయబాపినీడు. ఈయన దర్శకత్వం వహించే రాశీ మూవీస్ రెండవ చిత్రంలో నూతన్ ప్రసాద్, అన్నపూర్ణ ఆదిగాగలవారు కూడా ఉంటారు. సత్యమూర్తి సంభాషణకర్త. ఈ చిత్రం షూటింగ్ జనవరి 30వ ప్రారంభమవుతుంది. 1985 లోనే శోభన్‌బాబుతో 'పేరంటాళ్ళు' అనే చిత్రాన్ని కోదండరామిరెడ్డి దర్శకత్వంలో నిర్మిస్తాను అని తెలిపారు నిర్మాత ఎం. నరసింహారావు.

కొమ్మినేని దర్శకత్వంలో మంత్ర దండం


అరుణ, శివకృష్ణ నాయికానాయకులు. మాంత్రికుడుగా సుదర్శన్, మోహినిగా అనూరాధ. ఇంకా ఎన్. స్మిత, కాంతారావు, నూతన్ ప్రసాద్, జీవా, సారధి, అత్తిలి లక్ష్మి ఉన్నారు అన్నారు భీమవరపు బుచ్చిరెడ్డి. ఈయన సమర్పించే కౌసల్యా ఎకర్స్ మంత్ర దండం విజయదశమినాడు సెట్స్‌కు వెళ్ళింది. ఈ షెడ్యూల్ 20 వరకు జరుగుతుంది. నవంబర్‌లో 1–20 తేదీల మధ్య జరిగే షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తయిపోతుందని స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే కొమ్మినేని తెలిపారు. పేరాల [illegible] మాటలు రాశారు. చక్రవర్తి సంగీతం, హెచ్. ఎస్. వేణు ఛాయ, నాగరాజు శిల్పం, గౌతంరాజు కూర్పు, ఓలీప– జయప్రసాద్ రెడ్డి సహకార దర్శకత్వం, హనుమంతరెడ్డి సహాయ దర్శకత్వం, బి. అంజిరెడ్డి ... వాణితో బి. కోల నిర్మాత.

చిరంజీవితో కె. బాపయ్య దర్శకత్వంలో దేవీ వరప్రసాద్ చిత్రం

చట్టంతో పోరాటం చివరి షెడ్యూల్

అక్టోబర్ 10 నుండి 22 వరకు అరకులోయ, రాజమండ్రి పరిసరాలలో ఆఖరి షెడ్యూల్ జరుగుతుంది అన్నారు కె. బాపయ్య. ఈయన దర్శకత్వం వహించే దేవీ ఫిలిమ్ ప్రొడక్షన్స్ చట్టంతో పోరాటం చిత్రంలో చిరంజీవి, మాధవి, సుమలత, సత్యనారాయణ, రావుగోపాలరావు, నూతన్‌ప్రసాద్, అల్లు రామలింగయ్య, ఎ. ఎల్. నారాయణ, సారధి, చలపతిరావు, [illegible]త, అనూరాధ, అన్నపూర్ణ, కాకినాడ శ్యామల వగైరా నటవర్గం. పరుచూరి సోదరుల రచన, వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, వెంకట్ ఛాయ, సలీమ్ నృత్యాలతో ఈ చిత్రాన్ని నిర్మించే కె. దేవీ వరప్రసాద్ డిసెంబర్ మాసంలో ప్రేక్షకుల ముందుంచబోతున్నాం అన్నారు. □

దేసు వెంకట సుబ్బారావు సమర్పించు శ్రీ విఘ్నేశ్వర సినీ ఆర్ట్ క్రియేషన్స్



నిర్మాత **S.V. సుబ్బారావు** దర్శకత్వం **దామోదరన్** మాటలు పాటలు గోపి సంగీతం చక్రవర్తి కూర్పు నరసింహారావు

నైజాం విక్రమా ఫిలింస్, సికింద్రాబాద్ సీడెడ్ శ్రీ సాయిబాబా ఫిలింస్, కడప


1984 దీపావళి కథల పోటీలో రూ.650/- బహుమతి పొందిన కథ

తెల్లకాకి

ఆ రోజు –

నారాయణ నిద్ర లేస్తూనే యధావిధంగా కాకమ్మ మొగం చూచినాడు!

అయినా కానీ తనలాంటి ఒక మధ్య తరగతి కుటుంబీకుడికి ఉన్న ఊళ్ళోనే ఉండి బి. ఎ. వరకు చదువుకొనే అవకాశాన్ని కల్పించిన ప్రభుత్వం.... భూసార సంరక్షణ శాఖను తనలాంటి వాళ్ళ కోసర మన్నట్లుగా ప్రారంభించి, అందులో తనకు ఉద్యోగా న్నిచ్చిన ప్రభుత్వం.... తనను మాత్రం మనిషిగా నిలబెట్టి తాను మాత్రం తటాలున పడిపోయింది!



అనుకోని విధంగా ఆ ప్రభుత్వాన్ని చిత్తు చిత్తుగా ఓడించి మరొక ప్రభుత్వం గద్దె నెక్కింది!–

తానొక ఉద్యోగి ఏ ప్రభుత్వమైతే తనకేం? తన పని తనది ప్రభుత్వానికి విధేయుడై పని చేయవలసినది తన పని!– అని అనుకున్నాడు నారాయణ అయితే ఆ ప్రభుత్వం పుట్టుకతోనే 'పొదుపు! పొదుపు!' అని నినదిస్తూ పుట్టింది పుట్టుకతో వచ్చిన గుణం పుడకలతో పోవలసిందే కదా?– అందుకే ఆ ప్రభుత్వం పొదుపు పేర చాలా చాలా నిర్ణయాలు తీసుకొనింది 'అసలు భూమిలో సార ముంటే గదా సంరక్షించడానికి? ఉన్న సారాన్ని ఎప్పుడో తెల్లవాడు 'తెముల్చుకొని పోయెనే!' అన్న అభిప్రాయంతో భూసార సంరక్షణ శాఖను రద్దు చేసింది

పాపం! నారాయణ ఉద్యోగం ఊడిపోయింది!

నిద్ర లేస్తూనే కాకి మొగం చూస్తే ఆ దినమంతా కాగల కార్యాల్ని గంధర్వులే నిర్వహిస్తారని నారాయణ నమ్మకం అది సటపటమైనది కాదు ఒకనాటిది రెండు నాళ్ళది కాదు దాదాపు రెండు దశాబ్దా-

లకు పైబడి రెండేళ్ళుగా గుండెల్లో నాటుకొన్న నమ్మకం!

నారాయణ జీవితం రెండు దశాబ్దాలకు మునుపు మలి దశాబ్దంలో అడుగు పెడ్తున్న తొలి రోజుల్లో ఆఖరి అశ్వాసంలో ఉన్న అవ్వమ్మ మనవణ్ణి చేరదీసి చెకిళ్ళు నిమురుతూ చెవులో యిల్లు గట్టు-కొని చెప్పింది- కాకమ్మను గురించి! అప్పుడు నారాయణ అవ్వమ్మ చెప్పిన కాకమ్మ కథను ఊకుడు కథ కంటే కూడా ఉత్సాహంగా విన్నాడు కండ్లు యింతింతలుచేసి విన్నాడు ఆ పై కండ్లు చికిలించి ఆలోచించినాడు ఆలోచనా ఫలితంగా అవ్వకు పరీక్ష పెట్టాలనుకున్నాడు ఆ మరుసటి రోజు నిద్ర లేచీ లేవడంతోటే యింటి ముందర చింత చెట్టుమీద చేరి కావ్ కావ్' మని అరుస్తున్న కాకమ్మ మొగం చూచి-నాడు

కాకమ్మ మొగం చూచినామన్న ధైర్యంతో నారాయణ దిన పత్రిక మొగంలో తలదూర్చిన తండ్రి మొగాన్ని ధీమాగా చూస్తూ, అయ్యా! అయ్యా! ఊళ్ళోకి కొత్త సినిమా వచ్చిందయ్యా! నా స్నేహితు-లందరు ఫస్ట్‌షో చూడాలంటున్నారు! అన్నాడు

"ఊఁ! ఫస్ట్ డే! ఫస్ట్‌షో!! సెభాస్! వాళ్ళంతా పోతే నువ్వూ పోవాల్నా నాయనా!- బుద్ధుందానీకు? నిద్ర లేచీ లేవడంతోటే యిదేనా పాట? ఒళ్ళెట్లుందిరా పిల్ల వెదవా? వెళ్ళు వెళ్ళు వెళ్ళి చదువుకో! ఇన మాటల్లో వదిలిపెట్టకుండా వీపు సాపు చేసే మనిషి మారు మాట్లాడకుండా అయిదు రూపాయల కొత్త నోటు చేతి కిచ్చేసరికి నారాయణ ఎగిరి గంతేసినాడు

అమాంతంగా ఎగిరి చెట్టు మీది కాకమ్మ కంటే ఆ కాకమ్మను గురించి ఏకరువు పెట్టిన అవ్వమ్మకు పాద నమస్కారం చేయాలనుకొన్నాడు అయితే మనసు ఎసరవెల్లిలా వెనక్కు ముందుకు ఊగిసలాడింది ఒక్కటి జరగడం కాకతాళీయం కావచ్చు ఒకటీ రెండు పనరంగ మూడు అప్పుడు ఆలోచించ-చ్చులే! అనుకొని తన ఆలోచనకు వాయిదా వేసు-కొన్నాడు నారాయణ! ఆ తరువాత రెండో ప్రయ-త్నానికి సమాయత్తచిత్తుడైనాడు

ఒక్క ఊపులో వంటింట్లో జొరబడినాడు పొగ చూరుల్లో సతమతమవుతున్న తల్లి ఎదుట నిల-బడినాడు నిద్ర కళ్ళల్లో పొంగి పొర్లుతున్న ఆనందాన్ని ఆ తల్లి ఆశ్చర్యంగా చూస్తుంటే-

"మా అమ్మే! మా అమ్మ! బంగారు కొండ! అన్నా డామె చెంపల్ని నిమురుతూ!

అవున్నాయినా! అవును మీ అమ్మ బంగారు కొండ ఎంత అరగదీసినా అరగలేదు ఎట్లా కరగ-దీసినా కరగలేదు అందుకని యిద్దో ఈ పాత్రల్ని యిట్లా తోమి తోమి కరగదీస్తున్నా! అది సరేకానీ అసలు సంగతి చెప్పు బిడ్డా!

"పోమ్మా! నీకంటే అయ్యే నయం!"

"అవునుకదా మరి? ఈ చెంపా ఆ చెంపా వాయించకుండానే వాయించినంత పన్జేస్తాడు

ఏమీలే! అడగతానే అయిదు రూపాయలిచ్చి-నాడు రొమ్ము ముందుకు విరిచి, పెదవులపై తృప్తిని పూయించి, సగర్వంగా కొత్త నోటు చూపించినాడు నారాయణ

అయితే అయ్యగారి కీ పూట సినిమా ప్రోగ్రామన్నమాట ఈ కార్యక్రమాలతోనే సరి-పోతుందా? లేక ఈపూటేదో పరీక్ష రాయాలన్నావే? చదువుకొనే దేమైనా వుందా?"

పరీక్ష మాట చెవిని పడేసరికి నారాయణ ఒక్క క్షణం అదిరి పడినాడు అంతలోనే తెల్లవారితో చూచిన కాకమ్మ మనసులో మెదిలింది నారాయణ కెక్కడలేని ధైర్యం వచ్చేసింది

అమ్మా! ఈ పూట పరీక్ష బ్రహ్మాండంగా రాస్తాను చూడమ్మా! మా అమ్మే! మా అమ్మ బంగారు కొండంట! సాయంకాలం మా ఫ్రెండ్స్ అందరికీ టిఫిన్ చేసి పెడ్తుందంట! ఏమ్మా! చెప్పమ్మా" మూలుగును తోడు చేసి అడుగుతూ లెఫ్ట్ రైట్ అడుగు కదుతున్నాడు నారాయణ

అట్లాగేలే నాయనా!" అనిందా తల్లి - యిద్దరాడ పిల్లల తర్వాత మగ నలుసు కాబట్టి

ఆ మాట చెవిని పడడంతో నారాయణ మొగంలో పువ్వులు పూచినాయి వాటిని ముద్దులుగా మార్చి తల్లి కందించి వెళ్ళి పుస్తకాల ముందు కూర్చు-న్నాడు

నిజంగానే నారాయణ ఆ పూట పరీక్ష అద్భుతంగా రాసినాడు

అంతే! ఆ పూట బడి నుండి వచ్చీ రావడంతోటే అవ్వమ్మ పాదాలమీద సాష్టాంగ పడినాడు మనవడు దినమూ ఏదో ఒక చిలిపి చేష్టతో ఆట పట్టించే మనవడు అమాంతంగా పాద నమస్కారం చేయడంతో అవ్వమ్మ ఆనందం ఆ యిల్లు పట్టేదు ఆశీః ప్రవాహం ఆ తరువాత ఒకటి రెండు రోజులకు కానీ ఆగలేదు

అడిగీ అడగడంతోటే అయ్య అయిదు రూపాయ లివ్వడం అమ్మ తనకు తన మిత్రులందరికీ కమ్మని టిఫిన్ చేసి పెట్టడం తాను పరీక్ష బ్రహ్మాండంగా రాయడం ఊళ్ళో కొచ్చిన కొత్త సినిమాను మొదటి రోజున్నే మొదటి ఆట చూడడం-అంతా కాకమ్మ మొగం చూచిన చలవే! అన్న నమ్మకం ఆ లేత గుండెల్లో బాగా నాటుక పోయింది!

అందుకే నారాయణ ఆ నాటి నుండి ఈనాటి వరకు కండ్లు నులుముకొంటూ నిద్ర లేచి, కండ్లు తెరు-స్తూనే కాకమ్మ మొగం చూస్తున్నాడు

నారాయణ బియ్యే మొదటి శ్రేణిలో ఉత్తీర్ణుడైన తర్వాత నాలుగైదేండ్లు జీవనోపాధి కల్పించే కార్యా-లయం చుట్టూ పట్టు విడువని విక్రమార్కుడిలా తిరిగినాడు తన యింటినుండి ఆ కార్యాలయం వరకు ఉన్నదారి తాను నడిచి నడిచే బాగు పడిందన్న నమ్మకం ఆ కార్యాలయాధికారులకు కలిగిన ఏమ్మట అతనికి భూసార సంరక్షణ శాఖలో ఉద్యోగం దొరికింది ఉద్యోగం వచ్చీ రావడంతోటే అందాల-రాశి ఒకర్తె అర్ధ శరీరం నాది!' అన్న హరంతో నారాయణ జీవితంలో ధైరాయించింది ఆమె గడపలో కాలూనిన ఏడాదికే యింటి గోడలు జోలి పాటల్తో ప్రతి ధ్వనిస్తున్నాయి

'ఇదంతా కాకమ్మ మొగం చూచిన చలవే! అని నారాయణ నమ్మకం

తనకు జరిగిన యింత మంచిని చూచి ఆనం-దించడానికి అవ్వమ్మ ఈనాడు లేదు ముని మనుమడి ముద్దుల రుచి చవి చూచే అదృష్టానికి ఆ ముసల్ది నోచుకోలేదు ఉన్నట్టుండి ఒకనాడు చెప్ప-కుండా చెందకుండా గుడ్డెక్కి పొయ్యింది

ఆ రోజు నారాయణ కంటికి కడవడుగా ఏడ్చినాడు!

అయితే పెద్ద కర్మ రోజు ఎవరు పెట్టినా కూడు ముట్టని కాకమ్మ తాను పెట్టేసరికి తనివిదీర తినింది తింటూ తింటూ నారాయణ వైపు ఎంతో ప్రేమగా చూచింది అది చూచేసరికి నారాయణ కన్నులు చెమ్మగిల్లినాయి అవ్వమ్మను కాకమ్మలో ఊహించుకొని నారాయణ చేతులెత్తి నమస్క-రించినాడు కూడా!-

ఆరోజు నుండి నారాయణ నమ్మకం మరీ బలపడిపోయింది





ఇటీవల విజయవాడ ఫుట్‌వేర్ డీలర్స్ అసోసియేషన్ ప్రారంబ సభలో ప్రసంగిస్తున్న ముఖ్య అతిది శ్రీ కె ఆర్ కె మూర్తి (ఎ పి హెవీ మెషినరీ అండ్ ఇంజనీరింగ్ లిమిటెడ్ ఉపాధ్యక్షులు మరియు మేనేజింగ్ డైరెక్టర్) నగర మేయర్ శ్రీ లంకా గోవిందరాజులు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జె సుందర కృష్ణ నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ అధ్యక్షులు శ్రీ వెల్లంకి కృష్ణ మోహన్‌రావు నగర డెప్యూటీ మేయర్ శ్రీ జె సుబ్బరాజుగార్లని కూడా చిత్రంలో చూడవచ్చు

నారాయణ ఆఫీసు బయల్దేర్తాడు బయల్దేరిన వేళా విశేషవేమో మరి?– ఒక్కొక్క రోజు వరసగా వంద కాకులు కంట పడ్తాయి కంటపడిన ప్రతి కాకమ్మకూ తన భక్తి ప్రపత్తులు చాటుకొంటూ సావదానంగా వెళ్ళేసరికి ఆలస్యమవుతుంది

తెల్లకాకి

ఆఫీసుకు ఆలస్యంగా వేళ్తే చీవాట్లు తప్పవు ఆ చీవాట్లనైనా వంచిన తలెత్తకుండా భరించగలడు కానీ నారాయణ కంటె పడిన కాకమ్మను మాత్రం నిర్లక్ష్యం చేసి ముందుకు పోలేడు!

ఆరోజు –

నిద్ర లేస్తూనే కాకమ్మ మొగం చూచి కూడా ఉద్యోగం ఊడిపోతే నారాయణ కాకి దోశ నాకంగా విలపించినాడు ఈ నిరుద్యోగ పర్వాన్ని నిర్వహించడ మెట్లా? అని ఆలోచనలో పడినాడు ఇక కాకి మొగమే చూడదనుకొంటూనే మళ్ళీ అలవాటు మేరకు నిద్ర లేస్తూనే కాకమ్మ మొగం చూస్తున్నాడు


అయినా నిరుద్యోగపర్వంలో ఎన్ని వ్యాస ఘట్టాలో?

నిద్ర లేస్తూనే పసివాడి పాల కొక ఘట్టం కాఫీ నీళ్ళకొక ఘట్టం, పది గంట లైతే మార్కెట్టుకు వెళ్ళడం ఒక ఘట్టం మధ్యాహ్నమైతే ఎసట్లోకన్ని బియ్యానికొక ఘట్టం ఆ పూట ఎట్లానో ఒకట్లా గడిచిందనుకొంటే – ఆ మరుసటి రోజుకు ఊరిమీద-పడి అప్పు పుట్టించుకోవడమొక ఘట్టం! – ఈ ఘట్టాలన్నీ దాటాలంటే ఆ వినాయకుడే దిగి వచ్చి-నంత పని అవుతూ 'ఉంది! –

వినాయకుడు దిగి రాలేడు తానీ ఘట్టాల్ని దాట-లేడు నారాయణకి సంగతి బాగా తెలుసు అందుకే ఏనాడో ఒకనాడు రాత్రికి రాత్రే ఊరు దాటి పోవా-లనుకొంటాడు తండ్రి దగ్గరికి వెళ్ళిపోతే బాదలు కొంతవరకు తగ్గుతాయని భ్రమ పడ్తాడు

అయితే అక్కడ తండ్రి మాత్రం సుఖ డోలికల్లో ఊరేగుతున్నాడా?

పొంగిస్తోంది భాగ్యలక్ష్మి బంగారుపొంగులు మీ ముంగిళ్ల



తదుపరి డ్రా తేదీ

23.10.1984

8.11.1984

దీపావళీ శుభోదయాన


అందుకోండి ఆ తల్లి శుభాకాంక్షలు

డైరెక్టర్

ఆం॥ రాష్ట్ర లాటరీలు

హిమాయత్ నగర్

హైదరాబాద్-500 029



వికలాంగుల సంక్షేమం — మహిళా శిశు సంక్షేమం — బహుళార్థక సంక్షేమం

మీ అదృష్టం ఎటు మరలినా మీ సొమ్ము మాత్రం సద్వినియోగం

ఒక్క రూపాయితో రూ.**1,00,000** గెల్చుకోండి !!!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఏకైక లాటరి భాగ్యలక్ష్మి

CROWDHILL

లేదే?

తాను బియ్యే వరకు వెలిగించి గుమాస్తాగిరి సాధిస్తే ఆయన మెట్రిక్యులేషన్ చదువుతోనే గుమాస్తా అయినాడు అందరి తల్లో నాలుకని-పించుకొంటూ వంచిన తలెత్తకుండా రెండు దశాబ్దాలకు పైబడి పనిజేస్తే ఆయన హెడ్ గుమాస్తా అని-పించుకొనేసరికి హెడ్ పండిపోయింది ముప్పుతిప్పలు పడి నలుగురు కూతుర్లలో ముగ్గుర్ని గడప దాటించేసరికి పండిన తల మరీ పండి వంగిన నడుము మరీ వంగిపోయింది ఆయన పంచన చేర్తే?– వెళ్ళితే ఒక సమస్య వెళ్ళకపోతే ఆ ఊళ్ళో దినగండం నూరేండ్లుగా బతుకు గడపడం ఒక సమస్య ఇక ఏం చెయ్యాలో అని ఆలోచిస్తున్న తరుణంలో నారాయణ చెవిని పడింది పిడుగులాంటి వార్త!

కొత్తగా గద్దె నెక్కిన ప్రభుత్వం తాను ప్రారంభించిన పొదుపు ఉద్యమంలో భాగంగా ప్రభుత్వోద్యోగుల వయో పరిమితి యాభై అయిదేండ్లకే పరిమితం చేసింది ఈ దెబ్బతో తన తండ్రి ఉద్యోగానికి ఉద్వాసన మరో మూడేండ్లు ముందు కొచ్చింది

గోరు చుట్టుపై రోకటి పోటు!

ఏది దారి? ఇంకేది దారి? అని ప్రతి రోజు ఆలోచిస్తున్నట్లే ఆ రోజు కూడా ఆలోచిస్తుంటే పొద్దు గూట్లో పడింది

రెండేండ్ల అడ్డ బాల బిడ్డ ఆకలికి యేడ్చి యేడ్చి అట్లానే సొమ్మసిలి పడుకొన్నాడు వాడి ఆకలిని తీర్చడానికి తల్లి దగ్గర పాలు లేవు కొని తేవడానికి చేతిలో పైసల్లేవు తన ఉద్యోగమే కాకుండా తండ్రి ఉద్యోగం కూడా పోతుందనుకొంటూ పొగులుతున్న భర్తను పలకరించడానికి కూడా ఆ యిల్లాలికి ధైర్యం చాలడం లేదు కొడుకు పక్కన కూర్చుని గోడకు చేరగిలపడివుంటే ఆమె కండ్లల్లో నీళ్ళు కాల్వలు

ధాం....మ్మని ప్రేలినట్లు?

క్లాసు ప్రోగ్రెస్‌లో నిల్ అయి
పబ్లిక్‌లో క్లాస్ సంపాదించిన
విద్యార్థిని చూడగానే-
'టుస్'మని పువ్వులొచ్చి
ఆగిపోయిన టపాకాయ హఠాత్తుగా
ధాంమ్మని ప్రేలినట్లనిపించింది!

–ఎన్.వి.ఆర్. సత్యనారాయణమూర్తి

తెల్లకాకి

కట్టాయి ఏడుస్తూ ఏడుస్తూ ఎప్పుడో ఆమె వొళ్ళు మరిచింది

ఆ రాత్రి నారాయణ కంటి మీద రెప్ప పడలేదు కంటి మీద రెప్ప పడలేదని కాలం ఆగలేదు ఆగని కాలంతో కలిసి ఆలోచనలు పగ్గాల్లేని గొడ్డుల్లాగ పరుగులు తీస్తున్నాయి

తూర్పున పట మెగిరింది!

నారాయణ కటుంబాల్లాంటి కుటుంబా లెన్నో ఈ దేశంలో కలగలిసి కుమిలి కుమిలి యేడుస్తుంటే ఎర్రబారిన కండ్లల్లోని ఎరుపు రంగును తాత్కాలికంగా అరువు దెచ్చుకొన్న తూర్పు దిక్కు అరుణ కాంతులతో అలరారుతూ ఉంది

చెట్లమీది కాకులు గోల చేస్తున్నాయి!

కాకమ్మ అరుపు చెవిని పడేసరికి ఎగిరిపడి లేచినాడు నారాయణ!

కండ్లు నులుముకొంటూ లేచి కండ్లు తెరుస్తూనే కాకమ్మ మొగమే చూచినాడు చూస్తూ 'ఈ దిన గండం గట్టెక్కించు తల్లీ!' అని నమస్క రిస్తూంటే 'టెలిగ్రాం సార్!' అన్న పిలుపు చెవి పడింది గబ గబ వెళ్ళి వాకిల తలుపు తీసి టెలిగ్రా చేతి కందుకొన్నాడు ఆ టెలిగ్రాం చదువుకొంటు తిరిగి వచ్చి లేచిన చోటనే కూలపడినాడు!

ఏవండీ? ఏవయిందండీ? ఎక్కడినుండం టెలిగ్రాం?' అంటూ నారాయణ సతీమణి నాగమ ఎదురుగా నిలబడి అడుగుతూ ఉంది

ఒక్కసారి నారాయణ తలెత్తి ఆమె మొగంలోని చూచినాడు ఆమెను చూస్తుంటే ఆతని కండ్లల గిర్రున నీళ్ళు తిరిగినాయి గభాలున రెండు అ చేతుల్తో మొగాన్ని కప్పుకొని కుమిలి కుమి ఏడుస్తున్నాడు

నాగమణి యించుమించు అదే స్థితిలో టెలిగ్రా చేతి కందుకొంది

ఓరి భగవంతుడా! ఎందుకయ్యా మామీద నీ కిం కసి? ఉన్నోళ్ళ నొదిలిపెట్టి మాలాంటి బతుకుల చెలగాటా లాడుతున్నావే? – లేకుంటే ఈ వయస్సు మామగారికి హార్ట్ ఆటాక్కా? ఉన్న యేడుపు యింకొక యేడుపు తోడా? భగవాన్! ఈ చిత్రహిం పెట్టేదానికన్నా మా ముగ్గుర్నీ ఒక్క సారిగా

మణీ!" గద్గద స్వరంతో అరిచినాడు నారాయణ

ఏవండీ? లేకుంటే ఏంటండీ ఈ పా బతుకులు మనల్ని మనం ఉద్ధరించుకోలే ఇంకొకర్ని ఉద్ధరించలేం!''

నిజమేననుకో! కష్టాలు మనుష్యులకు రాకుం మాకులకా వస్తాయా? పరిస్థితిని తట్టుకొ నిలబడాల్లే కానీ తన మాటలు తనకే ఎబ్బెట్టు వినిపిస్తుంటే నారాయణ మాటల్ని పొడిగించలే నోరు మూసుకొన్నాడు


నాగమణి కండ్లు వాగులై వరదలు కట్టడాని సిద్ధపడుతున్నాయి!

'ఏవండీ? ఎకా ఎకిని ఎలబారి పోవాల్సిం గదండీ? యిప్పుడేం చెయ్యాలి? అయినా మాయదారి గుండె జబ్బు ఆయనకే రావాల్నా?

'అవును మణీ! ఆయనకు రాకుండా యింకెవ కొస్తుంది చెప్పు? – నానా అవస్థలు పడి నన చదివించినాడు ముగ్గురి కూతుళ్ళకు పెండ్లిండ చేయించినాడు ఇంకొక్క అమ్మాయి ఉంది ఇంక మూడేండ్లు సర్వీసుంది ఈ మూడేండ్లల్లో దా కట్ట మూడు ముళ్ళేసి చేసిన బాకీలు తీర్చుదామని కొన్నాడు ఇంతలోనే ఈ ప్రభుత్వం పుణ్యం కట్టు కొనింది ఆ షాక్ నుండి తట్టుకొని నిలబడాలం ఆయన నానా గడ్డి కరిచి నాలుగ చేతుల్తో సం దించి అయినా ఉండాలి లేకుంటే – తాత ముత తలు సంపాదించి పెట్టిన తరగని ఆస్తి అయి ఉండాలి అదీ లేదు ఇదీ లేదు ఏవీ లేని బతుకు ఏవవుతుంది చెప్పు?

బాబు గుక్క పట్టి యేడుస్తున్నాడు

బదులు చెప్పే ఓపిక లేక, ప్రభుత్వాన్ని నిందిం



శక్తి అసలే లేక ఆమె చేయగలిగిన ఒక్క పని చేయడానికి ఉపక్రమించింది అది బాబును సముదాముంచడం లాలింపులకు బేలింపులకు ఆకలి లొంగి పోయేటట్టుగా ఉంటే యింకేముంది?

ఏమి చెయాల్నో తోచక ఆ యిల్లాలు విసు-క్కొంటూ ఉంది

నారాయణ దండెం మీద షర్టు తీసి వేసుకొని బయటికి నడిచినాడు

*   *   *   *   *

ఆ వీధి చివర్న ఒక టీ అంగడి!

ఆ అంగడి ముందు కూర్చుని చూస్తే అక్కడి-నుండే మూడు దిక్కులకు మూడు రోడ్లు బయలు-దేరినట్లుంది

అందుకే ఆ మూడు వీధుల్లోని కాఫీ గత ప్రాణులు ఆ అంగడి ముందర అయిదు గంటలకే హాజరవు-తారు ఆ అంగడి ముందు వేసిన బెంచీలమీద తీరిగ్గా కూర్చుని ముప్పై అయిదు పైసల సింగిల్ కాఫీని దర్జాగా సిప్ చేస్తూ యాభై పైసల దిన పత్రికల్ని అటు నుండి యిటు, యిటు నుండి అటు తిరగేస్తుం-టారు

నారాయణ టీ అంగడి ముందర నిలబడినాడు ఎవరి కేమి కావాలో టీ అంగడివాడి కెరుకే – నారాయణ టీ అందుకొన్నాడు అందుకొన్న వేడి వేడి టీ ని ఆర్చి ఆర్చి తాగుతున్నా తన తల నిండుకు ఆలోచనలే!

తెల్లకాకి

తండ్రి హాస్పిటల్లో ఉన్నాడు అమ్మ ఒక అమా-యకురాలు సుఖాల్లో పొంగి పోవడం కష్టాల్లో కుంగి పోవడమే ఆమె తత్వం తోడుకు చెల్లెలొకటి అది అంతకంటే అమాయకురాలు ఆ గుండె జబ్బు మనిషిని హాస్పిటల్లో చేర్పించి ఎన్నెన్ని తిప్పలు పడుతున్నారో?–

ఆలోచించే కొద్దీ నారాయణ మనస్సు పరి పరి విధాల పోతూ ఉంది వెంటనే బయల్దేరమని మనస్సు తొందర పెడ్తుంది డబ్బు! అదే లేదు అయితే యేం చెయ్యాలి? అని ఆలోచిస్తూ ఉంటే నారాయణ మనస్సులో తళుక్కున ఒక ఆలోచన మెరిసింది

ఏది యేమైనా సరే!– అదొక్కటే మార్గం అయితే గుండె గుభిక్కు మనింది అయినా తప్పదు!

నారాయణ తన నిర్ణయంతో తాను మలగులాలు పడ్తూంటే టీ అంగడి మనిషి అరవై అయిదు పైసలు వాపసు యిచ్చినాడు ఆ పైసల్ని అట్లానే చేతిలో పట్టుకొని నారాయణ అంగడి వాని వైపు తదేకంగా చూస్తున్నాడు ఆ చూపుల్తో అంగడి వానికి సందేహం కలిగింది అందుకే–

ఎందు కట్లా చూస్తున్నావే? అని అడిగినాడు

"మిగతా చిల్లర?

ఎంత నువ్విచ్చింది?

'రెండ రూపాయలు

బలే బాగుందయ్యా యవ్వారం! రూపాయిచ్చి రెండ్రూపాయ లంటున్నావే?

'నిద్ర లేచి నోట్లో సరిగ్గా నీళ్ళు కూడా పొయ్యిలేదు నీతో అపద్ధం చెప్తున్నా నంటావా?

'అయితే నేన్జెప్తున్నానా?

నువ్వు చెప్తున్నావని నేన్జెప్పలా!– ఒకసారి బాగా గుర్తుకు తెచ్చుకో మంటున్నా!– నే నిచ్చింది రెండ్రూపాయలే!

ఏందయ్యా గుర్తుకు తెచ్చుకుండేది?– నువ్విచ్చి-న్నోటు! ఎట్లుణ్ణో సూళ్ళా? నల్లగా మసిబారి నలిగి పొయ్యుండె గదయ్యా?– తాకితే సినిగి పొయ్యే-టట్టుంటే బాగా సూసే గదా నేను లోపలేసు-కుణ్ణింది

ఈ డబ్బు సాక్షిగా చెబుతున్నా! నే నిచ్చింది మాత్రం రెండ్రూపాయలే! నువ్వు నమ్మితే నమ్ము నమ్మకపోతే పో! చేతిలో డబ్బుల్ని చూపిస్తూ సత్యం చేసినాడు నారాయణ

'సీసీ! యదవ డబ్బు! రూపాయి కోసరం సత్తెం చేస్తాడా? రొండ్రూపాయలే యిచ్చుంటాడు ఈ తొందర్లో నువ్వు మర్సిపొయ్యుండొచ్చు గదా?

అపద్ధం చెప్పాలనుకుంటే రెండు రూపాయలనే ఎందుకు చెప్పాలి? అయిదో పదో అని కూడా చెప్పొచ్చుగదా?

టీ అంగడి ముందర చేరిన లోకులు తమ లోక జ్ఞతను ప్రకటించుకున్నారు

అంగడతనికి అరికాలి మంట నెత్తికెక్కింది!

ఇద్దో యీ అమృతం సొచ్చిగా ' అనబోతుంటే ఆతని పక్కన్నే నిలబడుకొన్న ఆతని అర్ధాంగి గబుక్కున ఒక చేత్తో ఆతని నోరు మూసి, యింకొక చేత్తో రూపాయ నోటిత్తి నారాయణ చేతి కిచ్చింది

మంచి పన్నేసినావమ్మా! యదవ రూపాయ కేంటి సత్తేలు జాసాలు! దీంతో కొంపలు మునిగి పోబొయ్యేదీలే! మిగిలి మిట్టన పడబొయ్యేదీలే!

కర్మ సిద్ధాంతంలోని మర్మాన్ని కమ్మగా వినిపించాయి కొన్ని గొంతుకలు

ఆ ప్రక్కన చెట్టు మీది కాకులు 'కార్ కార్' మని అరిచినాయి

నారాయణ ఒక్కసారి చెట్టు వైపు చూచి కాకమ్మకు మనస్సులోనే నమస్కరించుకొని గిరక్కున వెనక్కు తిరిగి వంచిన తలెత్తకుండా ముందుకు నడిచినాడు అయిదో నిముషానికి యింట్లో అడుగు పెడ్తూ, మణీ అని పిలిచినాడు ఏడుస్తున్న బాబును యేదో విధంగా సముదాయించాలని ప్రయత్నిస్తున్న ఆ యిల్లాలు ఏవండీ?' అంటూ వచ్చి ఎదుట నిలబడింది

ఇద్దో యీ రూపాయి తీసుకో!'

తెల్లార్తాళకే ఖర్మ! ఎవరి ముందు చెయ్యి నాపినారండీ?'

చెయ్యే చాపినానో! జేబే కొట్నానో? నీ కెందు కదంతా? వెళ్ళు వెళ్ళి కాసిన్ని పాలు దెచ్చి ఆ పిడ్డకు తాగించు

ఆ యిల్లాలు భర్త అకారణ కోపానికి ఒక్క క్షణం అవాక్కయింది అంతలోనే సర్దుకొని పాల చెంబు చేతి కందుకొనింది మారుమాట్లాడకుండా బయటికి నడిచింది

ఆమె యింటి గడప దాటిందో? లేదో? నారాయణ రెండు చేతులతో ముఖాన్ని కప్పుకొని 'ఎంత నీచస్థితికి దిగజారుస్తున్నావురా బగవంతుడా!' అని 'బోర్'మన్నాడు

* * *

గంట తొమ్మి దయింది

తూర్పు దిశలో కర్మ సాక్షి కన్నెర్ర చేస్తున్నాడు

బుజ్జోడు కడుపార పాలు తాగి బజ్జున్నాడు

పేగు తెంచుకొని పుట్టిన బిడ్డ పేగులు చల్లబడితే కన్న పేగు కండ్లల్లో తృప్తి తొణికిస లాడ్తూ ఉంది

గోడకు చేరగిలపడి ఆలోచనల్తో సతమతమవుతున్న నారాయణ కలగని మేల్కొన్నట్టు ఎగిరిపడి నట్టికి లేచినాడు టిలిగ్రాం కాగితాన్ని మడిచి జేబులో పెట్టుకొన్నాడు 'మణీ! యిప్పుడే వస్తున్నా!' అంటూ బయల్దేరాడు

ఎంతో ధీమాగా బయల్దేరినాడే కానీ నారాయణకు బిరిబిరికి వెలిబిరికిగానే ఉంది తన ఆలోచనా పర్యవసానం యే పరిణామాలకు దారి తీస్తుందో? అని తటపటాయిస్తూనే ముందుకు నడుస్తున్నాడు

కరెంటు స్థంభం మీది కాకి 'కార్ కార్' మని అరిచింది

నారాయణ ఒక్క క్షణం నిలబడినాడు కరెంటు స్తంభం మీది కాకి వైపు చూచినాడు కుడి చేతి ముని వేళ్ళని ముద్దుగా చెంపలకు తాటించుకొన్నాడు మనస్సులోనే నమస్కరించుకొని ద్విగుణీకృతమైన ధీమాతో ముందుకు నడుస్తున్నాడు

ఆది ఒక సుమారుపాటి పట్టణం

ఆ పట్నాని కది పెద్ద బజారు ఆ పెద్ద బజారుకంతా అదొక పెద్ద అంగడి ఆ అంగడి ముందరెప్పుడూ ఒక చిన్న సైజు సంత జరిగినట్టుంది

ఆ అంగడి ముందు నిలబడినాడు నారాయణ!

మనస్సు వెనక్కు లాగుతూ ఉంది పరిస్థితులు ముందుకు నెట్టుతున్నాయి ఈ వైరుధ్య భావంలో నుండి బయట పడడానికి రెండే రెండు నిముషాలు!

నిండా మునిగిన వానికి సముద్రం మోకాటి లోతు!!

నారాయణ ఒక్క క్షణం ఆలస్యం చెయ్యలేదు గబ గబ జనాన్ని చీల్చుకొంటూ లోనికి వెళ్ళినాడు

ఏవండీ! మిమ్మల్నే! ప్లీజ్! చాలా అర్జంటండీ! గ్లూకోస్ బిగ్ సైజ్ ప్యాకెట్టు ఒకటి ఫ్యామిలీ సైజు ఓవల్‌టిన్ డబ్బా ఒకటి యిచ్చేస్తే నే వేళ్ళతారండి!' ఎవరో వెంట పడి తరుముతున్నట్టు ఆతురత ప్రకటించినాడు నారాయణ

అత డడిగిన వస్తువులు రెండు క్షణాలమీద కౌంటర్ చేరుకొన్నాయి బిల్లు వేసే వ్యక్తి బిల్లు వేసి, ఆ బిల్లును శెట్టిగారికి అందించినాడు అప్పటికే నారాయణ అక్కడ తయారుగా నిలబడి ఉన్నాడు

ఈ బిల్లెవర్ది? ఊఁ! డబ్బివ్వండి!"– తన ముందు చేరిన రద్దీని తెమల్చాలన్న అభిప్రాయంతో శెట్టిగారు హడావిడి పడుతున్నాడు

"ఇప్పుడే యిచ్చినాను గదండీ!" నింపాదిగా అన్నాడు నారాయణ

ఈ బిల్లు తాలూకు డబ్బిచ్చినారా? స్వాధీనంలో వుండే మాట్లాడుతున్నారా?"

అగ్గిమీద గుగ్గిలమైనాడు శెట్టిగారు!

"ఏవండీ? మాటలు కాస్త జాగ్రత్తగా రానీయండి స్వాధీనం లేకుండా నేను మీ అంగడికి రాలేదు స్వాధీనం లేకుండా మీవద్ద నేను వంద రూపాయల నోటివ్వలేదు మీరే కాస్త స్వాధీనాన్ని కొంచెం గుర్తు చేసుకోండి '

మెత్త మెత్తగానే దబాయిస్తున్నాడు నారాయణ

'వంద రూపాయలా?

"అబ్బె! కాదు కాదండీ! ఒక్క రూపాయ నోటు!!– ఇది రామరాజ్యం ఈ రాజ్యంలో ఒక్క రూపాయ నోటిస్తే యిద్దో ఈ సామాన్లన్నీ వచ్చేస్తాయి!"

వెళాకోళాని క్కూడా వేళా పాళా ఉండాలయ్యా!"

'అదే నేనూ అంటా ఉండేది!

ఒకరికి మించి ఒకరు రెచ్చిపోతుంటే మూడో మనిషి తల దూర్చడం తప్పదు అందుకే–

"ఎందుకండీ ఆలా రెచ్చిపోతారూ? సావకాశంగా గుర్తు దెచ్చుకోండి పొరపాటు ఇరు పక్షాలకు సంబంధించింది కదండీ!"


మొగుడు చచ్చి మొత్తుకుంటూ వుంటే ఎవడో రాళ్ళు వేసినట్టుంది సార్ వ్యవహారం!– నిద్ర లేచి ఎవురి మొకం చూచినానో యేమో?– నా కర్మ కొద్దీ యిద్దో యీ టిలిగ్రాం చూడండి సార్!– మా నాన్నకు హార్ట్ అటాక్కంట!– నా దగ్గర అంతంత మాత్రంగా ఉంటే పక్కింట్లో అప్పు దెచ్చుకొన్నానండీ?"

ఆ మాట అంటూంటే నారాయణ గొంతు బొంగురు పోయింది

అక్కడ చేరిన వాళ్ళందరి దృష్టి నారాయణ వైపు మళ్ళింది అది గమనించినాడు నారాయణ

"చూడండి! మీరే చూడండి ఈ టిలిగ్రాం చూడండి ఈ పరిస్థితుల్లో అప్పరాల్ వంద రూపాయల కోసం అబద్ధం చెప్తానాండీ!"

శెట్టిగారి తల దిమ్మెక్కడంతో రెండు చేతుల్తో తల పట్టుకొని ఆలోచిస్తున్నాడు అదీ ఒక కంట గమ-



నించినాడు నారాయణ

"ఈ ప్రభుత్వం కట్టుకొన్న పుణ్యామండీ యిది! గవర్నమెంటు సర్వీసును యాభై అయిదేండ్లకే పరిమితం చేసినారా? ఆ మాట చెవిన పడేసరికి షాక్!"

నారాయణ కండ్లల్లో నీళ్ళు చెంపలమీద జారి బొట్టు బొట్టుగా కింద పడుతున్నాయి

"ఏంవి గవర్నమెంటో పాడు గవర్నమెంటు!– ఉండేదంతా ఉండంగా ఉద్యోగస్థులమీదే పడింది ఇట్లా ఎంతమంది నిలవన కూలిపోయినారో యేవో పాపం! వీళ్ళందరి ఉసురు కొట్టక పోతుందా?

"ఇట్లా గదండీ తగిలిన కాలికే తగలడవంటే!– అక్కడేవో తండ్రి గుండె జబ్బుతో గింజాకుంటా వుంటే యిక్కడీ గుంజాలాటు! బాగుండ్లా?"

అక్కడ చేరిన జనం తల కొక్క తీరుగా సానుభూతి ప్రకటిస్తున్నారు

నారాయణ కాస్త ధైర్యాన్ని పుంజుకొన్నా నీళ్ళు నములుతూ కన్నీరు కారుస్తున్నాడు

"అయ్యా! శెట్టిగారూ! ఎందుకు దీని కింతగా ఆలోచిస్తున్నారు! మీ స్థోమతుకు కిదేంత?– కాకికి కాకరించి ఉమ్మినంత! – అతన్ని చూస్తుంటే బాగా చదువుకొన్న వాడుగా కన్పిస్తున్నాడు పైగా యిబ్బందిలో ఉన్నాడు! "

"అదిగాదండీ నే ననేది "

"అది గాదు ఇది గాదనే మాటల్ని వొదిలి పెట్టండి కష్టంలో వున్న ఒక వ్యక్తి మీ దగ్గరికి డొనేషన్కే వచ్చినాడనుకోండి!"

"అది వేరే విషయం "

"అదే యిదనుకోండి అంగడి ముందర అనవసరమైన రచ్చ అక్కడ పారేసి పొమ్మనండి'– ఒక సహృదయుడు చొరవ చేసుకొన్నాడు

శెట్టిగారు మారు మాట్లాడకుండా మిగతా చిల్లర్ని, సామాన్లని విసిరి పారేసినట్లు పక్కకు నెట్టి 'ఊఁ! తీసుకోండి' అన్నాడు

'ఆమాటనడమే చాలు!' అన్నట్లుగా నారాయణ ఆ సామాన్లని, డబ్బుని చేతికందుకొన్నాడు అందరివైపు కృతజ్ఞతా పూర్వకంగా ఒక్క చూపు చూచినాడు ఆ మీదట వంచిన తలెత్తకుండా ముందుకు నడచినాడు

* * *

రాత్రి!–

నల్లని కొండల్ని నుగ్గుగా నలగ్గొట్టి వెదజల్లి-నట్లున్న చీకటి అక్కడ యిక్కడన్న తారతమ్యం లేకుండా విస్తరిల్లి నారాయణ గుండెల్లో కూడా చోటు చేసుకొనింది ఆ చీకటిలో రవ్వంత వెలుగు కోసర మన్నట్లుగా ఆ రాత్రంతా నారాయణ కన్నులు చించుకొని చూస్తున్నాడు

అలుపు సొలుపు ఎరక్కుండా ఆ రైలు పరుగులు తీస్తానే ఉంది!

ఆ రాత్రంతా రైల్లో గడిపి భల్లుమని తెల్లవారే సరికి తన ఊళ్ళో దిగినాడు నారాయణ ఆదరా బాదరా బయటపడి రిక్షా ఎక్కి యిల్లు చేర్నాడు ఇంట్లో అడుగు పెట్టానే ఎదుట పడిన అమ్మను చూచి 'అమ్మా!' అంటూ కుప్పగా కూలిపోయినాడు

తల్లిని చూచి కొడుకు కొడుకును చూచి తల్లి తల్లీ కొడుకుల్ని చూచి యింటి కోడలు కోడలి చంక బిడ్డ – ఒకర్ని చూచి ఒకరు ఎలుగెత్తి ఏడుస్తున్నారు

అప్పటికి నారాయణ అక్కలు, చెల్లెళ్ళు, బావలు చుట్టూ చేర్నారు

అందరు కలిసి తల కొక విధంగా సముదాయిస్తుంటే ఏడుపు ఎక్కిళ్ళుగా మారింది నారాయణ తన్ను తాను నిగ్రహించుకొన్నాడు

ఏంవిటమ్మా ఈ ఘోరం? కన్న కొడుక్కి కంటి చూపు కూడా లేకుండా చేసినారే? ఎందుకమ్మా యింత అన్యాయాని కొడిగట్టారు?"

బదులు చెప్పలేక తల్లి కుమిలి కుమిలి ఏడుస్తూ ఉంది

బావా! ఆ మాట నన్నడుగు బావా! ఏం చెయ్యమంటావ్ చెప్పు? టెలిగ్రాం యిచ్చి మూన్నాళ్ళయింది!"

'మూనాళ్ళయిందా?" అని ఆశ్చర్యంగా అంటూ టెలిగ్రాం కోసం వెదుకుతున్నాడు నారాయణ

'అప్పటికీ ఒక్క రాత్రి, ఒక్క పగలు ఎదురు చూచినాం బావా!– యిరుగు పొరుగు పోరు పడలేక యింట్లో శవాన్నిపెట్టుకొని ఉండలేక "

నాకు నిన్న తెల్లవారే అందిందే!" అంటూ టెలిగ్రాంను పరిశీలిస్తున్నాడు నారాయణ ఆఫీసు అడ్రసుకు యిచ్చిన కారణాన అది ఊరంతా సర్వే చేసుకొని వచ్చి చేరేటప్పటికి దినాలు మార్నాయి

నారాయణ నిర్విణ్ణుడైనాడు

ఆరోజు నుండి తల్లిని కొడుకు సముదాయిస్తున్నాడు కొడుకును తల్లి సముదాయిస్తూ ఉంది వీళ్ళిద్దరూ ఏడుస్తుంటే కోడలు ధైర్యం చెబుతూ ఉంది ఆ కోడలు కూడా ధైర్యాన్ని కోల్పోతే ఆడబిడ్డలు ఓదారుస్తున్నారు అయినా ఆ యింట్లో నుండి ఏడుపు తెంపులు తెంపులుగా వినిపిస్తానే ఉంది

ఆరోజు పెద్ద కర్మ!

పిచ్చయ్య శాస్త్రులు చెప్పినట్లంతా విని, వినినట్లంతా చేసి నారాయణ పితృ దేవుడికి కర్మ క్రియలు నిర్వహించినాడు

ఆ తరువాత కాకికి కూడు పెట్టమన్నాడు శాస్త్రులు

అరటి ఆకులో కూడు పెట్టుకొని, ఆ అరటాకును రెండు అర చేతుల్లో అతి జాగ్రత్తగా పట్టుకొని నారాయణ కాకిని వెదుక్కొంటూ బయల్దేరినాడు వెంట ఒక మనిషి చెంబుతో నీళ్ళు తెస్తున్నాడు నారాయణ నడుస్తూ నడుస్తూ ఉండి ఒక చెట్టు మీద కాకమ్మ కంట పడేసరికి నిలబడినాడు వెంట వస్తున్న మనిషి చెంబులోని నీళ్ళు నేలమీద చల్లినాడు

ఆ స్థలం పవిత్ర మయిందన్నమాట!

నారాయణ అరటాకును ఆ పవిత్ర స్థలంలో పెట్టాడు


చెట్టుమీది కాకే ఎగిరివచ్చి ఆకు ముందు వాలింది


నారాయణ చేతులెత్తి నమస్కరించడాని సిద్ధపడుతున్నాడు

అయితే ఆ కాకి అన్నం ముట్టుకుంటే ఒట్టు! ముట్టలేదు సరిగదా? నారాయణ వైపే తీక్షణంగ చూస్తూ ఉంది

"ఒరే వెధవా? ఎంతో నీతిగా, నిజాయితీగ బతికినన్నాళ్ళు బతికినాను, ఎన్ని కష్టా లొచ్చిన ఒకర్ని మోసం చేసి కానీ, యింకొకరి మనస్సును కష్ట పెట్టి కానీ ఎరగను నా కడుపున పుట్టిన నువ్వు యింత దౌష్ట్యానికి పాలు పడేతే నీ మొకం చూస్తానా? నీ చేతి కూడు ముట్టానా?" అని తండ్రి నిలదీ అడుగుతున్నట్లుంది

నారాయణ కంటి మీద రెప్ప పడకుండ చూస్తానే ఉన్నాడు ఇన్నాళ్ళు తన కంటికి నల్లగ కనిపించిన కాకమ్మ – ఆ రోజు తెల్లగా కనిపిస్తూ ఉంది! [





భలే
బేరం!
ఒక అందమైన
స్టీలు గిన్నె కేవలం
రూ.2.25 లకు
ఈ
విధమైన
3
సబ్బులతో
Super Power
Regal
DETERGENT CAKE
SAVE! A Stainless Steel Bowl for only Rs. 2.25
with 3 such cakes
A Shaw Wallace Product
ACIL/0838/84-Tel
సూపర్ పవర్
రీగల్
మురికిని నిర్మూలిస్తుంది
బట్టలను కాపాడుతుంది
Shaw Wallace
షా వాలెస్ వారి
విశిష్ట ఉత్పాదన
సూపర్ పవర్ రీగల్ బహుమతి లేకుండాను లభించును

వ్యక్తిగతం

శ్రీమతి కల్పనాదాస్ గుప్తా (43) ఢిల్లీలోని ప్రధాన జాతీయ గ్రంధాలయంలో గ్రంధాలయాధికారిగా నియమితురాలైన తొలి మహిళ ఈమె పాట్నా విశ్వ విద్యాలయం నించి రాజనీతి శాస్త్రాలలో ఎం ఏ డిగ్రీని, జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం నించి గ్రంథాలయ విజ్ఞానంలో పట్టాని, న్యూయార్కులోని సైరక్యూస్ విశ్వవిద్యాలయం నించి లైబ్రరీ సైన్స్‌లో ఎం ఎస్ డిగ్రీని అందుకున్నారు వివిధ గ్రంధాలయాలలో, పరిశోధనా సంస్థలలో పని చేసి, తమ రంగంలో గణనీయమైన కృషి సలిపి ఎన్నో పరిశోధనాపత్రాలని ప్రకటించారు ఈ నిరంతర కృషికి తమ వివాహం, తర్వాత చంటి పాప కానీ ప్రతిబంధకాలుగా ఈమె భావించలేదు సమాచారాన్ని చదువరులకి అందించే విధానంలో, అమూల్యమైన అంశాలని పదిలపరిచే పద్ధతిలో మార్పులు రావాలని అన్నారు నిధుల కొరత, స్థలం సమస్య, సిబ్బంది తగినంతగా లేకపోవడం లాంటి ఇబ్బందులని అధిగమించాలని ఆమె అంటున్నారు దేశంలోని జాతీయ గ్రంధాలయాలలో గ్రంధాలయాధికారి పదవిని చేపట్టిన తొలి మహిళగా ప్రత్యేకంగా తమకి వ్యక్తిగత సమస్యలేవీ లేవని ఆమె చెప్పారు ఉద్యోగ విధులనుబట్టి కుటుంబంలో అందరికీ కొన్ని సర్దుబాట్లు అవసరమవుతూ ఉండటం సహజమని ఆమె అన్నారు ..





లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ పరుగు పందెంలో ఫైనల్స్‌కి చేరుకుని చరిత్ర సృష్టించిన తొలి భారత క్రీడాకారిణి పి టి ఉష ఈమె సెకండులో నూరవ వంతు తేడాతో పతకాన్ని కోల్పోయినా అసామాన్యమైన ప్రతిభని ప్రదర్శించింది ఈమెకి ఇటీవల కొత్త ఢిల్లీలో విశ్వనాధ్ అవార్డుని ఇచ్చి సత్కరించారు. కళ, సంస్కృతి, క్రీడారంగాలలో అత్యంత నైపుణ్యాన్ని ప్రదర్శించిన వారికి ఈ అవార్డుని బహూకరిస్తారు .

వారఫలం

2-11-1984 శుక్రవారం మొదలు 8-11-1984 గురువారం వరకు

★ **మేషం :** బహు సులభంగా జరిగే పనులు కూడ బాగా ఆలశ్యం అవుతాయి ఆర్థికంగా బాగా మాంద్యమయిన రోజులు నూతన వ్యవహారాలలో యిబ్బందులు రానున్నవి క్రయ విక్రయాలలో బాగా యిబ్బందులు ఏర్పడుతాయి స్త్రీలకు వృత్తియందు పెంపు, ఉద్యోగ లాభం చేకూరుటకు అవకాశం గల వారం

★ **వృషభం :** అధికారమందు అభివృద్ధి, అప్రయత్న ధనాదాయం నూతన మిత్ర సాంగత్యం, బంధువులు యింటికి రావటానికి అవకాశం గల్గటం, వైజ్ఞానికంగా మేలు సంభవించటం, గమనింపదగిన ముఖ్యాంశాలు స్త్రీలకు చేసే పనులందు ఆటంకాలు ఏర్పడటం గమనింపదగిన అంశం ధన నష్టం కూడా చెప్పదగిన అంశమే

★ **మిధునం :** విధీ విరామం లేకుండా పనులు చేయగలుగుతారు, అయినా ప్రయోజనం? రాజకీయంగా అన్నీ అడ్డంకులే ఎదురవుతాయి కొన్ని వ్యవహారాలలో యితరులు చెప్పినట్లు వినవలసిన అగత్యం కూడా ఏర్పడగలదు స్త్రీలకు నగలు ఏర్పరచుకోవటం, నూతన వస్త్రాలు కొనుగోలు చేయటం సంభవం

★ **కర్కాటకం :** దూర ప్రాంతాలకు కొందరు ప్రయాణం చేయగలుగుతారు కొందరు వస్తువిక్రయమందు లాభార్జన చేయగలుగుతారు విద్యావిషయంగా పెంపు గమనిస్తారు విరోధి వర్గంతో జాగ్రత్త వహించవలసిన అవశ్యం ఉన్నది కొట్లు, తిట్లు వ్యవహారాలలో యిబ్బందులుండగలవు స్త్రీలకు ప్రతిభ రాణించగల అవకాశాలుంటాయి, గమనించండి

★ **సింహం :** రాజకీయంగా మేలున్నది అవకాశవాదులను, స్తోత్రప్రియులను దాపునకు రానీయకండి వైజ్ఞానికంగా మీకు మేలున్నది వ్యవహార రీత్యా మేలు జరుగుట కూడా గమంచదగిన అంశం స్త్రీలకు నాల్గు విధాలా లభించే వారంగా గ్రహించాలి

★ **కన్య :** వారమంతా యిబ్బందులతో, ధనాభావంతో, చుట్టుప్రక్కల వారితో గొడవలతో, మొదటి రెండు రోజులు జరిగిపోతుంది. బాగా వయసు చెల్లిన వారు ఆరోగ్య విషయంలో జాగ్రత్త పడుట మేలు స్త్రీలకు వైజ్ఞానికంగా కొందరకు, రాజకీయంగా కొందరకు అనుకూలత చెప్పదగిన వారం

★ **తుల :** ఎవరేమి చెప్పినా వినటం తప్ప స్వబుద్ధి ఉపయోగించుట లేదు గ్రహ బలం బాగా లేదు రావలసిన డబ్బు చేతికి అందదు నూతన వ్యాపారంలో ఒడిదుడుకులు ఏర్పడుతాయి స్త్రీలకు రాజకీయంగా అనుకూలత. కించిత్తు ధనలబ్ధి, వృత్తియందు పెంపు

★ **వృశ్చికం :** సర్వ సాధారణంగా మీరు బలవంతులే, కాని మీ ఆలోచనలు సమయానికి అక్కరకు రాకపోవటం తెలివితేటలు రాణించకపోవటం, యితరుల చేత చిక్కిన ధనం రాకపోవటం గమనింపదగిన అంశాలు, స్త్రీలకు ఎంతో కాలంగా రాని ఉద్యోగానుకూలత సంభవించటం. రాజకీయంగా అనుకూలత సంభవం ప్రజా రంగాన ప్రసిద్ధి ఏర్పడుతుంది


★ **ధనుస్సు :** నూతన వ్యాపారానికి అవకాశమున్నది యత్న కార్యంలో యిబ్బందులు ఏర్పడుతాయి చాలమందికి శుభ కార్య మూలాన అధిక వ్యయం సంభవం రాజకీయంగా పెద్దగా మేలు చేకూరునని చెప్ప వీలు లేదు స్త్రీలకు సుఖ శాంతులు, వృత్తియందు పెంపు, కుటుంబానందానికి అవకాశం గల వారం

★ **మకరం :** మీ నిజాయితీ అన్ని రంగాలలో సరిగా పని చేయదు మిత్రులనుకొన్న వారుగాని, సహాయులనుకొన్న వారుగాని ఏవిధంగా మేలు చేయరు, గమనించి జాగ్రత్తగా మెలగండి వస్తువాహనాలు సమకూర్చికోగలుగుతారు స్త్రీలకు ధన లబ్ధి, ఉద్యోగమందు అనుకూలం, అంటే ఏదో 'ప్రమోషన్' లభించటమో సాధ్యం స్త్రీలకు సర్వానుకూలత సంభవం

★ **కుంభం :** ధనాదాయమున్నది కోర్టు కచేరి వ్యవహారాలందు మీకు అనుకూల వారమే ఎంతో కాలంగా చేతికి అందని సైకం ఈ వారం అందటం అవసరాలు తీర్చటం గమనింపదగిన అంశం కుటుంబానందం కుంటు పడుతుంది గ్రహించండి స్త్రీలకు . ప్రత్యేకంగా రాగల యిబ్బందులు లేవు కాని ధనాభావమున్నది

★ **మీనం :** ఒకానొక విషయం సులభంగా నెరవేరగలదు. చాలమందికి రచనా విధానాన, పత్రికా ప్రచురణ మూలంగా, రాజకీయంగా, వస్తు సేకరణ మూలంగా మేలు సంభవం విలాస యాత్రార్థమో, క్రయ విక్రయార్థమో, శుభ కార్య నిమిత్తమో కొందరకు ప్రయాణాలు చెప్పదగిన అంశం స్త్రీలకు · నూతనంగా ప్రయత్నించిన కార్యాలందు అనుకూలత చేకూరగలదు, గమనించి శ్రమించండి

–విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి



శ్రీ సారథీ స్టూడియోస్ సమర్పించు
ప్రవీణా ఫిలిం సర్క్యూట్
అమ్మాయిలూ! ప్రేమించండి!
కె. భాగ్యరాజ్
కలర్
ఆత్రేయ • ఇళయరాజా
నవయుగ
Sudha ads
Balazi.S

ఎదవీణ మ్రోగిన వేళ

సీరియల్

"కృష్ణజ"

(గత సంచిక తరువాయి)

సంధ్యా సుందరి చేయి తిరిగిన చిత్రకారుడు రచించిన తైల వర్ణ చిత్రంలా రమణీయంగా ఉంది

స్వామీజీ శిష్యులు గానం చేస్తున్న శ్లోకాలు అలలు – అలలుగా గాలిలో తేలి వస్తూంది

* ఓం యేనేక్షతే శృణో తీదం
    జిఘ్రతి వ్యాక రో తిచ
స్వాద్వ స్వాదూ విజ్ఞానాతి
    తత్ప్ర జ్ఞానము దీరితమ్'
చతుర్ము ఖేన్ద్ర దేవేషు
    మనుష్యాశ్వ గవా దిషు
చైతన్య మేకం బ్రహ్మతః
    ప్రజ్ఞానం బ్రహ్మమయ్యపి'

అర్థం తెలీకపోయినా చక్కని భావస్ఫోరకంగా పఠిస్తున్న శ్లోకాలు వీనులకు ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయి

చల్లని చిరుగాలి ప్రకృతిని కౌగలించుకుంటోంది ఆశ్రమం వృక్ష శాఖల శీతల చ్ఛాయలో నిశ్చలంగా, ప్రశాంతంగా ఉంది

దూరంగా అక్కడొకటి ఇక్కడొకటిగా ఉన్న కాటేజీలు వేకువనే నిద్ర లేవడం యోగాసనాలూ కసరత్తులూ ఆ తరువాత కాల కృత్యాలు తీర్చుకోవడం, భగవద్ధ్యానం, దేవీ పూజ ఉదయ సాయం సంధ్యల యందూ స్వామీజీ ఉపదేశామృతం గ్రోలడం పురాణ కాలక్షేపం భజన కార్యక్రమాలూ

ఆశ్రమవాసులకు రోజు నిమిషంలా గడచిపోతుంది రోగులకూ, బాధితులకూ స్వాస్థ్యం చేకూర్చడం స్వామీజీ అదనపు కార్యక్రమం

సేవ భక్తి ఆరాధన ఈ మూడూ ఆశ్రమవాసులు తప్పని సరిగా అలవరచుకోవలసిన, ఆచరించవలసిన ధార్మిక నియమాలు

జరిగిన కథ-1

పెళ్ళయి మూడేళ్ళు అయినా భర్త మాధవ్ ఆదరణకు నోచుకోని సాకేత లోకం దృష్టిలో గొడ్రాలవుతుంది. ఏదైనా కీడు ఉంటే తొలిగిపోయి స్వామీజీ అనుగ్రహంతో పిల్లలు కలుగుతారని సాకేతను స్వామి విరలానందస్వామివారి దగ్గరకు తీసుకెళుతుంది ఆమె అత్తగారు జానకమ్మ.

ఆశ్రమంలోని నియమ నిష్ఠలూ వేదాంత చర్చలూ ఉపదేశాలూ భక్తి బోధలూ, భజన కార్యక్రమాలూ సాకేతకు నచ్చకపోయినా అక్కడి ప్రశాంతత నిర్మలత సాకేతకు బాగా నచ్చాయి

అత్తగారి అధికారం, అజమాయిషీ, భర్త నిరసన, వంటిల్లూ వీటి-నుండి విముక్తి పొందినట్లుగా, ప్రశాంత వాతావరణంలో తపోవనంలో ముని కన్యలా ఆనందంగా గడప సాగింది సాకేత కానీ, ఇలా ఆశ్రమానికి రావ-డానికి గల కారణంలోని దయనీయత మాత్రం ఆమె మనస్సును పట్టి బాదించేది

సాయం సంధ్యలో తోటలో తిరుగుతూ పొన్న చెట్టును సమీపించింది సాకేత

పొన్నచెట్టు క్రింద సిమెంట్ అరుగు మీద పద్మాసనంలో కూర్చున్న స్వామీజీ శిష్యులకు జ్ఞానబోధ చేస్తున్నారు

ఆయన మంద్ర స్వరంతో ఒక్కొక్క శ్లోకమే చదువుతూ దాని తాత్పర్యం వివరిస్తుంటే శిష్యులు మంత్ర ముగ్ధులై వింటున్నారు

ఆ స్వరంలో ఒక అలౌకిక సమ్మోహన శక్తి
ఆ మూర్తిలో ఒక దివ్య తేజస్సు

ఓం నిత్య శుద్ధి విముక్తోహం
    నిరాకారోహ మక్షరః
భూమానన్ద స్వరూపోహ మహమే
    వాహమ వ్యయః

నజాయితే, ఆత్మ పుట్టదు నమ్రియతే, చావదు అను ప్రమాణముల వలన నిత్యమై, అసంగమగుట వలన శుద్ధమై తనను బంధించు వస్త్వంతరము తనకంటే వేరుగా యదార్థముగా లేనందున ముక్తమై ఆకారము లేనిదై భూత, భౌతిక రూపమగు క్షరము కంటే భిన్నమై పరిపూర్ణా-నంద స్వరూపమైన బ్రహ్మము నేనే అని

ఓం నిత్యోహం నిరవద్యోహం
    నిరాకారోహ మక్షరః
పరమానంద రూపోహ మహమే వాహమ వ్యయః

నేను శాశ్వతుడను, కళంకము లేనివాడను, పరిమితమగు ఆకృతి లేని వాడను ప్రణవ ప్రతిపాద్యుడను, పూర్ణానంద స్వరూపుడను ఓంకార ప్రతి-పాద్యుడను, అహం ఏవ అహమ్ నేను నేనే

సంధ్య చీకట్లు చిక్కబడ్డాయి
    జ్ఞాన బోధ పూర్తి అయ్యింది

శిష్య కోటితో స్వామి వారు అభ్యంతర మందిరానికి వెళ్ళిపోయారు సాకేత కాటేజీ వైపు అడుగులు వేసింది

*   *   *   *   *

ప్రాతస్స్మరామి హృది సంస్ఫుర దాత్మ తత్త్వం
సచ్చిత్సుఖం పరమహంస గతిం తురీయమేః

యత్స్వప్న జాగర సుషుప్తిషు నైతి నిత్యం
తద్బ్రహ్మ నిష్కళ మహం నచభూత సంఘః''
ఓం ప్రాతర్భజామి మనసో వచసామ గమ్యం
వాగో విభాన్తి నిఖిలా యదనుగ్రహేణ''
యం నేతి నేతి వచనైర్నిగమా అవోచుః
తం దేవ దేవ మజ మచ్యుత మాహురగ్ర్యాః'
ఓం ప్రాతర్నమామి తమసః పరమర్క వర్ణం
పూర్ణం సనాతన పదం పురుషోత్తం మాఖ్యమ్
యస్మిన్నిదం జగదశేష మఖండ మూర్తౌ
రజ్జ్వాం భుజంగమ ఇవ ప్రతి భాసితం వై'

ప్రాతః స్మరణ ధ్యాన శ్లోకాలు మంద మందంగా మృదు మధురంగా గాలిలో తేలుతూ వచ్చి ఆశ్రమ వాసులను నిద్ర లేపుతున్నాయి

ప్రాతః స్మరణతో ప్రారంభమైన ఆశ్రమ వాసుల దిన చర్య రాత్రి దైవ ప్రార్థనతో, శిష్య కోటి ప్రమాణ సూత్ర పఠనంతో ముగుస్తుంది



ఎదవీణ మ్రోగిన వేళ....

ఆశ్రమంలో జరిగే కార్యక్రమాలు పట్ల సాకేత అనాసక్తంగా ఉన్నా జానకమ్మ మాత్రం ఆశ్రమంలో జరిగే ప్రతి కార్యక్రమంలోనూ తప్పనిసరిగా ఆసక్తిగా పాల్గొంటుంది

స్వామీజీ దర్శనార్థం వచ్చిన ప్రజలు ఇంకా వేళకాక పోవడంతో గుంపులు గుంపులుగా కూర్చుని ఒకరి బాధలు ఒకరు సానుభూతితో వింటున్నారు ఆసక్తిగా వివరాలు తెలుసుకుంటున్నారు

కాటేజీలో కూర్చుని అనాసక్తంగా చూస్తున్న సాకేత ఒక్క సారిగా ఉలిక్కి పడింది

దూరంగా ఆమె ఆమె ఎవరు ?

పార్వతమ్మత్తయ్య కాదూ ?

పరీక్షగా చూసిన సాకేత ఆమెను పార్వతమ్మత్తయ్యగానే రూఢి చేసుకుని వడి వడిగా అటు అడుగులు వేసింది .

"అత్తయ్యా అంది ఆనందంగా ఆమె చేయి పట్టుకుని ఎవరితో నో లో కాభిరామాయణం మాట్లాడుతున్న పార్వతమ్మ ఉలిక్కిపడి ఇటు తిరిగింది

ఆమె ముఖం సంతోషంతో విప్పారింది

"నువ్వటే సత్యా ఎవరో అనుకున్నాను ఏమిటీ బావున్నావా ? ఎన్నాళ్ళయిందో నిన్ను చూసి అన్నట్టు మీ అత్త వారింట్లో అందరూ కులాసాయేనా ? ఏమిటీ ఇక్కడున్నావు ? ఒక్క దానివే వచ్చావా . ? మీ వాళ్ళు ఇల్లు ఖాళీ చేసినప్పటినుండీ అసలు మీ విషయాలే తెలీకుండా పోయాయనుకో అఁ ఇంతకూ కులాసాగా ఉన్నావా ?"

పార్వతమ్మ ప్రశ్న మీద ప్రశ్న వేస్తూ ఉక్కిరి బిక్కిరి చేసింది అయితే పార్వతమ్మకు ప్రశ్న వేయడం తప్పితే జవాబు తెలుసుకోవాలనే శ్రద్ధ ఉండదు

"బావున్నావటే సత్యా ?" అంది తిరిగి

"బావున్నానత్తయ్యా నువ్వేమిటిలా వచ్చావ్ ?"

ఏం చెప్పనే సత్యా కరుణేమో ఎవడ్నో కులంగాని వాణ్ని ప్రేమించి వాణ్నే పెళ్లి చేసుకుంటానని పట్టుపట్టి, ఎన్ని సంబంధాలు వచ్చినా తిరగ్గొట్టేస్తుంది దాని సంగతి అలా ఉందా శ్రీధర్ నేనసలు పెళ్లే చేసుకోను పొమ్మంటూ మొండికేస్తున్నాడు వాడు . వాడి మనస్సు ఎలా మార్చాలో నాకు అంతు బట్టకుండా ఉంది

మనస్సుకు శాంతి లేదనుకో

ఇలాగన్నా మనస్సుకు కాస్త శాంతిగా ఉంటుందని ఇలా వచ్చాను

సాకేత ముఖం దిగులుతో చిన్నబోయింది

సామీజీ భక్తులను చూస్తున్నారు

'వస్తానే సత్యా ఏదో బ్రతికి ఉంటే ఇలాగే ఎప్పుడో అప్పుడు కలుస్తుంటాం "

పార్వతమ్మ సాకేత చేతులు పట్టుకొని ఆప్యాయంగా వీడ్కోలు తీసుకుంది

ఇంతింత దురదృష్టాలను నెత్తిన వేసుకుని ఎప్పుడూ కలవకూడదత్తయ్యా అనుకుంది సాకేత వెళ్లిపోతున్న పార్వతమ్మ వైపు చూస్తూ


కాటేజ్‌కు తిరిగి వచ్చిన సాకేత చాపమీద వాలిపోయింది నిర్వేదంతో పార్వతమ్మను చూసినప్పటినుండీ అకారణంగానే ఆమె కళ్ళు చెమరిస్తున్నాయి

ఏవేవో జ్ఞాపకాలు తరుముతూంటే నిస్సహాయమైన వేదన ననుభవించింది సాకేత అందమైన బాల్యం యవ్వనంలో వెంటాడిన దురదృష్టం బ్రతుకు బండిలోని గతుకులు .

*   *   *   *   *

క్రొత్తగా ఆ వూరికి ట్రాన్స్‌ఫర్ అయి వచ్చిన స్కూలు మేష్టారు రాజారావుగారి భార్య రాధమ్మను పలకరించేందుకు వెళ్ళింది పార్వతమ్మ

బీతోవెన్, మెర్సిడీస్,
మేక్స్‌ముల్లర్,బి.ఎమ్.డబ్ల్యు...



...ఏ మహోన్నతమైన జర్మనీ దేశం నుండి గ్రండింగ్ టెక్నాలజితో 8 కోట్ల టి.వి.లను ప్రపంచ వ్యాప్తంగా అందించిందో అదే టెక్నాలజి నుండి సింక్రోమా కలర్ టి వి. లభ్యమవుతుంది.

ఎన్నుకోవడానికి ఎన్నో కలర్ టి వి లు ఉన్నాయి కాని ఉత్తమమైన దానిని ఎలా ఎన్నుకోవాలో ఎక్కువగా తెలియదు మరి ఎలా?

ఈ విషయంలో మమ్మల్ని సహాయపడనివ్వండి

సింక్రోమా కలర్ టి వి ని పరిశీలించండి

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన జర్మనీ గ్రండింగ్ టెక్నాలజిపై ఆధారపడిందని తెలుసుకోండి

అంతేకాదు మీకు దగ్గరలో ఉన్న సింక్రోమా కలర్ టి వి డీలర్‌ను - కలవండి అన్ని విధాల ప్రశ్నించండి (అతను అన్నింటికి సంతోషంగా ఓపికగా సమాధానం చెబుతారు) ఒకసారి టి వి పెట్టి చూపించమని కూడా అడగండి రంగులు ఎంత సహజంగా ఉన్నాయో చూడండి శబ్దం కూడా ఎంత స్పష్టంగా ఉంటుందో వినండి టి వి ఎంత అందంగా, హుందాగా తీర్చిదిద్దబడిందో గమనించండి ఖచ్చితమైన ఎలక్ట్రానిక్ కంట్రోల్స్‌ను పరీక్షించడానికి కూడా ప్రయత్నించండీ, గ్యారంటీ విషయం ఆలోచించండి

అంతేకాదు టి వి మీ ఇంట్లో ఎలా పనిచేస్తుందో పరీక్షించే పరీక్షే అసలయిన పరీక్ష అన్నివిధాల తృప్తి పెట్టడానికి డీలర్ మీకు సహాయపడతారు

సింక్లైరు వారు మీకు అత్యుత్తమమైన కలర్ టి వి ని అందించడానికి దక్షులైన, నిపుణులైన ఇంజనీర్లు, సిద్ధహస్తులైన మేనేజర్లతో కృషి చేయుచున్నారు.

అందమైన రంగుల దృశ్యాలు ఆకర్షించగలవు!

మీరు కొనేముందు
ఎందుకన్నది తెలుసుకోండి!

ఏ టి వి నుండి సత్ఫలితాలను ఎలా పొందాలో తెలుసుకొనేందుకు ఉచిత పుస్తకం డీలర్ దగ్గర తీసుకోండి

Sinclaire

సింక్లైర్ టెలివిజన్స్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్ 1-10-197/5 మొదటి అంతస్తు ఆశోక్‌నగర్ క్రాస్‌రోడ్స్ హైద్రాబాద్ 500 020

ADWAVE/STPL/2747/H

పొరుగు ఇల్లు

కాస్త మాస్టారిగారి కుటుంబంతో పరిచయం చేసుకుంటే కొడుకును ట్యూషన్ నిమిత్తం ఆయనవద్ద వదలవచ్చునే అభిప్రాయం కూడా లేక పోలేదు పార్వతమ్మకు

పార్వతమ్మను గుమ్మంలో చూస్తూనే రండి రండి అంటూ చాప పరచింది రాధమ్మ

రాదమ్మ చేతిలో ముద్దుగా బొద్దుగా ఉన్న తెల్లని పాప వంక చూస్తున్నాడు తల్లితో కలిసి వచ్చిన ఐదేళ్ళ శ్రీదర్

అన్న చేతిని పట్టుకుని నించుంది మూడేళ్ళ కరుణ

ఏం బాబూ పాప కావాలా ? నవ్వుతూ పాపను దించింది రాద

బొమ్మలా ఉన్న పాప వంక ఆసక్తిగా చూస్తూ రెండేళ్ళు నిండాయా? అంది చనువుగా

ఆఁ రెండో ఏడు తగిలి ఆర్నెల్లయ్యింది

పాప బొమ్మలా వుంది వదినగారూ ఏం పేరు ?

సాకేత

చక్కగా ఉందండీ వదినగారూ పాపకు తగ్గ పేరు

తల్లి ఒడిలో ఉన్న పాప బుల్లి బుల్లి పాదాలనూ చేతులను ముట్టుకుని ఆనందిస్తున్నారు పసివాళ్ళు

చక్కలిగింతలైన పాప నవ్వుతుంటే వాళ్ళకు పట్టలేని ఆనందంగ ఉంది తల్లి చేతుల్లోంచి నెమ్మదిగా పాపను తీసుకుని దూరంగా వెళ్ళారు ఫ్రీ పాపతో ఆడుకునేందుకు

పెద్దవాళ్ళిద్దరూ లోకాబి రామాయణంలో పడిపోయారు మాటల సందర్భంలో పార్వతమ్మ అంది మా శ్రీదర్ చదువులో కాస్త పెంకిగా ఉన్నాడండీ అన్నయ్యగారి దగ్గరికి పంపాలని

దానికేమండీ అలాగే పంపండి భర్త తరుపున అంగీకార తెలిపింది రాదమ్మ

అలా అయిన వారి పరిచయం క్రమంగా కుటుంబాల మద్య గాడంగ అల్లుకు పోయింది

శ్రీదర్ రాజారావుగారి దగ్గర ట్యూషన్‌కు దగ్గర ట్యూషన్‌క వస్తున్నాడు

శ్రీధర్‌కు చదువుకంటే కూడా పాపతో ఆటే ఇష్టం అయినా మాస్టార అంటేఉన్న బయంతో ఏదో చదువుతూంటాడు

పసివాళ్ళు పెద్ద వాళ్ళవుతున్న కొద్దీ పెద్ద వాళ్ళ మద్య అనుబంధాల ఎక్కువ కావడం ప్రారంబించాయి

ముద్దులు మూట గడుతున్న సాకేత అత్తయ్యా – మామయ్యా అ పిలిచినప్పుడల్లా ఆ పిల్ల అప్పుడే తమ కోడలు అయిపోయినట్లు మురిసిపోయేవారు పార్వతమ్మా – రంగనాదం

మేష్టారత్తయ్యగారూ మేష్టారూ అని పిలిచే శిష్యుడి చురుక దనమూ తెలివి తేటలూ చూసిన రాజారావు దంపతుల గుండెల్లో ఆశల మోసులెత్తి ఆనందాన్ని వర్షించేవి

పిల్లలకు పదేళ్ళ వయసు వచ్చేప్పటికే అనే కానేక వాగ్దానాలు చేస కున్నారు పెద్ద వాళ్ళు

పెద్ద వాళ్ళ ప్రోత్సాహంతో వాళ్ళ అభిమానాల మద్యా పసివాళ్ళ మధ విడదీయరాని మమతానురాగాలు అల్లుకు పోయాయి

రాజారావుగారి కృషి వలన పిల్లలు చదువుల్లో చురుకుగా తెలివి ఎక్కి వస్తున్నారు

మాధవ్ డిగ్రీలోనూ కరుణ డిగ్రీ పస్టియర్‌లోనూ సాకేత ఇంటర్‌లోను సాకేత తరువాత పుట్టిన సాగర్ యస్ యస్ సి లోనూ ఉన్నారు

శ్రీదర్ అంటే సాకేతకు ప్రాణం

సాకేత అంటే శ్రీధర్‌కు వల్లమాలిన అభిమానం

ఆ విషయం ఇరుపక్షాలకూ తెలుసు

కళ్ళ ముందు చురుకుగా పెరుగుతూ చదువుల్లో పైకి వస్తూన్న కొడుకూ మూడు పూవులూ ఆరు కాయలుగా కలిసి వస్తున్న వ్యాపారం పార్వతమ్మ మనస్సును క్రమంగా మార్చడం ప్రారంభించాయి

దానితో రాజారావుగారి కుటుంబంతో స్నేహం కోరి తెచ్చుకున్న తల ొరివిలా కనిపించడం ప్రారంభించిందావిడకు

సాకేత – శ్రీధర్‌ల జంటను గురించి పరిహాసంగా ఎవరైనా చిలకా గోరింక- ాంటి జంట తొందరగా ముడి పెట్టేయండి అని అంటే చాలు పార్వ- ుమ్మగారి మొహం చిటపట లాడటం ప్రారంభించింది

ఆఁ పిల్లలు పసి వాళ్ళుగా ఉన్నప్పుడు ముద్దుకు ఎన్నో ఎన్నో అను- ంటుంటాం అవన్నీ జరుగుతాయా ? ఎవరికెక్కడ రాసి ఉంటే అక్కడ ారుగుతుంది అనేది వేదాంతం అనాసక్తత అయిష్టం సమ పాళ్ళ- ల్లోనూ రంగరించి

ఆఁ మరీ స్కూలు మేష్టారి కూతుర్ని చేసుకునేందుకు మా వాడికేం ర్మ ఇప్పుడే మా వాడికి లక్ష రూపాయల కట్నం ఇస్తామంటున్నారు నేది రాధమ్మ సన్నిహితుల దగ్గిర తరుచూ

పిల్లల మధ్య అల్లుకుంటున్న మమతానురాగాలూ పార్వతమ్మ మాట- ల్లని అతిశయమూ గమనించిన రాజారావు దంపతులకు కూతురి విష్యత్తు పట్ల ఒక విధమైన భయం పొడ సూపింది

విషయమేదో తేల్చుకుని కూతురి భవిష్యత్తు నిర్ణయించడం మంచి- నే అభిప్రాయానికి వచ్చారు రాజారావుగారు

అప్పటివరకూ ముసుగులో గుద్దు లాటలా సాగిన వ్యవహారం రంగం ది కొచ్చింది

వదినా! పిల్లల పెళ్ళి గురించి ఒక మాట అనుకుని ఉంటే మంచిది మా అంది రాధమ్మ

దానికేం ఉంది రాధమ్మా మా శ్రీధర్‌కు ఇప్పు డప్పుడే పెళ్ళి చేసే ఉద్దే- ్యంలో లేము మరి మీ సత్యకు ఏవైనా సంబంధాలు చూస్తున్నారా ?

అదిరిపడింది రాధమ్మ

క్షణంలో ఆమె ముఖం పాలిపోయింది

వదినా పిల్లలిద్దరూ ఒకే దగ్గర పెరిగారు ఒకరంటే ఒకరికి ప్రాణం నమూ చిన్నప్పటినుండీ అనుకున్నదే కదా తేరుకున్న రాధమ్మ అంది

అదేమిటి రాధమ్మా! మరీ పసి పిల్లలా మాట్లాడుతున్నావ్ పసితనంలో ుద్దుకు అనేకం అనుకుంటాం అవన్నీ అవుతాయా ? ఎవరికెక్కడ రాసి ప్పి ఉందో పాత పాటే పాడింది పార్వతమ్మ

వదినా నువ్వు అనుకుంటే అడ్డేముంటుంది సత్య నీకు క్రొత్త పిల్ల ను తల్లిని నేనైనా తల్లికంటే ఎక్కువగా దాన్ని ముద్దు చేశావ్ దానికి ధర్ అంటే ప్రాణం నువ్వే దాన్ని కడుపులో పెట్టుకోవాలి వదినా

అయినా వాడికి అప్పుడే ఏం పెళ్ళి రాధమ్మా

"పెళ్ళి మీ వీలునుబట్టి మీకు ఇష్టమైనప్పుడే చేద్దురు గాని వదినా టంటే పిల్ల మీదనిపించుకుంటే మాకు నిశ్చింతగా ఉంటుంది మీ న్నయ్యగారు కూడా అదే అన్నారు

రాదమ్మా ఇంత దూరం వచ్చాక ఇక ముసుగులో గుద్దులాట దుకు ? మా వాడికి లక్ష రూపాయలు ఇస్తామని వస్తున్నారు ఏదో న్నప్పటినుండీ అనుకున్న సంబంధం కాబట్టి ఓ పదివేలు తగ్గించుకోండి మాటకు ఇష్టమైతే మంచి రోజు చూచి తాంబూలాలు పుచ్చుకుందాం "

రాధమ్మ తలమీద పిడుగుల వర్షం కురిసింది

లక్ష రూపాయలు

తమను సకుటుంబంగా తాకట్టు పెట్టినా పాతిక వేలు రావు

ఇక లక్ష రూపాయలు ఎక్కడ్నించి తెచ్చివ్వగలరు ?

ప్రాణం లేని పిండి బొమ్మలా కూర్చుండిపోయింది రాధమ్మ చాలాసేపు

"దీపావళి ఈ రాత్రి!"

నేల యీనినట్లు
భువినిండా తళతళ మెరిసే తారకలు!
ఆనందంతో పులకించిపోతున్న భువిని
ఆశ్చర్యంతో తిలకిస్తూంది. దివి-
'నరకుని చెరసాల నుండి
విముక్తులైన నారీమణులా?
ఆకాశం వీడి వలసపోయిన
తారామణులా?' అని-
ఆకాశం తలకిందయినట్లున్న భూగోళాన్ని
పరిసర గోళాలు పరికిస్తూ-
విస్తుపోయి, "ఏమిటీ వింత?"యని
నోరావులించి చూస్తున్న
చిన్నబోయిన ఆకాశాన్నడిగాయి-
"అబ్బే- ఏమీ కాదు
ఇప్పుడే వచ్చింది వార్త:
భూలోకంలో దీపావళి ఈ రాత్రి"
అంది ఆకాశం

–మేకా సుధాకరరావు

వదినా! అమ్మాయి పేర ఓ పదిహేను వేలు బ్యాంకులో ఉన్నాయి ఎక్కడయినా అప్పూ సప్పూ పుట్టించి మరో పదివేలు కలిపి పాతిక ఇవ్వగలం సత్య నీ కూతురనుకుని దాన్ని నీ కడుపులో పెట్టుకో వదినా

అతి కష్టంమ్మీద కన్నీళ్ళను నిగ్రహించుకుంది రాధమ్మ

ఇచ్చారు లేవమ్మా ముష్టి పాతిక వేలూ ఆ కాస్త ఉద్యోగం అయితే కళ్ళ కద్దుకుని లక్షన్నరా రెండు లక్ష లిస్తారు సంబంధాలేమో పెద్ద ఎత్తున కావాలి కానీ దేకలేరు

ఈసడించేసింది పార్వతమ్మ

తాము బ్రతిమాలీ, బామాలీ దిగజారడం తప్ప పార్వతమ్మను ఒప్పించ- లేమనే విషయం అర్థమైంది రాధమ్మకు

కేవలం డబ్బు పరంగానే కాక, సాకేత ఒక స్కూలు మాస్టరు కూతురు అనే విషయం కూడా పార్వతమ్మ అయిష్టాల్లో ఒకటని గ్రహించింది రాధమ్మ

స్కూలు మాస్టారు కూతురు తన కోడలుగా రావడం ఆమె తన గొప్ప- తనానికి తక్కువగా బావిస్తోంది

లేచి నెమ్మదిగా ఇంటికి వచ్చేసింది రాధమ్మ

ఏమైంది రాధా ! అంటూ ఇంటికి వస్తూనే ఆత్రంగా అడిగే భర్తకు విషయం చెబుతూనే భోరున ఏడ్చేసింది రాధమ్మ

పార్వతమ్మ దగ్గిర నిగ్రహించుకున్న కన్నీళ్ళు భర్త దగ్గర ప్రవాహ వేగంతో బయట కురికాయి .

పాతిక వేలిస్తామని చెప్పలేకపోయావా ?

చెప్పేనండీ

ఏమంది ?

ఎదవీణ మ్రోగిన వేళ....

ఏడుస్తూనే చెప్పింది రాధమ్మ

రాజారావుగారికి కాళ్ళూ చేతులూ ఆడలేదు

స్త్రీ కాబట్టి రాదమ్మగారు కన్నీటితో తన దుఃఖాన్ని దింపుకున్నారు కానీ మగవాడిగా పుట్టిన నేరానికి అతనికా అదృష్టం కూడా లేదు

పోనీ నేను వెళ్ళి రంగనాథంగారిని కలుసుకోనా ?

అన్నయ్యగారిదేం లేదండీ అంతా అవిడిష్టమే పోనీ, అన్నయ్య-గారు ఇంట్లో ఉన్నప్పుడు మీ రెళ్ళి మాట్లాడండి

రాధా! అమ్మాయికీ విషయం తెలిస్తే ?

అదేనండీ నా బాద ఈ విషయం తెలిస్తే అదెలా తట్టుకోగలదు . ? పసితనం నుండీ పెంచుకున్న ఆశలు ఒక్కసారి ఇలా తెంచుకోవాల్సి వస్తే అదేమైపోతుందోననేనండీ నా బాధ

• కానీ, ఎవరికి తెలుస్తుందని వాళ్ళు భయపడ్డారో ఆమె వింధనే విషయం వాళ్ళకు తెలీదు

ఆడపిల్లను కన్నవారిగా రాజారావు దంపతులు పార్వతమ్మను పదికి పదిసార్లు ప్రాధేయపడీ, చివరికి కుదరదు అనే అనిపించుకున్నారు

సాకేత ఆశల పందిరి నిలువునా కూలిపోయింది

*   *   *   *   *

టక్ టక్ టక్

లోపల కూర్చుని పుస్తకం చదువుకుంటున్న శ్రీధర్ ఉలిక్కిపడి లేచి వెళ్ళి తలుపు తీశాడు

ఎదురుగా సాకేత

ఒక్క క్షణం షాక్ ఫీలయ్యాడు శ్రీధర్

వెంటనే సర్దుకుని రా సత్యా అన్నాడు

సాకేత లోపలికి వచ్చి కుర్చీలో కూర్చుని నేల వంక చూస్తోంది మౌనంగా

శ్రీధర్‌కు ఆశ్చర్యంగా ఉంది ఆనందంగా కూడా ఉంది కారణం సాకేత రాక

పదిహేను రోజుల క్రితం వరకూ సాకేత ఆ ఇంటికి రావడంలో ఆశ్చర్యం లేదు

రాకపోతేనే ఆశ్చర్యం .

పదిహేను రోజుల తరువాత అకస్మాత్తుగా ఆమె నా ఇంట్లో చూసి శ్రీధర్‌కు ఆనందంగా ఆశ్చర్యంగా భయంగా కూడా ఉంది

ఇద్దరూ ఏం మాట్లాడాలో తెలీనట్లుండిపోయారు కొంత సేపు సాకేత నేల వంక చూస్తూ అతను అమె వంకా గుమ్మం వంకా చూస్తూ గడిపార సత్య ఎందుకు వచ్చింది? మాట్లాడదేం ? అనుకున్నాడు శ్రీధర్ శ్రీ క్రొత వాడిలా అంత ముభావంగా ఉండిపోయాడేం ? అతనికీ తనతో మాట్లాడ్డ ఇష్టం లేదా ? కనీసం ఎందుకొచ్చావైనా అడగడేం ?

ఆలోచిస్తోంది సాకేత

ఎందుకొచ్చావు అని అడిగితే బాధ పడుతుందేమో

ఇద్దరూ ఎవరి ఆలోచనల్లో వాళ్ళుండిపోయారు

చివరికి శ్రీధర్ అన్నాడు అమ్మ లేదు సత్యా అని

చివ్వున తలెత్తి చూచింది సాకేత

"నేను అత్తయ్యకోసం రాలేదు శ్రీ. నీ కోసం నీతో మాట్లాడాల వచ్చాను

శ్రీధర్ తలొంచుకుని మౌనంగా ఉండిపోయాడు

సాకేతలో అలజడి ఎక్కువైంది బంధువు లింటికి వెళ్ళిన పార్వతమ్మత్తయ్య ఏ క్షణాన అయినా రావచ్చు ఆమెకు కనిపిస్తే బావుండదు శ్రీతో మాట్లాడేందుకు ఇంతకంటే మంచి సమయం రాకపోవచ్చు

శ్రీ నాన్న నాకు సంబంధాలు చూస్తున్నారు

అంది సూటిగా అతని ముఖంలోకి చూస్తూ

శ్రీధర్ తప్పు చేసినట్టు తల వంచుకున్నాడు

చెప్పు శ్రీ నాన్న నాకు సంబంధాలు చూస్తున్నారు

ఏం చెప్పను సత్యా ? హీన స్వరంతో అన్నాడు శ్రీదర్

అదిరి పడింది సాకేత

అంటే అంటే తన చివరి ఆశ కూడా ఆమె కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరిగాయి

సత్యా నువ్వంటే నాకు ఇష్టమే కానీ కానీ

సాకేతలో చిన్న ఆశ మొలకెత్తింది

అతనికోసం ఎంత కాలమైనా నిరీక్షిస్తుంది తను శ్రీ తనవాడైతే చాలు శ్రీ

అవును సత్యా నువ్వంటే నాకు చాలా ఇష్టం, కానీ ఏం చెయ్యను ? అమ్మకు ఇష్టం లేదు

శ్రీ నువ్వు నువ్వు లేకపోతే నేను చచ్చిపోతాను శ్రీ

చేతుల్లో ముఖం దాచుకుంది సాకేత దుఃఖంతో

ఛ ఛ సత్యా ఏడవకు నాకూ బాధగానే ఉంది కానీ అమ్మకు ఇష్టం లేకుండా ఎలా ?

అయితే శ్రీ నన్ను నన్ను ఆపైన మరి మాట్లాడలేక వెక్కి వెక్కి ఏడ్చేసింది సాకేత

ఊరుకో సత్యా ఎవరైనా చూస్తే బావుండదు నా కిష్టమే కానీ ఏం లాభం పెద్దవాళ్ళ కిష్టం లేకుండా ?

చటుక్కున కళ్ళు తుడుచుకుంది సాకేత

తను ఏడుస్తున్నందుకు కాదు బాధ ఎవరైనా చూస్తారని

అయితే శ్రీ నన్ను ఒదులుకోడానికే సిద్దంగా ఉన్నావన్నమాట

ఏం చెయ్యను సత్యా ? శ్రీధర్ దిగులుగా అన్నాడు

సాకేతకు పెద్దగా నవ్వాలనిపించిందా క్షణంలో

శ్రీధర్ మనస్సు అద్దం పట్టినట్టు స్పష్టంగానే కనిపిస్తుంది తనే తనే వెర్రి ఆశతో అభిమానం చంపుకుని దేవిరించడానికి వచ్చింది

అతను అతను శ్రీరామచంద్రుడు తల్లి దండ్రుల మాట జవదాటడు కానీ తను పరువుమాలి, సిగ్గు విడిచి నన్ను పెళ్ళి చేసుకో అని దేబిరించడానికి వచ్చింది దేవిరించింది ఎంత సిగ్గులేనితనం ?

సాకేతకు ఆ భూమి రెండుగా చీలితా నందులో కూరుకుపోతే బావుండు-ననిపించింది

ఉన్నట్టుండి తానతనికి కనిపించకుండా మాయం అయిపోతే బావుండుననిపించింది

కానీ ఏమీ జరగలేదు

తల్లి వస్తుందేమో అనే బయంతో వాకిలి వంక చూస్తూ బిగుసుకు కూర్చున్న శ్రీధర్ ముందే ఉంది తను

చటుక్కున లేచింది సాకేత

ఓ కే శ్రీధర్ నేను వెడుతున్నాను అంటూ గబ గబా గుమ్మం దాటింది


హమ్మయ్య అన్నట్టుగా దీర్ఘంగా నిట్టూర్చాడు శ్రీధర్

ఆమె అక్కడ్నుంచి వెళ్ళిపోవడం అతని కెంతో రిలీఫ్‌గా ఉంది

సాకేత అంటే అతని కెంత ఇష్టం ఉన్నా ఆ క్షణంలో ఆ పిల్ల అక్కడ అక్కడ ఉండటం అతనికి ఇష్టం లేదు

(ఇంకా ఉంది)





డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

టి. ఎం. హెచ్. ఎ. – మండపేట

నాకు వరిబీజం ఉంది ఆపరేషన్ చేయించుదాము అనుకున్నాను దీనివల్ల మనిషి కేమ్మైన ప్రమాదమా మందులవల్ల తగ్గే లాగా సలహా ఇస్తారని ఆశిస్తున్నాను

★ వరి బీజం ఆపరేషన్ చేయటం (ఇవర్షన్ ఆఫ్ సాక్) వల్ల ఏ ప్రమాదమూ లేదు మందులవల్ల ఇది తగ్గదు

జె. జె. ఎల్. ఆర్. – కరీంనగర్

నావయస్సు 19 సం లు 1౯ వ ఏట నుండి నాకు తెల్ల వెంట్రుకలు రావటం జరుగుతున్నది ఆయుర్వే మందులు కూడా వాడాను నా తెల్ల వెంట్రుకలను చూసి ఫ్రెండ్సు వెక్కిరిస్తున్నారు

★ తెల్ల వెంట్రుకలను పోగొట్టటాని! ప్రత్యేకంగా మందులు లేవు విదేశాలలో కూడా రంగులు పూసుకోవటమే నివారణో పాయంగా పాటిస్తున్నారు

సి. హెచ్. వి. ఆర్. – చీరాల

నా బుగ్గలు చాలా లోతుగా పీక్కు పోయినవి న వయస్సు 20సం లు ముఖం అంద విహీనంగా తయారైంది పది మందిలో తిరగాలన్నా, స్నేహితులతో మాట్లాడాలన్నా చాలా బాధగా ఉన్నది

★ మీరు ఫిజీషియన్లకి చూపించి మీ శరీరాన్ని చెకప్ చేయించుకోవటం మంచిది ఏ లోపమూ లేద తెలిసినప్పుడు పోషకాహారం తీసుకొని వ్యాయామ చేయటం ఉత్తమమ్మైన మార్గం

ఆర్.కె. – మంగళగిరి

పెనిడ్యూర్ ఇంజక్షన్ చేయించుకుని సుఖరోగాల వున్న స్త్రీలతో తిరిగినా కూడా ఏ విధమ్మైన వ్యాధుల రావని నా స్నేహితుడు అన్నాడు ఇది ఎంత వరకు నిజం?

★ ఇంజక్షన్ చేయించుకుని యధావిధిగా తిరిగితే మళ్ళీ రోగం రావటం మాత్రమేగాక, ఆ రోగం ఇక ఆ మందు లొంగని పరిస్థితి ఏర్పడుతుంది

మీ స్నేహితుడు చెప్పింది శుద్ధ అబద్ధం ☐

శ్రీలలిత

ఒక అమ్మ కథ: అన్నపూర్ణ

25

(గత సంచిక తరువాయి)

హౌరా మద్రాసు మెయిల్ విజయవాడ ప్లాట్‌ఫారాన్ని వదిలి అప్పటికి ఒక పదినిమిషాలు అయింది రాత్రి సమయం అది లలితాబాయితోపాటుగానే ఫస్ట్‌క్లాస్ కంపార్టు మెంటులో ఉంది అమృత

''తెల్లవారాకగాని మద్రాసు చెరదు ఈ ట్రెయిన్ హాయిగా నిద్రపో అమృతా, ఫ్రెష్‌గా బండి దిగొచ్చు'' అంటూ బెర్త్‌మీద పడుకుండిపోయింది లలితాబాయి, ట్రెయిన్ కదలగానే

అమృత పడుకుందిగాని నిద్రపట్టలేదు గుర్రుపెట్టి నిద్రపోతున్న లలితాబాయి వైపు కృతజ్ఞతాపూర్వకంగా చూస్తోంది మధ్య మధ్య

కట్టుకున్నవాడు పోయి, కన్నవాళ్ళు వెలివేయగా అనాధగా మిగిలిపోయింది లలితాబాయి ఒకనాడు అదృష్టం బావుండబట్టి ఉదారుడైన శ్రీమంతుడు ఒకరు ఆమెను చేరదీసి వివాహం కూడా చేసుకున్నాడట లలితాబాయి భర్త శ్రీపతిరావుకు విజయవాడలో రెండు మేడలు, మద్రాసులో లక్షలకొలదీ బిజినెస్ ఉన్నాయట, బోళామనిషి అన్నీ చెప్పుకొచ్చింది ఆవిడ వాళ్ళ ఒక మేడ తానూ చూసిందిగా ? ఇంద్రభవనంలా ఉంది ! విజయవాడ వచ్చినప్పుడల్లా లలితాబాయి గారుగాని, శ్రీపతిరావుగారుగాని ఆ ఇంట్లోనే బస చేస్తూంటారుట

''స్త్రీ అనాధగా మిగిలిపోతే ఆమెకు ఈ సమాజంలో లభించే విలువ, గౌరవం ఏమిటో అనుభవపూర్వకంగా తెలుసుకున్నాను అమృతా ! అటువంటి దుస్థితి సాటి స్త్రీలకు పట్టకూడ దన్నదే నా తపన అలా అని ఈ ప్రపంచంలో ఉన్న అందరు అనాధ స్త్రీలను ఉద్ధరించుదామని కాదు అది మన శక్తికి మించిన పని ఏదో నా కళ్ల ఎదురుగా కన్పించి, నమ్మకం కుదిరితే తప్పకుండా ఆ స్త్రీకి ఆశ్రయం కల్పించటానికి ప్రయత్నిస్తాను ఇప్పటికే నేను కొంతమందిని చేరదీశాను వాళ్ళ సముద్ధరణకు నా సొంతసొమ్ము చాలా పెడు తున్నాను సిగ్గువిడిచి నలుగురి ముందుకు వెళ్ళి చందాలు కూడా పోగుచేస్తున్నాను. మా వారికి సినీఫీల్డులో మంచి పలుకుబడే ఉంది ఆ ఫీల్డులో వాళ్ళు పెద్ద మొత్తాలలో డొనేషన్లు ఇస్తూండ బట్టి మా సేవాసదనం ఇంతకాలంగా నడుస్తోంది మూతపడిపోకుండా నిన్నుచూడగానే నువ్వు ఎంతో అమాయకురాలివి, ప్రపంచం గురించి బొత్తిగా తెలియనిదానిలా తోచావ్ అందుకే జాలిపడి వెంటనే మా సేవాసదనంలో చేర్చుకోవటానికి అంగీకరించాను'' అంటూ తన అభిప్రాయాలు చెప్పుకొచ్చింది లలితాబాయి

'నిజంగా ఆలోచిస్తుంటే లలితాబాయి గారు ఎంతో నిస్వార్థపరురాలనిపిస్తోంది— దుర్మార్గుడే ఐనా తనని ఈవిడ దగ్గిరికి చేర్చి మంచిపనే చేశాడు జగన్'— సంతృప్తి అనిపిం చింది అమృతకు

* * *

'కారుణ్య సేవాసదనం'— తెలుగు, తమిళ భాషల్లో వ్రాసి ఉంది ఆ పేరు టేక్సీలో లోపలికివెళ్తూ గేటుపైన పకడ్బందీగా కట్టిన నేమ్ బోర్డును చూసింది అమృత

చుట్టూ ఎత్తైన ప్రహరీగోడ, లోపల విశాలమైన అవరణ ! ఆవరణలో రకరకాల చెట్లు ఉన్నాయి

''ఈ స్థలం, ఆ భవనం అన్నీ మా స్వంతమే ఏదో మావారు ఉదారంతో, నా మాటలు తీసివేయలేక సేవాసదనానికి కేటాయించారు దీన్ని'' అంటూ సగర్వంగా చెప్పింది లలితాబాయి టేక్సీ దిగాక

లోపలినుంచి ఒక సేవకురాలు వచ్చి సూట్‌కేసులు తీసుకువెళ్ళింది భద్రపరచటానికి

డబ్బుతీసుకొని టేక్సీవాడు వెళ్ళిపోయాడు

''ఈ సేవాసదనం గవర్నమెంటు రికగ్నయిజైంది ఇక్కడ వృత్తి విద్యలన్నీ నేర్పుతారు ఎవరికి ఏది ఇష్టమైతే అది— అన్నింటిలోనూ పరీక్షలుంటయ్. ప్యాసైన వాళ్ళకు అవకాశం ఉంటే మా సంస్థ తరపునే ఉద్యోగం ఇప్పిస్తాం'' అంటూ ముందుకు నడిచింది లలితాబాయి. అనుసరించింది అమృత.

లోపలికి వెళ్ళిచూస్తే ఎంతో విశాలంగా కనిపించింది ఆ భవనం. ఎక్కువ సంఖ్యలోనే గిదులు ఉన్నాయి. మధ్యలో పెద్ద హాలు—

లలితాబాయి రాకను గమనించిన అనాథ స్త్రీలంతా తమ తమ గదుల్లోంచీ బయటికి వచ్చి వినయంగా నమస్కరించారు. వాళ్ళలో అంతా దాదాపు యువతులే. వయసు మళ్ళిన వాళ్ళెవరూ కనిపించలేదు. ఆ యువతులందరూ తనలాంటి అభాగ్యులేనన్న మాట ! మరి ఇంత

జరిగిన కథ—9 : రాజారావు అమృత మధులకు అక్రమ సంబంధముందని ప్రచారం చేస్తాడు. ఇల్లు విడిచిపెట్టి వెళ్ళిపోతాడు అమృత తండ్రి. ఇంటికి వచ్చిన రాజారావుకి బుద్ధి చెప్పి పంపిస్తుంది అమృత. పిన్ని మేలుకోరి పెళ్లికి అంగీకరిస్తాడు మధు. రాజారావు మోసంతో అమృత శీలాన్ని హరించబోగా డ్రైవర్ సింహాద్రి ఆమెను రక్షిస్తాడు. మధు భార్య పద్మ, ఆనంద్ అమృతల పవిత్ర అనుబంధాన్ని అనుమానించి అవమానిస్తుంది. పట్నంలో జరిగిన విశేషాలన్నీ భర్తతో చెపుతుంది అమృత. మధు భార్య తన స్వంత పిన్ని కూతురు అని తెలుసు కొన్న రాజారావు ఆమెను చూసే నెపంతో మధు వాళ్ళ ఊరు వెళ్లి అమృతను ఓ ఆట ఆడించా లనుకుంటాడు. రాజారావు, అమృత మాటలు చాటునుంచి విని ఆవేశంతో రాజారావుని చంపాలని క్రరెత్తిన సుందరరామయ్య గుండెపోటుతో మరణిస్తాడు. మనశ్శాంతికై అమృతను కొన్నాళ్ళు ఆనంద్ దగ్గరకు పంపను అంగీకరిస్తాడు మధు. ఆనంద్ దగ్గరకని బయలుదేరిన అమృత అతని దగ్గరకు వెళ్ళకుండా జగన్ వెంట విజయవాడ చేరుతుంది. అమృతను సోషల్ వర్కర్ లలితాబాయి దగ్గరకు తీసుకెళతాడు జగన్.

మంది బ్రతుకులలో వెలుగునింపాలని తాపత్రయ పడుతున్న లలితాబాయి నిజంగా ధన్యజీవే

అమృతను అప్పటికప్పుడే అందరికీ పరిచయం చేసింది లలితాబాయి తర్వాత,

''అసలే ప్రయాణ బడలికతో ఉన్నావ్ ఈ పూటకు నా గదిలో విశ్రాంతి తీసుకో అమృతా సాయంత్రం నీ గది నెంబరు చెబుతాను రేపు నీ ఇంట్రస్ట్‌ను బట్టి ఏదో ఒకటి నేర్చుకోవటం మొదలు పెడుదువుగాని'' అంది ''అలాగే'' అని తల ఊపింది అమృత

26

గదిలో కిటికీదగ్గిర బల్లవేసుకొని కూర్చొని ఏమిటో ఆలోచిస్తోంది అమృత

''అమృతా, ఇంకా కూర్చొనే ఉన్నావ్! నిద్రపట్టటంలేదా?'' అంటూ అప్పటివరకు పడుకొని ఉన్న సరళ లేచి వచ్చింది మరో యువతి హైమ నిద్రపోతున్నట్లుంది లేవలేదు ఆ గదిని అమృత, సరళ, హైమలకు కేటాయించింది లలితాబాయి

సరళ నిజంగా సరళ స్వభావం కలదే ప్రేమించినవాడిచేత వంచింపపడి, ఒక బిడ్డకు తల్లి ఐన దమనీయగాథ ఆమెది ప్రస్తుతం సరళ కొడుకు ఒక అనాథ శరణాలయంలో పెరుగుతున్నాడు ట్రెయినింగ్ పూర్తయినతర్వాత ఎక్కడైనా బ్రతుకుతెరువు చూసుకొని తన బిడ్డను చేరదీసి హాయిగా బ్రతుకు వెళ్లదీసుకోవాలన్నది ఆమె ఆశ.

మరో యువతి హైమావతిది వేరే కథ సినిమాల్లో చేరాలన్న వెర్రి వ్యామోహంలోపడి ఇంటిదగ్గిర అందినంతవరకు డబ్బు, నగలు తీసుకొని మద్రాసు వచ్చేసింది ఎవడినో నమ్మి అన్నీపోగొట్టుకొని అభాగ్యురాలిగా మిగిలిపోయింది తిరిగి ఇంటికి వెళ్లి వాళ్ల వాళ్లకు మొహం చూపలేక ఈ సేవాసదనంలో చేరింది వచ్చి ఏ నాటికైనా తను సినిమాల్లో చేరి గొప్ప నటిగా గుర్తింపు పొందటమే ఆమె ధ్యేయంగా పెట్టుకొందిట ఇప్పటికీను

వాళ్లిద్దరూ తమ తమ కథలు, ధ్యేయాలు చెప్పి, అమృత వివరాలు అడిగారు కానీ, తన జీవిత చరిత్ర ఫలాన అని చెప్పకోలేకపోయింది ఆమె

''బయట ఏంకనిపిస్తోంది చూస్తున్నావ్?'' మొదటిసారి అడగ్గానే సమాధానం చెప్పలేక పోవటంతో తిరిగి రెండవసారి అడిగింది సరళ

''ఏంలేదు కూర్చో సరళా'' అంది అమృత

''అలా చూడకూడదు అది ఈ సేవా సదనం రూల్స్‌కు వ్యతిరేకం'' అంది సరళ అమృత ప్రక్కనే బల్లమీద కూర్చుంటూ

''ఐతే ఇక్కడి రూల్స్ చిత్రంగానే ఉన్నాయ్యే''

''నిజమే ఇక్కడ అన్నీ చిత్రాలే! నువ్వు మరికాసేపు అలా చూస్తే కనిపించకూడని దృశ్యాలే కనిపించవచ్చు నీకు''

''అంటే?'' చటుక్కున తల తిప్పింది అమృత

అనవసరంగా నోరు జారినందుకు ఖంగు



తిన్నది సరళ ''అబ్బే ఏంలేదు ఏంలేదు అమృతా వెళ్లిపడుకుంటాను నిద్ర వస్తోంది'' అంటూ లేచినిలబడింది

''నువ్వువెళ్లి పడుకో సరళా. ఆ చిత్ర విచిత్రాలేమిటో నేను చెబుతాను అమృతకు''

ఒక అమ్మ కథ

అంటూ పడుకున్నదల్లా గబుక్కున లేచివచ్చింది హైమ

"హైమా! నువ్వు నిద్రపోలేదా?" అడిగింది సరళ

"మనకు నిద్రా! ఎవరికి ఏ రాత్రి డ్యూటీపడుతుందో తెలిసి ఏడిస్తేకద హాయిగా పడుకొని గుర్రుపెట్టి నిద్రపోవటానికి?" అంది హైమ అమృత అమాయకంగా చూసింది ఆమె వైపు

"ఏమిటే హైమా, నీ పిచ్చి వాగుడు?" అంటూ కళ్ళతో ఏమో సౌంజ్ఞ చేయబోయింది సరళ

"వాగుడు ఏముందే? ఉన్నమాట చెబుతున్నాను ఈవేళ కాకపోతే రేపైనా అమృతకు ఇక్కడి తతంగం తెలియక మానుతుందా?" అంటూ దీర్ఘం తీసింది హైమ

"ఏమిటి హైమా ఇక్కడి తంతు?"– అడగనే అడిగేసింది అమృత

అంతలోనే గది తలుపులు ఎవరో తట్టిన శబ్దం వినిపించింది సరళ గభాలున అమృతను లాక్కువెళ్ళి బలవంతానా పడుకోబెట్టింది హైమ కూడా వెళ్ళి పడుకుండిపోయింది ఏమీ ఎరుగనిదానిలా సరళ వెళ్ళి తలుపు తీసింది

"ఇప్పుడే ఫోన్‌కాల్ వచ్చింది అర్థగంటలో రెడీ కావాలి కారు వస్తుంది"– లలితాబాయి కంఠం

"ఎవరు– నేనా?"– సరళ ఎదురుప్రశ్న

"నిన్నుకాదు హైమ. అయితే నెదరగా కనిపిస్తుంది దాన్ని లేపి ముస్తాబు అవమను అసలు అమృతనే పంపాలనుకున్నాను కానీ అదింకా కొత్త మొదట్లోనే ఇలా చేస్తే బెంబేలెత్తిపోతుందని ఊరుకున్నాను సరే హైమకు చెప్పు"– ఎంత స్పీడుగా వచ్చిందో అంత స్పీడుగా వెళ్ళిపోయింది లలితాబాయి తిరిగి తలుపులు గడియపెట్టి వచ్చింది సరళ

వాళ్ళ మాటల సారాంశం బోధపడడంతో గొప్ప షాక్ తగిలినట్లైంది అమృతకు

"నేను చెప్పలా ఇందాక? ఎవరికో డ్యూటీ పడుతుందనుకొంటే చివరికి నాకే పడింది ఈ లలితాబాయి చివరికి ఏ చాపు చస్తుందోగాని సేవాసదనమని మనలాంటి వాళ్ళను చేరదీసి తెగ డబ్బు సంపాదించేసుకుంటోంది" అంటూ అయిష్టంగానే లేచింది హైమ

కొద్దిసేపట్లోనే ముస్తాబు పూర్తి చేసుకుంది హైమ ఈలోగా పిలుపు రానే వచ్చింది ఆమెకు డ్యూటీకి వెళ్ళిపోయింది హైమ

"ఇందాక లలితాబాయి మాట్లాడిందీ విన్నావ్ ఇప్పుడు హైమ బయటికి వెళ్లటమూ చూశావ్ ఈపాటికి ఇక్కడి వాతావరణం నీకు అర్థమైపోయిందనుకుంటాను అమృతా" అంది హైమను సాగనంపివచ్చిన సరళ

"అర్థమైంది సరళా! అన్నీ తెలిసి ఉండి మీరు ఈనికృష్టమైనజీవితానికి ఎలా అలవాటు పడిపోయారు?" అడిగింది అమృత

"చూస్తూ చూస్తూ ముళ్ళమీద నడవాలంటే ఎవరికి మనసు వప్పుతుంది, అమృతా! ఇలాంటి నికృష్టపు బ్రతుకు బ్రతకాలని ఏ ఆడదీ కోరుకోదు కానీ, ఇక్కడి అందర్నీ ఉక్కు చట్రంలో బిగించి తనకు అనుగుణంగా నడిపిస్తోంది లలితాబాయి ఈ సేవాసదనం మనకు జైలు లాంటిది దీనిలోంచి మనం తప్పించుకోలేం ఎవరైనా మొండికేసి తప్పించుకోవాలని చూస్తే వాళ్ళ ప్రాణం తీయటానికి కూడా వెనుకాడదు ఆమె ప్రత్యేకించి మనందరికోసం కొంతమంది రౌడీలను కూడా పోషిస్తోంది ఎవరికీ అనుమానం తగలకుండా పగలంతా బయట పహరా తిరుగుతూంటారు రాత్రి ప్రొద్దుబోయాక లోపలికివచ్చి కాపలా కాస్తుంటారు వాళ్లు ఆవిడ చెప్పిన ప్రకారమే నడుచుకున్నా బయటికి వెళ్ళేటప్పుడు మనవెంట ఒక రౌడీ తప్పకుండా ఉంటాడు,'

"అంతా సినిమాలాఉంది చూస్తుంటే"

"లోకంలో ఇలాంటవి జరుగుతూండబట్టే కదా! అలా సినిమాలు వస్తూంట"

"నిజంగా గుండెలు తీసిన బంటు లలితాబాయి!"


"అంతేనా! అవకాశం వస్తే ఈ ప్రపంచాన్నే తల్లక్రిందులు చేయగల సమర్థురాలు ఆవిడ ప్రతినెల కొన్నిరోజులు టూర్ వెళ్తూంటుంది మన ఆంధ్రలో చాలాచోట్ల ఏజెంట్లు కూడా ఉన్నారుట జీవితంలో ఏదో కొద్దిగా దెబ్బతిని, మంచి వయసులో ఉన్న యువతులను నమ్మించి లలితాబాయ్‌కి అప్పగిస్తుంటారు వాళ్లు"


"తను గొప్ప సోషల్ వర్కర్‌ననీ, త॰ భర్త పెద్ద బిజినెస్ మాగ్నెట్ అనీ చెప్పింది!"


"మొదట్లో తనూ జీవితంలో దెబ్బతిన్నదనీ, విధివంచితురాలైన ఆడదాని దుస్థితి ఏమిటో అనుభవపూర్వకంగా తనకు తెలుసుననీ, కాబట్టి అభాగ్యస్త్రీలను ఆదుకోవటమే త॰ జీవితాశయమనీ కూడా చెబుతుంది అరిగిపోయి॰ గ్రామ్‌ఫోన్ రికార్డులా ఎక్కడికి వెళ్ళినా అ॰ మాటలు వల్లిస్తుంటుంది లలితాబాయి"


"ఇన్ని అన్యాయాలు జరుగుతున్నా ప్రజలు పోలీసులు చూస్తూ ఊరుకుంటున్నారేం?"

"అక్కడే ఉంది అమృతా, అసలు రాజకీయం ఒకవిధంగా చెప్పాలంటే ఈ సేవాసదనం ఒ॰ బ్రోతల్ హౌస్! ఇక్కడి మనమంత కాల్‌గర్ల్సం మనకోసం అర్రులు చాచే॰ పెద్దలు, గొప్పవాళ్లు మన రేటు కూడా చాలా ఎక్కువ అలాంటి వాళ్లుతప్ప మనల్ని మామూలువాళ్లు కొనలేరు లలితాబాయి చే॰ వ్యాపారం బహిరంగ రహస్యమే ఐనా ఆ పెద్దల॰ గొప్పవాళ్ల పలుకుబడి మీద చట్టం, న్యాయ॰ నుంచీ రక్షణ పొందుతోంది సాగినంతకాల॰ లలితాబాయికి తిరుగులేదు కానీ, ఏదో ఒకనా॰ దాని పాపం పండుతుంది చేసినదానికి తగి॰ ఫలితం అనుభవించక మానదు"









''రాక రాక మంచి చోటుకే వచ్చాను సరళా'' అంటూ నిట్టూర్చింది అమృత

''అన్నీ చెప్పి నీ మనసు పాడుచేసినట్టు న్నాను పడుకో అమృతా'' అని తాను పడుకుండి పోయింది సరళ

''నాకు నిద్రరావటంలేదు సరళా నువ్వు పడుకో'' అని తన ఆరాధ్య దైవాన్ని స్మరించు కుంటూ కూర్చుంది అమృత

అమృత ఏకాగ్రతతో అప్పుడప్పుడు కళ్ళు మూసుకొని, చేతులు జోడించి కూర్చోవటం సరళ, హైమ ఇద్దరూ చూశారు అప్పుడు వాళ్ళు ఎంత పిలిచినా పలుకలేదు ఆమె

దాంతో 'ఈ అమృత ఒక పిచ్చిమాలోకం' అన్న నిర్ణయానికి వచ్చేశారు వాళ్ళు

ఐనా తన ధ్యానాన్ని ఆమె వదులుకోవటం లేదు

27

''నీ పేరేమిటి ?''—

—ఎలాంటి వయ్యారాలు ఒలకపోయటం తనకు చేతకాదన్నట్టు సింపుల్‌గా నిలబడి, తన విశాలనేత్రాలతో స్థిరంగా చూస్తున్న అమృతను నఖశిఖపర్యంతం పరిశీలిస్తూ అడిగాడు భీమసేనరావు !

ఒకప్పుడు దక్షిణాదిన నాలుగు భాషల్లోనూ సిల్వర్ జూబ్లీ డైరెక్టర్‌గా కీర్తికెక్కి మద్రాసు సినీ పరిశ్రమకు ఆశాజనకమై భాసించిన వ్యక్తి ఆయన ! అటువంటి డైరెక్టర్‌తో ఇంటర్వ్యూ దొరకటమే మహద్భాగ్యంగా భావించేవాళ్ళు ఎంతో మంది ఆడపిల్లలు ! కాకపోతే ఈ మధ్య ఆయన సినిమాలు చాలా దెబ్బతిన్నాయి దాంతో ఆఫర్లూ తగ్గిపోయాయి ఐనా పట్టువదలని విక్రమార్కుడిలా నిర్మాతలచుట్టూ తిరుగుతూనే ఉన్నాడు ఒకరిద్దరు నిర్మాతలు 'ఒకె' అనటం కూడా జరిగింది ఒక సినిమాకు సంబంధించి కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం— అన్నీ తననెత్తినే వేసుకొని, వాటిని గురించి రాత్రింబవళ్ళు శ్రమ పడుతున్నాడు ఈవేళ మనసంతా చికాకనిపించి మందు పుచ్చు కున్నాడు కొంచెం ఓ అందమైన మగువ కూడా పక్కన ఉంటే బాగుంటుందనిపించి తనకు బాగా ఎరిచయమున్న లలితాబాయికి ఫోన్ కొట్టాడు

భీమసేనరావు మనస్తత్వం క్షుణ్ణంగా తెలుసు లలితాబాయికి 'అతడు ఎప్పుడూ కొత్త దనాన్ని కోరతాడు తన మనసుకు నచ్చిన అందమైన యువతని పంపితే ఎంతరేటు చెప్పినా భరిస్తాడు ఇప్పుడు తమ సదనంలో ఉన్న కొత్త వ్యక్తి అమృతే ! అందంగా కూడా ఉంది ఆమెను పంపితే ఇక తిరుగే ఉండదని' ఆలో చించిన లలితాబాయి, భీమసేనరావు దగ్గిరనుంచి ఫోన్ రావటంతోటే అమృత దగ్గిరికి వెళ్ళింది

''నువ్విప్పుడు నేను చెప్పినచోటుకువెళ్ళాలి నా మాట ప్రకారం నడుచుకొంటే నీ జీవితం బాగుపడుతుంది ''

''నేనిప్పుడు ఎక్కడికి వెళ్ళాలి ?'' అడిగింది అమృత

''భీమసేనరావుగారు ఫోన్ చేశాడు ఆయన ఎవరో తెలుసా ? గొప్ప సినీ డైరెక్టర్ !'' ఘనంగా చెప్పింది

''అతడెవరైనా మీ మాటకోసం వెళ్తాను'' అంటూ అమృత సునాయాసంగానే అంగీకరించ టంతో లలితాబాయి ఉబ్బితబ్బిబ్బై, ''వెరీగుడ్! నీకు మంచి భవిష్యత్తు ఉంది అమృతా !'' అని స్వయంగా ఆమెకు తనే అలంకారం చేసి, ఆనవాయితీ ప్రకారం ఫైల్‌మాన్‌లాంటి ఒక వ్యక్తిని జతచేసి కారెక్కించి పంపింది ఇక్కడికి

అమృతను భీమసేనరావుగారి గదిలో ప్రవేశపెట్టి తను మేడ క్రింద కాపలా కాస్తున్నాడు ఆమెతో వచ్చిన ఫైల్‌మాన్

''నా పేరు అమృత'' అతడు అడిగిన కాసేపటికి సమాధానం చెప్పింది

''అమృతం, హాలాహలం—ఏమటి పేరు నేవ్ కూడా నీలా అందంగా ఉండాలి'' అన్నాడు భీమసేనరావు

అలా అంటున్న అతణ్ణి చూస్తుంటే నవ్వొస్తోంది అమృతకు భీమసేనరావు బక్కగా బలహీనంగా ఉన్నాడు వయసు కూడా ఎక్కువే అనిపిస్తోంది

''వాట్ ఎ స్వీట్ స్మైల్ ! అందమంతా నీ నవ్వులోనే ఉందా అన్పిస్తోంది'' అంటూ అమృతకు దగ్గిరగావచ్చి, ''ఈ ప్రపంచమంతా నీ కళ్ళలోనే ఉన్నట్లుంది చక్కగా విశాలంగా ఉన్నాయి అమృతా, నీ నేత్రాలు'' అని ఏమిటో గొప్పగా ఐడియా వచ్చినట్లు ఎటో చూస్తుండి పోయాడు భీమసేనరావు

''ఎందుకు నా కళ్ళను అంతచేటు పొగుడు తారు ? అవి మిమ్మల్ని రెచ్చగొడుతున్నాయా, లేక భయపెడుతున్నాయా ?'' అడిగింది అమృత

''రెండూకాదు నీ కళ్ళను చూస్తుంటే నాకు గొప్ప ఆలోచన కలుగుతోంది ?''

''ఏమిటో అది ?''

''అసలు నీవు ఎందుకువచ్చావ్ ఇక్కడికి ?''

''అది మీకే తెలియాలి లలితాబాయిగారు నన్ను మీ దగ్గిరికి పంపారు ఇష్టంలేకపోయినా వచ్చాను ''

''ఇష్టమున్నా లేకపోయినా నువ్వొక విలాస వస్తువివి నిన్ను నేను ఈ రాత్రికి ఖరీదుచేసి తెప్పించాను ''

''మీరు పొరబాటు చేశారు ఈ జీవంలేని కట్టెవల్ల మీ కోర్కెలు తీరవు ఐతే ఇప్పుడు మీ ముందు బందీగా నిలబడిఉన్నాను భౌతికంగా మిమ్మల్ని ప్రతిఘటించటానికి నాకు శక్తి చాలదు ''

భీమసేనరావు చిరాకుగా మొహం పెట్టి వెళ్ళి మంచంమీద కూర్చున్నాడు అతడి దృష్టి అమృత మీదికి మళ్ళింది అనేక కోణాలతో ఆమెను చూశాడు దాంతో మెరుపులాంటి ఆలోచన కలిగింది

''ఇప్పుడు తాను డైరెక్ట్ చేయబోతున్న పిక్చర్‌లో హీరోయిన్ క్యారెక్టరైజేషన్ వేరుగా

ఉంది ఆ కథానాయిక కళ్లు విశాలంగా ఉండాలి ఆ కళ్లలో వెలుగులాంటిది ద్యోతక మవుతూండాలి టైటిల్ 'చారెడేసికళ్లు' అని ఏనాడో నిర్ణయించుకోవటం కూడా జరిగింది తమ చిత్రంలో నటీనటులు ఎవరెవరు ఉండాలి అన్న సమస్యవచ్చే ఇంకా నటీనటులను ఎన్నిక చేయలేదు అతను ఒక్కోసీంగిల్‌లో చూస్తుంటే ఆ 'చారడేసికళ్లు' కథలోని హీరోయిన్ ఈమేనా ? అన్న భ్రమ కలుగుతోంది అదృష్టం తనదో, అమృతదోగాని విచిత్రంగా తారసపడ్డారు తామిద్దరూ రేపు ఉదయమే ప్రొడ్యూసర్‌ని పిలిపించి ఈమెను చూపించి 'ఓకె' అనిపించేస్తే ? ' అని మనసులో అనుకొని పైకి కూడా అనేశాడు భీమసేనరావు

"ఓ మంచి క్యారెక్టర్ ఇచ్చి నిన్ను అమాంతంగా హీరోయిన్ని చేసి సినిమా తీస్తే ?"

"నన్ను ప్రలోభాలకు గురిచేసి మీ పబ్బం గడుపుకుందామనుకుంటున్నారా ?"

"ఛీఛీ, అదికాదమ్మా నా ఉద్దేశ్యం నువ్విక్కడికివచ్చింది కాల్‌గర్ల్‌గానే నేను కూడా ఓ అందమైన యువతితో పొందు గోరే లలితాబాయికి ఫోన్ చేశాను ఇప్పుడు నిన్ను అన్ని కోణాలలోంచి పరిశీలించి చూశాక నాకు ఈ ఆలోచన తట్టింది మరి నీవేమంటావ్ ?"

"చెప్పానుగదండీ ఏ విషయంలోనూ నాకు ఎలాంటి కోర్కెలూలేవు "

"నీకు వుండకపోవచ్చు ఎదుటివాళ్ళకు నీపై ఆశలు ఉండవచ్చుకదా ?"

"కాదనలేను నా మనసుతో నిమిత్తం లేదనుకొంటే మీ ఇష్టం "

"చూస్తుంటే నువ్వొక వెర్రిబాగులు దానిలా ఉన్నావ్ ఈ ఆధునిక ప్రపంచంలో అతికీలక స్థానంలో ఉంది సినీఫీల్డు ఇప్పుడు ! సినిమాల్లో హీరోయిన్‌పక్కన చెలికత్తె పోర్షనిచ్చి ఒక్క డైలాగ్ పలికించినా చాలు— ఎదురు పెట్టుబడి పెట్టడానికి కూడా సిద్ధపడి యాక్టు చేయటానికి ఎగబడి వచ్చేవాళ్ళు లక్షల మంది ఉన్నారు ప్రయోజనమేమిటి ? వాళ్ళకు అదృష్టం లేదు చిత్రం ఏమిటంటే సినీనటి కావాలన్న ఆలోచన ఏకోశానాలేని నిన్ను వరిస్తానంటోంది ఆ అదృష్టం కాలదన్నుకోకు ఈ భీమసేనరావు సత్తాను తక్కువగా అంచనావేయ వద్దు అమృతా !"

"మీరు చెప్పింది యదార్థమే కావచ్చు మీ సమర్థతనూ కాదనటంలేదు నే నిప్పుడు మీ మాట ప్రకారం సినిమాల్లో నటించి చివరికి సాధించేదేమిటి ?"

"గొప్ప పేరు— కోట్లకొలది డబ్బు సంపాదించుకోవచ్చు "

"డబ్బు సంపాదించి ఏం చేయాలి ?"

"అది నీ ఇష్టాన్ని బట్టి ఉంటుంది డబ్బు ఉండాలేగానీ ఈ ప్రపంచాన్నే కొనవచ్చు "

ఒక అమ్మ కథ

" అసలు నటికి ఉండవలసిన లక్షణాలు నాలో ఉన్నయ్యంటారా ?"

"ఇప్పుడు లేకపోవచ్చు నిన్ను మహానటిగా తీర్చిదిద్దే బాధ్యత నాది "

' సినిమాల్లో నటించటము, డబ్బుసంపాదించటము— ఇవి నాకు ఇష్టంలేని పనులు ఐనా ప్రస్తుతము ఆ లలితాబాయి చెరనుంచి తప్పించుకోవటానికి మీ మాట ప్రకారమే నడుచుకుంటాను నేను సినిమాల్లో నటించగా వచ్చిన డబ్బు మీరే తీసుకోండి కానీ నామనసుకి గిట్టని పనులు నాతో చేయించటానికి మాత్రం ప్రయత్నించకండి నాకు అశాంతి కలిగిన రోజు నేను ఎక్కడైనా వెళ్ళిపోతాను అప్పుడు మీరు ఏ విధంగానూ నన్ను ఆపే ప్రయత్నం చేయకండి బాబాయిగారూ " అంటూవచ్చి అమాంతంగా భీమసేనరావు కాళ్ళమీద పడింది అమృత

"నువ్వు నా కాళ్ళమీద పడనూ అక్కర లేదు, అంతనేలు ప్రాధేయపడనూ అనసరంలేదు ఇష్టపడని ఆడదానిమీద నేను వాంఛలు పెంచు కోను అదీగాకుండా నువ్వు నోరువిప్పి 'బాబాయి గారూ' అని అన్నావుగనుక మనమొధ్య ఆ వరసనే స్థిరం చేద్దాం మరోమాట ఈ సినీఫీల్డులో అడుగు పెట్టడమంటూ జరిగాక నువ్వు దీన్ని ఎటువంటి పరిస్థితిలోనూ వదిలి వెళ్ళలేవు ఒక వేళ ఏనాడైనా నువ్వు వెళ్ళిపోతానంటే నేను అభ్యంతర పెట్టను సరేనా ?" అన్నాడు భీమసేనరావు అమృతను లేవదీసి

"మీ మాట ప్రకారమే జరగనివ్వండి నన్ను మాత్రం మళ్ళీ ఆ లలితాబాయి సేవాసదనానికి మాత్రం పంపకండి "

"నిన్ను తిరిగి అక్కడకు పంపడమనేది అసంభవం ఈ క్షణం నుంచీ ఈ ఇల్లు నీదే నీవు ఉండవలసింది ఇక్కడే ఇప్పుడే నేను లలితా బాయికి ఫోనుచేసి చెప్పేస్తాను కాకపోతే కొంత డబ్బు దాని ముఖాన పారేస్తాను" అంటూ ఆఫీసు రూమ్‌-వైపు వెళ్ళాడు అక్కడే ఉంది ఫోను

నిజానికి అప్పుడు భీమసేనరావు మనసులో ఆనందానికి అవధులే లేవని చెప్పాలి 'తను సినిమాల్లో నటించగా వచ్చే పారితోషికాలు—అన్నీ మీరే తీసుకోండి' అంటోంది ! ఏమీ అక్కర లేదట అమృతకు ఆమె మాటల్లో నిజాయితీ ఉంది మనసులో నిష్కల్మషత కనిపిస్తోంది ఇదొక మంచి అవకాశం అమృతను గొప్పనటిగా తీర్చిదిద్ది సాధ్యమైనన్ని ఎక్కువ పిక్చర్లలో బుక్ చేయించాలి ఆర్థికంగా నిలదొక్కుకో గలుగుతాడు తను ఫ్యూచర్‌లో

"అమృతా ! లలితాబాయి నిన్ను విజయవాడలో చాలాడబ్బుపోసి కొనితెచ్చిందట ?" గదిలోంచి బయటికివచ్చి అన్నాడు భీమసేనరావు

'తనని లలితాబాయి కొన్నదా! జగన్ తనను ఆమెకు అమ్మాడా ! ? ' నమ్మలేకపోతోంది

"నీవు అమ్ముడుపోయినట్లు నీకు తెలియక పోవచ్చు మధ్యవర్తులెవరో కొట్టేసి వుంటారు పోనీలే నీ గురించి లలితాబాయికి నష్టపరిహారంగా ఐదువేలరూపాయలు ఇస్తున్నాను అంతకి తక్కువైతే ఒప్పుకోదట మరి ! "

చైతన్యరహితంగా నిలబడిపోయింది అమృత "జగన్ చివరికి ఎంతకు దిగజారాడు ! వాడిలో మార్పు అసంభవమేనా ?" అన్న ఆలోచన కలుగుతోంది ఆమెకు

"నీకు బాడీగార్డుగా వచ్చిన రౌడీ వెధవ క్రింద ఉన్నట్లున్నాడు నేనువెళ్లి వాడికి సర్దిచెప్పి పంపించి వస్తాను" అని మేడ క్రిందికివెళ్లి ఒక పది నిమిషాల తర్వాత పైకి వచ్చాడు భీమసేనరావు

"మొత్తానికి ఆ వస్తాదుగాణ్ణి వదిలించు కొనేసరికి తల ప్రాణం తోకకు వచ్చింది రా అమృతా, ఆఫీస్ రూమ్‌లో కూర్చొని మాట్లాడు కుందాం" అంటూ తన గదిలోకి దారితీశాడు ఇద్దరూ చెరో కుర్చీలో కూర్చున్నారు

ఏదో చెబుదామని భీమసేనరావు నోరు తెరిచాడు అంతలో ఫోన్ మోగింది రిసీవర్ తీసి చెవి దగ్గిర పెట్టుకొని

"హల్లో ఎవరూ సుకుమారి ! ఈపూట నేను ఇంటికి రావటంలేదు భోంచేసేశాలే, నువ్వూ భోజనం కానిచ్చి గమ్ముగా పడుకో నేనా ? నేనిప్పుడు మన గెస్ట్‌హౌస్‌లోనే ఉన్నాను కొంతమంది ప్రొడ్యూసర్స్ వచ్చారు, వాళ్లతో స్టోరీ డిస్కషన్‌లో చాలా బిజీగా ఉన్నాను నువ్వు అనవసరంగా ఓ సినీ డైరెక్టర్‌కు భార్య వయ్యావు ఇల్లు అది వదిలితే ఆఫీసు వాట్నే అంటిపెట్టుకొని బతికే ఏ గుమాస్తాగాడినో కట్టుకోవలసింది అది మన ఇద్దరి బ్యాడ్‌లక్ సరే గుడ్‌నైట్" అని టక్కున రిసీవర్ పెట్టేశాడు తిరిగి

"ఫోన్ చేసింది నా శ్రీమతి సుకుమారి అమృతా ఈ బక్క ప్రాణికి భీమసేనరావు అని మావాళ్లు ఎలా పేరు పెట్టారో, అలాగే హిడింబిలా ఉన్న మా యావిడకు సుకుమారి అని పేరు పెట్టారు ఎందుకో అదంటే నాకు మొదట్నుంచీ ఎలర్జీనే ఐనా వివాహబంధాన్ని గౌరవించటం కోసం దానితో దాదాపు పాతిక సంవత్సరాలుగా కాపురం చేస్తూనే ఉన్నాను " అంటూ తన భార్య గురించి చెప్పాడు భీమసేనరావు

'భీమసేనరావుగారి స్వంత ఇల్లు, భార్యా పిల్లలు వేరేచోట ఉన్నారన్నమాట ! ఇది వాళ్ల గెస్ట్‌హౌస్' అని అర్థం చేసుకొంది అమృత

(ఇంకా వుంది)

వంటలు

సేమ్యా పకోడి

కావలిసినవి సేమ్యా వంద గ్రాములు సెనగపిండి వందన్నర గ్రాములు ఏలకులపొడి అర చెమ్చా ఉల్లిపాయలు వందగ్రాములు కారం వుప్పు తగినంత రిఫైండాయిలు పావు కిలో

తయారు చేయ విధం సేమ్యాను మొదట బాగా వుడకబెట్టి అందులో గరిట జారుడుగా సెనగపిండిని కలపా. అందులో వుల్లిపాయ ముక్కలను తగినంత కారం వుప్పును ఏలకులపొడిని బాగా మిశ్రమంగావించాలి రిఫైండ్ నూనెలో పకోడీల మాదిరిగా దోరగా వేగనివ్వాలి ఈ సేమ్యా పకోడీలు వేడి వేడిగా వున్నప్పుడు తింటే రుచికరంగా వుంటాయి

—మీనా

బీన్స్ బాత్

కావలసిన వస్తువులు బీన్సు 100 గ్రాములు బియ్యం 1 గ్లాసు కందిపప్పు రెండు గరిటలు ఎండమిరపకాయలు 6 కొబ్బరి తురుము ఒక పిడికెడు వెల్లుల్లిపాయ 1 చింతపండు చిన్న నిమ్మకాయ సైజు లవంగపట్ట చిన్న ముక్క దనియాలు సెనగపప్పు మినపప్పు అన్నీ కలపి ఒక స్పూను ఆవాలు మెంతులు కొద్దిగా

తయారు చేయ విదానం బీన్సు ఒక్కోదాన్ని నార తీసి ఉంచుకోవాలి బియ్యం కడిగి నీరు వంచెయ్యాలి బీన్సు ముక్కలు దాన్లో వేసి నాలుగు గ్లాసులు నీళ్ళు పొయ్యాలి ప్రెస్టీజ్ గిన్నెలో పెట్టి పైన ఒక గిన్నెలో పప్పు పెట్టి నీళ్ళు ఒక గ్లాసు పోసి కుక్ చెయ్యాలి మిరప కొబ్బరి దనియ వగైరా సామాన్లు వేయించి రుబ్బి ముద్దగ తీసి ఉంచుకోవాలి చిన్న నిమ్మ సైజు చింత పండు నీళ్లలో నానబెట్టి ఉంచవలెను బాణలిలో రెండు స్పూన్లు నూనె వేసి ఆవాలు మెంతులు కొద్దిగ వేసి చిట పటలాడేపుడు చింతపండు నీళ్ళు పోసి మసాలా నూరినది కలిపి ఉప్పు రాళ్ళు మొయినుగ వేసి చిటికెడు పసుపు పొడి వేసి యీ తయారయిన అన్నము పప్పు దాంతో చేర్చి బాగా కలిపి మంచి నెయ్యి కొద్దిగ పైన వేసి దించి కొత్తి మీర సన్నగ గిల్లి పైన వేసి మూత ఉంచాలి ఈ బాత్ చాల రుచిగ ఉంటుంది

సి సత్యవతి

మక్‌మల్ రోల్స్

కావల్సిన సామాన్లు మైదా కప్పు డాల్డా పావు కిలో కారన్‌ఫ్లోర్ కప్పు పాల విరుగుడు కప్పు చక్కెర పావు కిలో

తయారుచేయ విదానము మైదా కారన్‌ఫ్లోర్ పాల విరుగుడు కొంచెం డాల్డా యివన్నీ ఒక పాత్రలో వేసి గట్టిగా కలుపుకొని వెంటన్ ఒక పీటపై నెయ్యి కొంచెం రాసి కొద్దికొద్దిగా పిండిని చేతితో రోల్స్‌గా చేయాలి ఈ మాదిరి చిన్న చిన్న చక్రాలుగా చేసుకుని డాల్డాలో లేతగా వేయించాలి

చక్కెర తీగ పాకం పట్టి దానిలో ఈ వేయించిన రోల్స్ వేసి కొద్ది సేపు అలా వుంచి తీసి పెట్టుకోవాలి ఈ మక్ మల్ రోల్స్ ఎంతో మదురంగా ఉంటాయి

—వల్లి శ్రీనాగరాజ్

స్నేహమే...నా జీవితం

అవధానుల జగన్నాథ రావు
మల్లంపల్లి గాంధీ రామారావు

"ఎక్స్యూజ్ మీ ప్లీజ్

తలెత్తి చూశాను బిజినెస్ క్లోజింగ్ అవర్సులో వచ్చిన ఈ అవతారం ఎవరా అని ఆశ్చర్యంగా

అర్ యూ సుబ్బారావ్ !

యస్ ప్లీజ్! మీ పేరూ ! అన్నాను తెలుగులో

రాజారావండీ చిరునవ్వుతో సమాధాన మిచ్చాడు అందమైన ముఖం వంకీల జుత్తు వైట్ షర్ట్ ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాడు ఆ వ్యక్తి

టేబుల్ పైని లెడ్జరుని మూసి ఆఫీసర్‌తో చెప్పి రోడ్డుమీద పడ్డాం యిద్దరం

అండమానులో ఉన్న ఆంధ్రుడికి ఆవకాయ గోంగూర పచ్చడీ కమ్మటి ఆవు నెయ్యి గడ్డ పెరుగుతో కడుపునిండా అన్నం పెట్టినట్టు అనిపించింది – కొత్తగా పరిచయమైన వ్యక్తి స్వచ్ఛమైన తెలుగు వినేసరికి

అనకాపల్లిలో పుట్టి అక్కడే పెరిగి గ్రాడ్యుయేషన్ చేసి ఉద్యోగాల వేటలో అలసి సొలసి ఇక లాభం లేదని ఆత్మహత్య చేసుకుందామనుకునే తరుణంలో

ఆంధ్రా బ్యాంక్ పాట్నా బ్రాంచ్‌లో క్లర్కుగా ఈ ఉద్యోగం వచ్చింది ఉద్యోగం వచ్చిన సంతోషంలో

ఎంతో ప్రేమగా అమ్మ నా సంచీలో ఉంచిన ఆవకాయ సీసా గోంగూర పచ్చడి సీసా తీసి వేరే పెట్టేశాను చాదస్తంగా ఉంటుందని

ఉద్యోగంలో చేరిన పది రోజులగ్గాని తెలిసి రాలేదు – ఎంత తెలివి తక్కువ పని చేశానో!

అట్టలట్లాంటి సుఖా రొట్టెలు నీళ్ళలాంటి పప్పు ఏవేవో మశాలాలు దట్టించి వండిన బంగాళా దంప కూర తినేసరికి తెలిసొచ్చింది ఇంట్లో వదిలేసి వచ్చిన పచ్చళ్ళ విలువా అమ్మ చేతి వంట రుచీ

* * *

బెంగుళూరులో ఏవో ఎగ్రికల్చరల్ పంపులు తయారు చేసే కంపెనీలో సేల్సు యింజనీరుగా పని చేస్తున్న రాజారావు బీహారులో ఆ పంపులకున్న మార్కెట్ స్టడీ చేయడాని కొచ్చాడు అతని కలుపుగోలుతనం చూసేసరికి –

పాత తెలుగు సినిమాల్లో రేలంగి హాస్యమూ ఘంటశాల పాడిన మధురమైన పాటలూ

మావూళ్ళో నాలుగు రోడ్ల జంక్షన్‌లోని వూబయ్య హొటల్లోని సాంబారిడ్లీ ఘుమ ఘుమలూ జ్ఞాపకం వచ్చేవి

ఉన్న రెండు రోజుల్లో మా తిరుగుళ్ళకి సినిమాలకీ తిళ్ళకీ వంద రూపాయిలదాకా ఖర్చు పెట్టాడు రాజారావు

స్టేషన్‌కి వెళ్ళి వీడ్కోలు యిస్తూ వీలుంటే తప్పకుండా మళ్ళీ రమ్మనీ వచ్చే ముందు ఉత్తరం వ్రాయమనీ మరీ మరీ చెప్పాను

బహుశా రావడానికి కుదరదేమో అన్నాడు రాజారావు కొద్దిగా బరువెక్కిన గొంతుకతో

ట్రైన్ వెళ్ళిపోతుంటే మనసంతా అదోలా అయిపోయింది

ఎవరో ఆత్మీయుణ్ణి కోల్పోయినట్లనిపించింది

ఆరోజు రాత్రి అన్నం సయించలేదు

భగవంతుడా! రాజారావు కనీసం మరోసారి వచ్చేట్లు చేసి మా స్నేహాన్ని శాశ్వతం చేయి తండ్రీ అని ప్రార్థించుకున్నాను భగవంతుణ్ణి చాలాసార్లు

* * *

వారం రోజులు గడిచాయి కాల చక్ర గమనంలో మనసు కాస్త కుదట బడింది

సార్! ఆప్ కా టెలిగ్రామ్! అన్నాడు ప్యూన్ పాండే ఎర్రటి కాగితాన్ని చేతి కందిస్తూ

అమ్మ అనారోగ్యం ఆమెకి నామీద బెంగ తలచుకొనేసరికి ఒక్కసారిగా ఒంటినిండా చెమట్లు పోశాయి అంత చలికాలంలోనూ

వణుకుతున్న చేతుల్తో టెలిగ్రాం ఓపెన్ చేశాను

ప్లీజ్ ఎటెండ్ తర్టీంత్ మార్నింగ్ ట్రైన్ రాజారావ్ అని ఉంది

అర క్షణంలో అంత దుఃఖమూ మటు మాయమయింది

హడావుడిగా వాచీ చూశాను పన్నెండో తారీఖు

అమ్మయ్య అనుకొని టెలిగ్రామ్ డిపార్ట్‌మెంటు వాళ్ళకి మనసులో నే దన్యవాదాలర్పించుకున్నాను

* * *

సాదారణంగా ఆలస్యంగావచ్చే ఆ రైలు ఆ రోజు మాత్రం సరిగ్గా టైముకి వచ్చింది

హొటల్ చాణక్యకి పోనిమ్మని చెప్పండి అన్నాడు రాజారావు టెంపో ఎక్కుతూ

కంకడ్ బాగ్ చలీయే! అన్నాను టెంపో డ్రైవర్‌తో

రాజారావు ఈసారి మీరు నాతో బాటు మా యింట్లో ఉంటారు ఎప్పుడూ పెద్ద పెద్ద హొటళ్ళలో గడిపే మీకు కాస్త యిబ్బంధి అయినా నా మాట కాదనరనుకుంటాను అన్నాను రాజారావుతో చనువుగా

సమ్మోహనకరమైన రాజారావు చిరునవ్వు ఔనని సమాధానం చెప్పింది

టాక్సీ వాడికి డబ్బు లిచ్చి పంపించి వీధి తలుపు తట్టా

అజయ్‌సింగ్ వచ్చి తలుపు తీశాడు

మిగిలిన రూంమేట్సిద్దరికీ రాజారావుని పరిచయం చేశాను కాఫీలు కానిచ్చేసరికి బేంక్ టైం కావచ్చింది

దుర్గా పూజా శెలవులకి మూడు రోజులు శలవులుండటం మరో రెండు రోజులు శలవు పెట్టి దగ్గరలో ఉన్న స్వంత ఊరికి బయలు దేరుతున్న స్నేహితు లిద్దరూ కావలిసిన వస్తువుల్నీ కాసిని బట్టల్నీ బేగుల్లో పెట్టుకుని ఆపీసుకి బయలు దేరారు

లంచ్ టైమ్‌లో వస్తాను ఇద్దరం కలిసి బోజనం చేద్దాం అంతవరక్కు రెస్ట్ తీసుకోండి అని చెప్పి బయలు దేరేంతలో

గురూగారూ! రిస్ట్ వాచ్ ట్రెయిన్‌లో కిందపడి ఆగిపోయింది కాస్త మీ వాచీ యిచ్చి వెళ్ళరూ అన్నాడు రాజారావు

యాంత్రికంగా అప్పుడే కొన్న హెచ్ ఎం టీ వారి ఆటోమేటిక్ వాచీ రాజారావు చేతి కిచ్చి రోడ్డు మీద పడ్డాను

* * *

ప్యూన్‌ని పంపించి దోస్తీ సినిమా ఫస్ట్ షోకి రెండు టిక్కట్లు తీయించాను



లంచ్ టైముకి పనులన్నీ పూర్తి చేసుకొని
ంటికి దారి తీశాను
యింటి కొచ్చేసరికి గ్గాడెజ్ నవతాళ్ జాగాలో
క్-2 చిన్న తాళం కప్ప దర్శన మిచ్చింది తాళం
ధ్యలో గుండ్రంగా చుట్టి ఉన్న చిన్న కాయితాన్ని
ం చదువుకున్నా
పక్కింట్లో తాళం ఉంది తీసుకోండి మీ
జారావ్ తాళం తీసిన వెంటనే రూమ్ స్థితి చూసే
ికి కళ్ళు బైర్లు కమ్మాయి బట్టలన్నీ నేలమీద
ందర వందరగా పడి ఉన్నాయి
మంచం మీద కూలబడ్డాను
కాస్త తెలివి తెచ్చుకొని ముఖ్యమైన వస్తువుల
ం గాలించాను నాన్న ఆప్యాయంగా కొనిచ్చినవి
పీ సూట్‌కేసూ ఎలారం టైం పీస్ టేప్ రికార్డరూ
ట్లోని కొత్త బట్టలూ కెమెరా ముఖ్యమైన
స్తువులేవీ కనబడలేదు

ఒక్కసారి కాళ్ళ కింది భూమి లేనట్లూ పాతాళం లోకి కూరుకు పోయినట్లూ అనిపించింది

టేబిల్ మీద మడిచి పెట్టిన కాయితాన్ని విప్పి ఆత్రంగా చదవడం మొదలు పెట్టా

శ్రీ సుబ్బారావుగార్కి

నమ్మించి దగా చేశానని చింతించకండి మీరు నన్ను నమ్మకపోతే మోసం చేయడమన్న ప్రసక్తే లేదు మీ ఆదరాభిమానాలకి ధన్యవాదాలు మీకు స్నేహం ప్రాణప్రదమైంది కావచ్చు గాని నాకు మాత్రం స్నేహమే జీవితం క్షమించలేరని తెలిసినా క్షమించమని అర్థిస్తూ

మీకు యిటుపై ఏమీ కాని
రాజారావ్

* * *

సుబ్బారావ్ వ్రాసిన ఉత్తరంలోని 'స్నేహమే నా జీవితం' అన్న వాక్యం స్నేహమనే పదానికి కొత్త అర్థం చెప్పినట్లు అనిపించింది టైమ్ చూసు-కుందామని ఎడమ చేతి వైపు చూసుకున్నా అప్రయత్నంగా

వాచీ లేని చేయి జరిగి పోయిన నిలువు దోపిడీని మరోసారి జ్ఞాపకం చేసింది

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

ప్రపంచ పాదయాత్రికుడు:

పుర్రెకొక బుద్ధి జిహ్వాకొక రుచి - అన్నది సామెత ఈ సామెతను అక్షరాల నిరూపిస్తున్నవాడు శ్రీ అరుణ్‌కుమార్ రుద్ర ఈయన నివాస స్థలం కలకత్తా కొంతకాలం జీవిత భీమా అధికారిగాను. కొంతకాలం విఖ్యాత వంగ చలన చిత్ర దర్శకులు అరవింద ముఖర్జీ ఆర్ మజుందార్ వంటివారి వద్ద ఉప దర్శకుడుగాను పని చేశారు. కాని ప్రపంచాన్ని కాలి నడకన పయనించి గిన్నీస్‌బుక్‌లో పేరు నమోదు చేసుకోవాలనే ఉత్కంఠ ఎక్కువయింది. ఇదివరకు ఒక ఇటలీ దేశ వాస్తవ్యుడు ఎనిమిది సంవత్సరాలు 65 వేల కిలో మీటర్లు పాదయాత్రచేసి గిన్నీస్ బుక్కులోకి ఎక్కాడట శ్రీ రుద్ర అతనిని తలదన్నాలని పూనుకున్నారు. ఇటలీ దేశస్థుడు యూరోప్‌లో మాత్రమే పాదయాత్ర చేశాడు. శ్రీ రుద్ర ప్రపంచమంతటా పాదయాత్ర చేయడానికి నిశ్చయించి రెండు సంవత్సరాల క్రితం బయలుదేరి ఇంతవరకు 28 వేల కిలో మీటర్ల మేర పాదయాత్ర చేశారు ఇక పది సంవత్సరాలలో లక్ష రెండువేల కిలో మీటర్లు తిరగాలనుకున్నారు. ప్రపంచంలోని అన్ని ఉపఖండాలతో సహా గడచిన సెప్టెంబర్ నెలలో హైదరాబాదుకు వచ్చిన శ్రీ రుద్ర గడచిన రెండు నెలలలో తన పాదయాత్ర అనుభవాలు వివరించారు. ఇంతవరకు భారత దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలలోను పర్యటించారు. నేపాల్, భూటాన్, శ్రీలంక, మలేషియాలలో పర్యటించారు. అక్టోబర్ 2 వ తేదీన హైదరాబాద్‌నుంచి నూఢిల్లీకి బయలుదేరారు. అక్కడ తన ప్రయాణానికి సంబంధించిన కాయితాలను సరిచూచుకొని, పాకిస్తాన్ మీదుగా మధ్య ప్రాచ్యం. ఆఫ్రికా. యూరోప్ దేశాలలో పర్యటించి, స్వీడన్‌నుంచి సోవియట్ యూనియన్‌కు వెళ్లి, అక్కడినుంచి ఆగ్నేయాసియా, ఆస్ట్రేలియా, జపానులలో పాదయాత్రచేసి, జపానునుంచి




శ్రీ అరుణ్ కుమార్ రుద్ర

అమెరికాకు వెళ్లదలచారు. శ్రీ రుద్ర వయస్సు 42 సంవత్సరాలు. ప్రాచీన చరిత్రలో ఎం. ఎ. పట్టభద్రులు. ఈ పర్యటనలో ఆయా దేశాల సంస్కృతిని, ప్రజా జీవితాన్ని అధ్యయనం చేయడం కూడ ఈయన ఉద్దేశం. "నమ్మండి. మానండి. రెండేళ్ల క్రితం కలకత్తానుంచి ఏడు రూపాయలతో బయలుదేరాను. భుజం మీద ఒక సంచి, కాయితాలు, చెప్పులు, గుడ్డలు - మొత్తం పదకొండు కిలోగ్రాముల బరువు. బాటా కంపెనీ వారు కొన్ని జతల పాదరక్షలు. గుడ్డలు ఇచ్చారు ఇంతవరకు అరడజను పాదరక్షలు చినిగిపోయాయి. తిండి, వసతికోసం ఇంతవరకు దాదాపు 35 వేల రూపాయలు ఖర్చుపెట్టాను. రోజుకు సరాసరి 50 కిలో మీటర్లు నడుస్తాను. గంటకు 4,5 కిలో మీటర్ల ప్రకారం 12 గంటలు నడుస్తాను. భోజనానికి, విడిదికి రోజుకు 35 రూపాయలు ఖర్చవుతాయి. తెల్లవారు జామున లేచి పయనమై ఉదయం 8-00 గంటలకల్లా దాదాపు 20 కిలో మీటర్లు నడుస్తాను. అప్పుడు రెండు మూడు ఉడికించిన గుడ్లు, రెండు లోటాల పాలు పుచ్చుకుంటాను. గ్రామాలలో ఎవరైనా ఆతిధ్యమిస్తే హాయిగా ఆరగిస్తాను. కారం, మసాలా పదార్థాలు తినను. ఉడికించిన కూరగాయలు తింటాను" - అన్నాడు శ్రీ రుద్ర. ఇతని ప్రయాణమంతా దాదాపు రహదార్ల మీదే. అడవులు, కొండలు ఎక్కువగా వుంటే అడ్డదార్లలో నడుస్తారు. ఇతనికి జీవితా భీమా ఉద్యోగులు, బ్యాంకు ఉద్యోగులు సహాయ పడుతున్నారు. జిల్లా అధికారులు క్రీడానిధులనుంచి ఎంతో కొంత సహాయం చేయవచ్చు. కాని అలా చేయడంలేదని ఆయన విచారం ప్రకటించారు. కాని, హైదరాబాద్, కడప, ప్రకాశంజిల్లా కలెక్టర్లు తనకు తోడ్పడ్డారని, ప్రోత్సహించారని అన్నారు. మొత్తంమీద ప్రజలు ప్రోత్సాహకరంగానే వున్నారన్నారు. విదేశాలలో విశేష ప్రోత్సాహం ఉండగలదని ఆయన ఆశ. తన ప్రయాణంలో చాలచోట్ల జనం తన ఆటోగ్రాఫ (సంతకం)కోసం తనను ఆపినప్పుడు చాల ఆనందించానని అన్నారు. కాని, తను హైదరాబాదుకు వచ్చిన సమయం బాగలేదని, నగరం కర్ఫ్యూతో కుతకుతలాడుతూ వుండినదని, ఒక పోలీసు తన కర్ఫ్యూ పాసు చింపివేయబోగా, పై అధికారి వచ్చి, కాపాడాడని అన్నారు. తర్వాత జరిగిన ఆనందోత్సవాలలోను పాల్గొన్నానన్నారు.

ఉపశ్రుతి:

మీరే గెలిచారు చివరికి? - అన్నాను ఒక ప్రభుత్వోద్యోగితో. ఆ! ఏం గెలుపు? ఈ సంవత్సరంన్నర పడినపాట్లో! ఇక అప్పులవాళ్ల తాకిడికి తట్టుకోవద్దూ? - అన్నారాయన. □



మహర్షి మహేష్ యోగి
జ్ఞానయుగీయ విశ్వ పాలన మరియు
అనేకానేక విశ్వవిద్యాలయాల ఆర్గనైజర్

అజేయ్ భారత్ యోజన
బిల్డింగ్ ఆఫ్ నేషనల్ అములెట్
(జాతీయ రక్షరేఖ భవనం)

ప్రయోగం విజయదశమినాడు ప్రారంభం

చైతన్యవంతమవుతున్న ప్రపంచంలో మంచితనాన్ని ప్రోత్సహించేందుకు మహర్షి క్రమశిక్షణ భావాతీతధ్యానం ప్రాతిపదికగా యోగప్రయోగాలు చేస్తున్నారు. దానియొక్క అమోఘమైన ప్రభావాలు అనేకదేశాలు గుర్తించాయి. భారతదేశాన్ని అన్ని చిక్కులు, ఈతిబాధల నుండి విముక్తి చెందించి ఆదర్శవంతమైన, అజేయమైన దేశంగా రూపొందించాలని మహర్షి ఇప్పుడు నిర్ణయించుకున్నారు.

1984 అక్టోబర్ 4 విజయదశమినాడు అజేయ్ భారత్‌ను ప్రకటిస్తున్నారు భారతదేశాన్ని అన్ని ఈతిబాధలనుంచి శాశ్వతంగా విముక్తిచెందించి, దానిని అజేయంగా చేయడానికి విజయదశమినుండి యోగవిద్యలో దివ్యమైన ప్రయోగాలు ప్రారంభమవుతాయి

భారతదేశాన్ని శాశ్వతంగా అజేయంగాచేయడానికే పారమార్థికమైన ఖగోళ సంబంధమైన, భౌతికమైన ప్రకృతిరంగాలన్నింటిలోను అజేయత్వాన్ని సజీవంగా నిలబెట్టించడానికి యోగాభ్యాసానికి చెందిన పరిజ్ఞానాన్ని, వేదాలకు సంబంధించిన పరిజ్ఞానాన్ని సంలీనంచేయాలని మహర్షి అభిప్రాయపడుతున్నారు యోగాభ్యాసంద్వారా ఉత్పన్నమైనమంచితనం, వేదాలసారంయొక్క ప్రభావం- రెండూకలిసి భారతదేశాన్ని మేధాసంపత్తిగలదేశంగా చిరస్థాయిగా నిలబెడతాయి జాతీయ భద్రతకు ఆయుధాల యొక్క అనంతవాదకం సిద్ధాంతాలకు సంబంధించిన పరిజ్ఞానం కలవారు, వేదాలు, ఋక్కుల ప్రయోజనాలుతెలిసినవారు తగినసందర్భంలో ఉపయోగార్థం తమకు ఏయే రంగాలలో పరిజ్ఞానంకలదో ఆరంగాలకుసంబంధించిన సమాచారాన్ని లేదావ్యాసాలను మాకు పంప కోరుతున్నాము

విషయం ఏమిటనగా

వేదసాహిత్యంలో విజయసూత్రాలు, జాతీయ భద్రత, మందుగుండు సామగ్రి, ఆయుధాలకు సంబంధించిన విజ్ఞానశాస్త్రం,ఋక్కులఉపయోగం, సిద్ధతంత్రం. ఈఅంశాలలో నిపుణులు దయచేసి తమ వ్యాఖ్యలను, వ్యాసపత్రాలను తక్షణమే పంపకోరుచున్నాము.

ఉత్తమమైన వ్యాసం పంపిన రచయితకు రు. 5000/- నగదుబహుమతి లభిస్తుంది అజేయమైన భారతదేశాన్ని చిరస్థాయిగా నిర్మించడానికి తమ యావజ్జీవితం ప్రయోగాలు, ఆచారాలు, పరిశోధనలు జరపడానికి సిద్ధపడినవారు అజేయ్‌భారత్ నిర్మాతలుగా గౌరవింపబడి సన్మానింపబడెదరు అట్టి 7000మంది అజేయ్‌భారత్ నిర్మాతలకు అజేయ్‌భారత్‌నగర్ నిర్మించాలని ప్రతిపాదించబడి, అన్ని ఆచారాలు, ఉత్సవాలుక్రమపద్ధతిలో నిర్వర్తించబడుతున్నాయి

భారతీయ మనస్తత్వం మీద తన యోగాధ్యాయనంయొక్క సత్ఫగుణ ప్రభావం నిలబెట్టేందుకై భారతీయ విజ్ఞానం యొక్క అన్ని శాఖల సమష్టి ఉపయోగం అవసరమని మహర్షి అభిప్రాయపడుతున్నారు.

మనదేశంలోని సంపన్నులు కూడా ఈ పథకం పటిష్టం కావడానికి తోడ్పడాలి వేదాలసారంనుంచి ఉత్పన్నమయ్యేఏకత్వం జాతికంతటికి ప్రయోజనకారి అయిన ధర్మ మోక్ష, కామ, అర్థ అను దివ్యశక్తులు ఉత్పన్నం కావడానికి కారణమవుతున్నది

తమజాతినిచూసి గర్వపడుతూ, ధ్యానశక్తిలో విశ్వాసంకలిగి తమ మాతృభూమిని మహర్షియొక్క అజేయ్‌భారత్ ఉద్యమంద్వారా, ఈతిబాధల నుండి విముక్తి చెందించదలచిన వేదపండితులు, తపోసంపన్నులు, యోగనిపుణులు తమసమ్మతిని పంపాలి.

ఉత్పన్నమయ్యే సమస్యలనుఅడ్డి కాడేందుకు వీలుగా ఈ సేకరణ తక్షణమే జరగాలి. మహర్షి పతంజలి ఇలాఅన్నారు:

→

'हेय दु:खमनागतम्',

అనగా ఇంకా ప్రాప్తించని దుఃఖాన్ని తొలగించు అని అర్థం. యోగముయొక్క అనుక్రమం అత్యంతశక్తివంతమైనది. వేదాలలోని విజ్ఞానశాస్త్రం ఊహకందనిది, అతి శక్తివంతమైనది.

ప్రపంచంలోని ప్రతిదేశమూ సుఖంగాఉండేటట్లుగా పండితులు ముందుకువచ్చి దేశాన్ని పటిష్ఠంగాను, శక్తివంతంగాను చేయాలి.

నేడు దేశంలోని రాజకీయ, ఆర్థిక, మతపర, సాంఘిక పరిస్థితులు తపస్సంపన్నుల మార్గదర్శకత్వంకోసం ప్రార్థించుచున్నాయి-

का चुप साधि रहेहु बलवाना

'काल्ह करै सो आज कर आज करै सो अब।

पल मे परलय होयगी बहुरि करैगा कब।

సంప్రదాయబద్ధమైన ధ్యానతపస్సుకు సంబంధించిన ప్రయోగాలను లిఖిత రూపకంగా పెట్టేవారికి వాటిని ఆచరణలోనూ, పరిశోధనలలోను పెట్టవలసిన తరుణం ఆసన్నమైంది. ధ్యానసంబంధమైన ప్రయోగాలలో పరిశోధనలు చేయదలచినవారు కూడా మాకు తెలియపరచవచ్చును.

యోగముయొక్క అత్యున్నతరంగాలలో మహర్షియొక్క మహత్తరమైనశక్తి వ్యక్తిగత జీవితరంగంలోను, సాంఘికజీవిత రంగంలోనుకూడా చిక్కులు ఈతిబాధల నుండి విముక్తిపొందవచ్చునని నిర్ణయానికివచ్చేట్లుచేసింది. మానవహితంగా ఇలాంటిఅవకాశంతో, మహర్షి ప్రపంచపాలన(1976)ను స్థాపించారు. మహర్షి ప్రపంచపాలనయొక్క ప్రభావంవల్ల, భారతదేశం తనప్రాచీనఔన్నత్యాన్ని తిరిగిసాధించి, మరోసారి ప్రపంచానికి మార్గదర్శకత్వం వహించే కాలం ఎంతోదూరంలోలేదు. సూర్యోదయంతో చీకటి పటాపంచలైపోయినట్లే దేశంలోని విచారకరమైన రాజకీయ, పాలనావిషయక పరిస్థితికూడా అంతర్ధానమైపోతుంది.

యావత్తుదేశంలోను సత్వగుణాన్ని(మంచితనాన్ని) పెంపొందించేందుకు పాఠశాలల్లో సమష్టి భావాతీతధ్యానం ప్రయోగం విజయవంతమవుతున్నది. దేశంలో సత్వగుణం పెంపొందడంతో, అంతశ్శత్రువులు కానీ, బైటిశత్రువులు కానీ లేకుండాపోతారు. పాఠశాలలకు సెలవులకాలంలో, సమష్టిధ్యానంలేకపోవడంతో సమాజంలో రజోగుణం(ఎగ్రెసివనిజం), తమోగుణం (అంధకారం) ధోరణులుతలెత్తడం ప్రారంభమవుతున్నది. దీపం ఆరిపోగానే చీకటివ్యాపించిపోతుంది. అందువల్ల అజేయమైన భారతదేశాన్ని సృష్టించాలన్న దృఢనిర్ణయంతో కనీసం 7000మంది ప్రజలు ఒకేచోట చేరి ధ్యానంచేసుకుంటూఉండేట్లుగా తగినచర్యతీసుకోవాలి.

విజయంకోసం అన్ని అస్త్రాలను— ఆంజనేయఅస్త్రం, పాశుపతాస్త్రం, బ్రహ్మాస్త్రం- అవసరం వచ్చినప్పుడు వాడగలగాలి. కాబట్టి సాధన ఎడతెగకుండా కొనసాగవలసిందే.

ఇది ప్రచారానికి సంబంధించిన విషయంకాదు. క్లిష్టపరిస్థితి ఏర్పడినప్పుడు ప్రజలు నిస్సహాయులుగాఉండకుండా ఉండేందుకై ఈవిషయాన్ని స్పష్టంగా చెప్పాలి.

यो जागार तमृच कामयन्ते ...

వేదాలకున్న అధికారం శాశ్వతమైనది. అందువల్ల ఋగ్వేదంలో 'యో జాగార తమృచః కామయంతే' అని చెప్పినట్లు మనస్సు పరిపరి ఆలోచనల నుండి విముక్తంగా ఉన్నప్పుడు వాటియొక్క పవిత్ర భావన ముద్రవేసుకుని ఉండటమేగాక ఉత్తేజాన్ని కలిగిస్తాయి.

పవిత్రమైన భారతీయమనస్తత్వంలో వేదాలకుఎప్పుడూ స్థానంవుంది. వాటిని ఎప్పుడైనావాడవచ్చు. అజేయభారత్ లక్ష్యాన్నిసాధించేందుకు ఈశక్తులనువాడవలసిన తరుణంఆసన్నమైంది.

అజేయ భారత్‌ను సృష్టించాలన్న దృఢనిశ్చయంతో, భగోళసంబంధమైన ప్రయోగాలు వెంటనే ప్రారంభం కావాలి. ఎందుకనగా దేశం అంతరంగికంగా గాని బాహ్యరూపంలోకాని పటిష్ఠంగాలేదు. భద్రతాసాధనాలు, దేశాన్నినడిపించేపద్ధతులు బలవంతగా లేవు. ఏదేశముకూడా నేడు కేవలం భౌతికశాస్త్రం లేదా అణుశక్తిమీద ఆధారపడి ఆత్మసంరక్షణచేసుకోలేదు. ఒకదేశం మరొకదేశాన్ని నాశనంచేయవచ్చు కాని ఆత్మసంరక్షణమాత్రం చేసుకోలేదు. ఈశాస్త్రీయయుగంలో దేశం వేదాలలోవర్ణించబడినట్లుగా గురితప్పని దైవదత్తమైన ఆయుధాల వాడకంద్వారా మాత్రమే విధ్వంసక శక్తులను బలహీనపరచగలుగుతుంది.

'सत्यमेव जयते' అనే ప్రాచీన వైదిక సిద్ధాంతం విజయ సాధనకు నిత్యసత్యమైన సూత్రం. ఈ సిద్ధాంతాన్ని సాధించడానికి జాతీయ చైతన్యాన్ని సత్వగుణ ప్రధానం చేసేందుకు కృషి సల్పాలి. దేశాన్ని అజేయం చేయడానికి ఇదే సాధనం. ప్రతివ్యక్తి, ప్రతి కుటుంబం ఈనిత్యసత్యసూత్రాన్ని అనుసరించాలి. మీజీవితంలో ఈసూత్రాన్ని అతి తేలికగా సాధించాలంటే అందుకు భావాతీత ధ్యానం క్రమబద్ధంగా ఆచరించడమే మార్గం. ఇందుకు గీతలో కృష్ణభగవానుడు ఇలా చెప్పాడు

निस्त्रैगुण्यो भवार्जुन गीता 2.45 మరియు దాని ఫలితాన్ని వివరిస్తూ కృష్ణుడు ఇలాఅన్నాడు — निर्द्वन्द्वो नित्य सत्वस्थो निर्योग आत्मवान। జాతీయ చైతన్యాన్ని భావాతీత ధ్యాన సిద్ధాంతం ద్వారా సత్వగుణ ప్రధానంగా మార్చవచ్చు. వాస్తవం చెప్పాలంటే, దేశాన్ని అజేయం చేయాలంటే ఇదొక్కటేమార్గం.

మహర్షి వేద్ విజ్ఞాన్ విద్యాపీఠ్ ఢిల్లీ వద్ద సుమారు 1500మంది విద్యార్థులు సమష్టిభావాతీతధ్యానం, సంయమనంలో ఉదయసాయంకాలాల్లో పాల్గొంటూ ఉంటారు. సంయమనం (క్రమశిక్షణ)కాలంలో, వారిస్థానం ఉన్నతస్థాయికి పెరుగుతుంది. సత్వగుణం ప్రభావం వాతావరణానికి చేరతుంది. దీనిప్రభావంవల్లనే ఢిల్లీ పంజాబ్ మంటలనుంచి ధ్వంసంకాకుండా కాపాడుకోగలిగింది.

అనేకదేశాలలో సమష్టి భావాతీత ధ్యానంయొక్క ప్రభావం, ఊహకందని విధంగాఉన్నా, స్పష్టంగాకనిపించింది. ఫిలిప్పీన్స్ 3-4 వారాలకాలంలోనే పరివర్తన చెందింది. అక్కడి రాజకీయ ఆర్థికపరిస్థితి మారిపోయింది. భగోళసంబంధమైన ప్రభావంవల్ల చేయలేనిది ఏమీఉండదు అని మహర్షి ప్రకటించారు. సమష్టిభావాతీతధ్యానం అనేసూత్రం ప్రాతిపదికగా మహర్షి ప్రపంచపాలనాసిద్ధాంతం ప్రభావం ప్రపంచంలోని అనేక ప్రదేశాలలోను, భారతదేశంలోను స్పష్టంగా కనిపిస్తున్నది.

విస్తారమైన జనాభాతో అతివిశాలమైనది భారతదేశం. జాతీయ చైతన్యాన్ని బలహీనపరచేందుకు అనేకధోరణులుపనిచేస్తున్నాయి. దీనినుంచిబైటపడటానికి ఒకే ఒకమార్గంఉంది. దేశమంతటాను, ప్రతిపాఠశాల, ప్రతికళాశాలలోను 15నిమిషాలు మరియు ప్రతికుటుంబంలోను ఉదయ సాయంకాలాల్లో సమష్టి భావాతీత ధ్యానం కొనసాగాలి. మహర్షి వేదశాస్త్రంలో భావాతీతధ్యానం ఎలాంటిలోపంలేనిపద్ధతి. దీనివల్ల ప్రతివ్యక్తి, సమష్టి జీవితంకూడా సత్వగుణా (మంచితనం)న్ని పొందుతుంది. దేశంకూడా అజేయమవుతుంది. ఋగ్వేదంలోని समानि समानी అనే సిద్ధాంతం దేశాన్ని అంతరంగిక, బాహ్యసమస్యలనుంచి విముక్తి చెందించడమేగాక, విశ్వశాంతి కూడా నెలకొల్పుతుంది.

గతజనవరిలో, మహర్షి 7000(ప్రపంచజనాభాలో 1%మందిని)మంది నిపుణులను భావాతీతధ్యానం మరియు సన్యంమీద అహ్వానించి, మహర్షి ఇంటర్నేషనల్ యూనివర్సిటీవద్ద (1983డిసెంబర్ 17నుంచి 1984జనవరి 6వరకు)ప్రపంచ చైతన్యంకొరకు ధ్యానశిబిరాన్ని నిర్వహించారు. 21రోజుల సమష్టి ధ్యానప్రయోగం ఫలితంగా ప్రపంచంలోమంచికి కొత్తమార్గాలుకనిపించాయి. ఈప్రయోగం చేస్తున్నవారు యజ్ఞంలోకూడా నిపుణులైఉండి, ఈ ప్రయోగం భారతదేశంలో జరిగివుంటే, మంచితనంప్రభావం మరింతగా వుండేది. భారతదేశంలో ఎట్టిఅవాంఛనీయ, విషాదకరసంఘటనలు జరిగిఉండేవేకావు. మహర్షి ఇలాఅన్నారు:

— जबमे जगे तबमे सही।

बीती ताहि बिसारि दे आगे की सुधि लेहि।

యోగశాస్త్రం వేదాల ప్రాతిపదికగా ఉండాలని మహర్షి ఇప్పుడువాంఛించి, శాశ్వత ప్రాతిపదికపై సమష్టి ప్రయోగంకొనసాగడానికి 7000మందిని ఏర్పాటు చేశారు. యోగాభ్యాసం యొక్క సత్వ గుణం, వేదాలయొక్క దివ్యప్రభావం వలిసి, దేశం శాశ్వతంగా అజేయంగాను, ప్రపంచ చైతన్యం భక్తిపూరితంగాను ఉండేట్లుచేస్తుంది.

ప్రపంచానికి మార్గదర్శకత్వం వహించడం భారతదేశానికి గర్వకారణమని ప్రతిఒక్కరూ గుర్తించాలి

భారతదేశంలో ప్రతితరం సాధువులను,సన్యాసులను, పండితులను అంతంలేని ...రతమార్గదర్శకహోదా సంప్రదాయాన్ని కొనసాగించేందుకు ఉత్పన్నం చేసున్నది ...రిద్యాపవశక్తి సాధనం కాలగమనాన్ని అభ్యుదయపథంలో నడిపిస్తుంది ...జ్ఞానశాస్త్ర... జ్ఞానాన్ని సజీవంగానిలబెడుతుంది ప్రపంచానికి మార్గదర్శకత్వంలభిస్తూ కొనసా...ంది గతకొద్దిశతాబ్దాలలో ...జ్ఞానశాస్త్రం ...పేక్షించాయి అకాలంఇప్పు...ంతమైపోయింది వేదాల పరి...జ్ఞానంలో చైతన్యశక్తి ...దయించింది ఇప్పుడు దేశమూ, యావత్ప్రపంచమూకూడా సత్వగుణ ప్రభావానికి లోనయి ఉంటాయి,

ప్రపంచ చైతన్యాన్ని సత్వగుణం ప్రధానం చేయడానికి మహర్షి భారతదేశంలోను, ప్రపంచంలోనుకూడా నిర్వహిస్తున్న యోగప్రయోగాలు వేదసాహిత్యంలో...న్న యోగసూత్రాలు ఎంత క్లిష్టమైనవో రుజువుచేస్తున్నాయి ఈ వేద...శాస్త్రమే నేడుదేశాన్ని అజేయం చేయగలుగుతుంది అన్నికాలాలకుకూడా దేశందీని ...వల్లనే అజేయంకాగలదు

యోగాధ్యయనంమీద మహర్షి సంపూర్ణ ఆధిపత్యం, ప్రపంచ చైతన్యాన్ని ...త్వగుణంగా అనేకచోట్ల మార్చడంలో వాటి విజయవంతమైన సాధకంవల్ల ప్రపంచ ...తన్యాన్ని శాశ్వతంగా సత్వగుణంగా చేయవచ్చని రుజువవుతున్నది శ్రీఅరవిందుడు ...కూడా దీనినేవాంఛించాడు అందే! Descent of Supra-mental భావాతీత ...ower on Earth– ధ్యానంఅనగా వ్యక్తిగతంగా ఈ ధ్యానంచే... వ్యక్తిగతంగా ...జయ్యప్రదమయిట్లు విశ్వజనీనధ్యానంతో సమష్టిగాఈధ్యానంచేస్తే ...సమాజం పవిత్రమైపోతుంది ...వల్ల ప్రకృతిలొంగిపోయి, సమానత్వం ...కొల్పబడుతుంది ప్రధానంగా భారతదేశాన్ని అజేయంచేయడానికి ఇది ...నాదబడుతున్నది.

ఈ అజేయ భారత్ యజ్ఞంలో ఒకభాగం ఏమిటనగా విద్యా సంస్థలలో భావాతీత ధ్యానాన్ని ఉపయోగించడం ఇందుకోసం ప్రతిఒక మంచి పాఠశాలలోను కనీసం ఒక ఉపాధ్యాయుడిని నియమించడం తప్పనిసరి

దీని ఫలితంగా పాతకాలమట్లు సత్వగుణప్రభావం వ్యాపించి, సమాజంలో సత్వ గుణపోరణులు నిలబడతాయి

యజ్ఞంలో రెండవభాగం క్రమబద్ధంగా యజ్ఞాలు నిర్వహించడం ఒకేచోట యోగ మరియు వేదశాస్త్రాలలో 7000మంది నిపుణులు తమ దైనందిన జీవితాన్ని శైద్ర... ఉత్సాహంతో గడిపితే, వారు ఎలాంటి పని చేయడానికయినా సామర్థ్యం సంపాదించగలుగుతారు సమాజాన్ని దేశాన్ని, ప్రపంచాన్నికూడా సత్వగుణం వికసించేట్లుగా చైతన్యవంతం చేయగలుగుతారు ప్రపంచంలోని ప్రతిదేశమూ భారతీయ వేదశాస్త్ర ప్రభావంవల్ల సత్వగుణంతో నిండిపోగలదనడంలో ఎట్టి సందేహం లేదు భారతీయ చైతన్యం ఎల్లప్పుడూ సత్వగుణంతోనే కొనసాగుతూ, దేశం అజేయంగా నిలిచిపోతుంది

ఈ సూత్రం ప్రాచీన వేదశాస్త్రం, మరియు ఆధునిక భౌతికశాస్త్రంవల్ల రుజువవుతున్నది

अग्नि पूर्वेभिर्ऋषिभिरीड्यो नूतनैरुत ।'

ऋग्वेद १/१/२

చైతన్యానికి ప్రతీకయిన-అగ్ని-ప్రాచీనతత్వశాస్త్రవేత్తలు, ఆధునిక తత్వవేత్తల చేతకూడా ఎల్లప్పుడూ పూజించబడుతున్నది ఆధునిక భౌతికశాస్త్రం కోణం నుంచి ...గ్రహించాలంటే భావాతీతధ్యానంమీద (जो Scientific Research on Transcendental Meditation and Siddhi Programme Maharishi Technology of Unified Field) నిర్వహించబడిన అనేకశాస్త్రీయ ప్రయోగాల ఫలితాలను పరిశీలించాలి

విశ్వంలో కొనసాగించివలసిపరహిత ప్రయోగాలు, అభికసవంతమైన వేదశాస్త్రపరిశీలనలు గొప్పనిష్ఠతోను పట్టుదలతోను అజయ్‌భారత్‌మహా సంకల్పంతో ప్రతి ఏటా అజయ్‌పర్వ నిర్వహించబడిన సంప్రదాయపద్ధతిలోనే ప్రారంభమవుతుంది భారతీయ జీవితంలోని ప్రతిరంగం దృగ్గోచరంకాని మానవాతీతశక్తి ఆశీర్వాదం పొందుతుంది భారతదేశంలోను ప్రతికుటుంబానికి ఈ ఆశీర్వాదం లభిస్తుంది మాతృభూమి నుంచి ప్రపంచానికి ఇదొక గొప్పబహుమానం – ' शुभ भूयात् ' శివులు, రచయితలు కూడా తోడ్పడాలి.


పోస్టల్ చిరునామా :-

1. అజయ్ భారత్ అభియాన్,
మహామహోపాధ్యాయ ఆచార్య రామ్‌విలాస్,
శుక్ల శంకరాచార్య నగర్, ఋషికేష్ [యు పి],
పిన్‌కోడ్ - 249305

2. అజయ్ భారత్ అభియాన్,
డాక్టర్ రామ్‌కుమార్‌వర్మ,
సాకేత్, 4-ప్రయాగ్ స్ట్రీట్ అలహాబాద్,
[యు పి], పిన్‌కోడ్-211001.

3. అజయ్ భారత్ అభియాన్,
మహర్షి వేద్‌విజ్ఞాన్ విద్యాపీఠ్,
పోస్టుబాక్స్ నెం. 7020, ఢిల్లీ,
పిన్‌కోడ్-110065


ప్రవీణ్ జ్యోతిషాలయము



దృష్టి నివృత్తి యంత్రము . రూ 50-00
నవగ్రహ శాంతి యంత్రము . రూ 72-00
జయ వశీకరణి యంత్రము రూ 108-00
దుష్ట పిశాచ గ్రహశాంతి యంత్రము రూ 58-00
ధన, వ్యాపార అభివృద్ధి యంత్రము రూ 108-00
ప్రమోషన్‌లకు యంత్రము రూ 75-00
స్త్రీ-పురుష వశ్య ఆకర్షణ యంత్రము రూ 95-00
సంతానము కలుగుటకు యంత్రము రూ 101-00

జాతక, శుభముహూర్తములకు –
సినిమా ఛాన్స్ కొరకు, నిర్మాత-దర్శకుల
ఆప్యాయత, ఆదరణ లభించుటకు
ప్రత్యేక వశీకరణ యంత్రము-రూ 165/-

తప్పి-పోయినవారి ఆచూకి
'అంజనము' ద్వారా చూప బడును



Bachi SHAH

గమనిక తావిత్తు రూపము మరియు పటము రూపము
నమ్మకము వున్నవారు డబ్బు పంపుతూ కావలసిన యంత్రము వివరాలు
స్వంత అడ్రసు గల స్టాంపు కవరుతో వ్రాయండి!

శ్రీమల్టార్ మస్తాన్ (బహద్దూర్)
ప్రవీణ్ జ్యోతిషాలయము
గాంధీబొమ్మ, జెండా చెట్టు
పెద్ద సత్తార్ వీధి, వించిపేట, విజయవాడ-520001

వివాహ సంబంధములు

వివాహ సంబంధముల గురించి మీ కాలాన్ని, ధనాన్ని వృధా చేయనవసరం లేదు. అన్ని కులములవారికి, అన్ని వయసుల వారికి మావద్ద తగిన సంబంధములు వున్నవి.

బ్రాహ్మణులు, వైశ్యులు, క్షత్రియులు, కమ్మ, రెడ్డి, కాపు మొదలగు అన్ని కులములవారికి మా వద్ద ఏజంట్సు పని చేయుచున్నారు.

వివాహము కాని వయస్సు మళ్ళిన స్త్రీ, పురుషులు మరియు వయస్సులో విడాకులు తీసుకున్న మరియు భార్య భర్తృ విహీనులు మరల వివాహము చేసుకొనుటకు మాతో సంప్రదించండి. ఉత్తర ప్రత్యుత్తరాలు రహస్యముగా ఉంచబడును.

మా వద్ద రిజిష్టరు అయిన వాటికి సంబంధములు త్వరలో కుదర్చగలమని తెల్పుటకు సంతసించుచున్నాము. మీ పూర్తి వివరాలతోపాటు స్వయంగా కాని, స్వంత అడ్రసు కల స్టాంపు కవరుతోకాని సంప్రదించండి

భారతీయ వివాహ కేంద్రం,
26-4 5, జ్ఞానోలిక్ వీధి, గాంధీనగరం,
విజయవాడ - 3.

★ కనీసం 10 చదివిన మధ్య వయస్సుగల స్త్రీ, పురుషులు ఆఫీసు-అసిస్టెంట్సుగా కావలెను.

అందరినోటా ఒకేమాట

అతిరుచికరమైన ఇండియన్ చైనీస్. కాంటినెంటల్ భోజన పదార్థములకు

VISIT ONCE AND TASTE FOR YOUR SELF

సారథి

గార్డెన్ బార్ & రెస్టారెంట్ A.C.
కాళేశ్వరరావు రోడ్, విజయవాడ-2

FOR HOME DELIVERY DIAL- 62387

A CLASS BY IT SELF

devar. VAANI KRISHNA



నేషనల్ ఫౌండేషన్ ఫర్ టీచర్స్ వెల్ఫేర్ వారి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా రాష్ట్ర ప్రభుత్వంవారు సన్మానించిన బొబ్బిలిసంస్థానం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. వి. వి. జి. రామచంద్రరావును బొబ్బిలి సంస్థానం ఉన్నత పాఠశాలలలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, సన్మానిస్తున్న శ్రీ గోన అప్పారావు, శ్రీ మార్పు బాలకృష్ణమ్మ, పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఆర్. ఏ. జగన్నాథస్వామి, శ్రీ చంద్రమౌళి గార్లని చిత్రంలో చూడవచ్చు.

ఉత్తరాలు...

(6వ పేజీ తరువాయి)

ధర్మపథం

ప్రతి వారం శ్రీ బులుసు వెంకట రమణయ్యగారి ధర్మపథం" శీర్షిక మమ్ములను బాగా ఆకర్షిస్తున్నది. 5.10.84 నాటి పత్రికలో ప్రచురింపబడిన "పూజలో మధ్య విఘ్నం కలిగితే" వ్యాసం చాలా బాగుంది.

యం. వేణు గోపాలాచార్యులు, సిద్దిపేట

సందిగ్ధము

14 9-84 సంచికలోని బి విశ్వనాద్‌గారి సందిగ్ధము ఉత్తరం చూచాను ఆయుస్సు హెచ్చించడం అంటే హెచ్చుగా నిర్ణయించడం తగ్గించడం అంటే తక్కువగా నిర్ణయించడం బ్రహ్మ సంకల్పానుసారం జరుగుతుంది ఒకసారి హెచ్చించినదానిని తగ్గించడం తక్కువదానిని హెచ్చించడం అని అర్ధం కాదు బ్రహ్మ వ్రాతను అతనికీ మార్చడం సాధ్యం కాదు ఇది కాదని చెప్పలేదు నేను

—బులుసు వేంకటరమణయ్య

ముగింపు నచ్చింది

జీవితం మైనస్ సెంటిమెంట్ చాలా సెక్సీగా ఉన్నా ముగింపు నాకు నచ్చింది

గోలి సీతారామ చౌదరి సామర్లకోట

అభినందనలు

ఈ వారంతో సమాప్తమైన జీవితం – సెంటిమెంట్ సీరియల్ మంచి నీతిని ఇచ్చింది రచయితకు అభినంధనలు. 28-9-84సంచికలో ప్రచురించిన ఆదూరి సావిత్రిగారి కథ విధి ఒక విషవలయం ప్రస్తుత పరిస్థితికి ప్రతిబింబంగా ఉంది. ముగింపు కొంచెం మారుస్తే, ఇంకా బాగుండేదేమో! ఏది ఏమైనా కథ సూపర్బ్. రచయిత్రికి నా అభివందనలు.

కె. ఆర్. అప్పల, ఖరగ్‌పూర్ □

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor: S. Radhakrishna, Phones: P. B. X.: 61247, 61248 & 75667.